@vaartanews @mvnewstv
మన మీ.. వార్త
ప్రతి అక్షరం... ప్రజల కోసం
www.mivaartanews.com
TGBIL/25/A0512
హైదరాబాద్
శనివారం 08 నవంబర్ 2025
సంపుటి : 1
సంచిక : 150
పేజీలు : 12 వెల : 5/-
MV MEDIA PUBLICATION PVT LTD

వార్త
విలేకరులు కావలెను
ఈ క్రింది నెంబర్లకు వాట్సప్ ద్వారా తమ వివరాలు పంపగలరు
98499 50063, 9515342857

SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL

# చర్చలు సఫలం..

## తెరుచుకోనున్న కాలేజీలు



- ప్రైవేట్ కళాశాలలు అడిగిన రూ. 1,500 కోట్లలో రూ. 600 కోట్లు ఇప్పటికే విడుదల చేశాం
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క
- మరో రూ. 600 కోట్లు వెంటనే విడుదల చేస్తాం
- మిగిలిన రూ. 300 కోట్లు త్వరలో క్లియర్ చేస్తాం
- ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై కమిటీ ఏర్పాటు

హైదరాబాద్

ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాల తో ప్రభుత్వం జరిపిన చర్చలు సఫలమయ్యాయి. శుక్రవారం హైదరాబాద్‌లో ఈ అంశంపై ప్రైవేట్ కళాశాలల యాజమా న్యంతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చర్చలు జరిపారు. ప్రభుత్వం ఇచ్చిన హామీల పట్ల ప్రైవేట్ కాళాశాలల యాజమాన్యం సానుకూలంగా స్పందిం చింది. దీంతో శనివారం నుంచి ప్రైవేట్ కళాశాలు తెరుచుకోనున్నాయి. - మిగతా3లో



## వందేమాతరం మూలభావం అదే

- వందేమాతరం 150 ఏళ్ల స్మారకోత్సవాలు నిర్వహించుకుంటున్నాం
- 1937లో వందేమాతరం గేయంలో కొన్ని చరణాలను తొలగించారు
- ఈ గేయం మనందరినీ పురాణ ఇతిహాసాల్లోకి తీసుకెళ్తుంది
- 'వందేమాతరం శబ్దం ఆత్మవిశ్వాసాన్ని నింపుతుంది
- భవిష్యత్తుకు సరికొత్త భరోసా ఇస్తుంది.
- 'వందేమాతరం స్మారక స్టాంపు, నాణెం విడుదల చేశాం.
- వందేమాతరం గీతం ఒక స్వప్నం, ఒక సంకల్పం..ఒక మంత్రం

# తమాషా చేస్తే తాటతీస్తా

- ప్రైవేట్ కాలేజీలకు సీఎం రేవంత్ వార్నింగ్
- అడ్డగోలుగా ఫీజులు పెంచి.. రీయింబర్స్‌మెంట్ అడుగుతున్నారు: సీఎం రేవంత్‌రెడ్డి
- "మా హయాంలోని బకాయిలు ముందు చెల్లిస్తాం
- విద్యార్థుల జీవితాలతో ఆటలు ఆడొద్దు
- బకాయిలు ఇవాళ కాకపోతే రేపు వసూలవుతాయి
- కాలేజీలు బంద్ పెడితే విద్యార్థులు కోల్పోయిన సమయం తిరిగి వస్తుందా?
- "బ్లాక్ మెయిల్ చేస్తామంటే ప్రభుత్వం ఊరుకోదు
- సంఘాలు అంటూ పైరవీల కోసమే వస్తున్నారు.



హైదరాబాద్

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలని కోరుతూ తెలంగాణలో ఉన్నత విద్యాసంస్థలు చేపట్టిన బంద్‌పై సీఎం రేవంత్‌రెడ్డి స్పందించారు. విడతల వారీగా బకాయిలు చెల్లిస్తామన్నారు. "మా హయాంలోని బకాయిలు ముందు చెల్లిస్తాం. విద్యార్థుల జీవితాలతో ఆటలు ఆడొద్దు. బకాయిలు ఇవాళ కాకపోతే రేపు వసూలవుతాయి. కాలేజీలు బంద్ పెడితే విద్యార్థులు కోల్పోయిన సమయం తిరిగి వస్తుందా? రాష్ట్ర ప్రభుత్వం వద్ద నిధులకు ఇబ్బంది లేదు. అన్ని వర్గాలను సమన్వయం చేసుకుంటూ వెళ్లాలి. రాష్ట్రానికి నెలకు రూ.18వేల కోట్ల ఆదాయం వస్తోంది. జీతాలు, వడ్డీలు, ఇతర ఖర్చులు పోనూ మిగిలేది రూ.5వేల కోట్లే. ఈ ఆదాయంతో రాష్ట్రాన్ని ఎలా నడపాలో చెప్పండి. ప్రభుత్వాన్ని బ్లాక్ - మిగతా3లో



## పైలట్‌ను నిందించొద్దు

- విమాన ప్రమాదంపై తప్పుడు నివేదికలు ఇవ్వడంపై ఆందోళన
- ప్రాథమిక నివేదికలో పైలట్ వైపు నుండి ఎటువంటి తప్పు లేదు
- ఇటువంటి తప్పుడు నివేదికలు రూపొందించకూడదు
- సుప్రీంకోర్టు

## రోడ్ షోలు, కార్నర్ మీటింగ్లకు

# భారీగా జన సమీకరణ

- పొరుగు సెగ్మెంట్ల నుంచి పార్టీ కార్యకర్తల తరలింపు
- ప్రతిష్ఠాత్మకంగా ఉప ఎన్నిక ప్రచారం
- నేతలకు ప్రత్యేక ప్యాకేజీలు..
- రోడ్ షోలకు రూ.500 చెల్లింపులు




హైదరాబాద్

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో ప్రధాన పార్టీలు నిర్వహిస్తున్న రోడ్ షోలు, కార్నర్ మీటింగ్లను ఆయా పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నాయి. రోడ్ షో, కార్నర్ మీటింగ్లు విజయవంతం చేసేందుకు భారీగా జన సమీకరణ చేస్తున్నారు. స్థానిక కార్యకర్తలతో పాటు చుట్టుపక్కల నియోజకవర్గాల నుంచి పెద్దసంఖ్యలో కార్యకర్తలను తరలిస్తుండటంతో నియోజకవర్గ వ్యాప్తంగా ఏ పార్టీ రోడ్లు, కార్నర్ మీటింగ్లు నిర్వహించినా భారీసందడి నెలకొంటోంది. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలు ఈ ఉప ఎన్నిక బాధ్యతలను రాష్ట్రంలోని ముఖ్యనేతలు, మంత్రులు, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలకు అప్పగించారు. రోడ్ షోలకు జనసమీకరణ చేపట్టే నేతలకు ప్రత్యేక ప్యాకేజీలిస్తున్నారు. - మిగతా3లో




## రేవంత్ రెడ్డికి ఓటమి భయం పట్టింది..

# అందుకే ప్రజలను భయపెడుతున్నాడు

- రేవంత్ రెడ్డి ఇంట్లో నుంచి డబ్బులు ఇస్తున్నాడా లేదా ఆయన నాయన డబ్బులు ఇస్తున్నాడా
- రెండేండ్ల కాంగ్రెస్ అరాచకపు పాలనకు జూబ్లీహిల్స్ ప్రజలు బుద్ధి చెప్తారు
- ఈ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ గెలిస్తే మరో మూడేండ్లు రాష్ట్ర ప్రజలు నరకయాతన అనుభవించాలి
- కేసీఆర్ పదేండ్ల పాలనలో వికాసం, రేవంత్ రెడ్డి రెండేండ్ల పాలనలో అంతా విధ్వంసం
- కంటోన్మెంట్ ఉప ఎన్నిక ముందు ఇచ్చిన ఒక్క హామీ కూడా రేవంత్ రెడ్డి అమలు చేయలేదు



## ట్రంప్ భారత పర్యటనపై సమాచారం లేదు

- విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్
- రహస్య, చట్టవిరుద్ధమైన అణు కార్యకలాపాలు పాకిస్తాన్ చరిత్రలోనే ఒ భాగం
- స్మగ్లింగ్, ఎగుమతి, ఉల్లంఘనలు, రహస్య భాగస్వామ్యాలు తెలిశాయి

# ఇక్కడ అవకాశాలు పుష్కలం..

# పెట్టుబడులు పెట్టండి

- ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్‌గా నిలిచిన తెలంగాణలో అవకాశాలు పుష్కలం
- ఇక్కడ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలి
- కేవలం పెట్టుబడులను ఆకర్షించడమే కాక, గ్లోబల్ ఎకానమీకి సపోర్ట్ ఇచ్చేలా, లాంగ్-టర్మ్ వాల్యూ క్రియేషన్ కు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తుంది
- టీ-హబ్, టీ- వర్క్స్, వీ హబ్ లను వరల్డ్ ట్రేడ్ సెంటర్ - యూటా, సిలికాన్ స్లోప్స్ - యూటా టెక్ స్టార్టప్‌లతో అనుసంధానించేలా చొరవ చూపాలి





## షుగర్ ఉన్నోళ్లకు నో వీసా!

- ట్రంప్ సంచలన ప్రకటన
- షుగర్, ఒబెసిటీ ఉన్నవాళ్లకు యూఎస్ వీసా ఇవ్వలేమని స్పష్టం
- ఈ నిబంధనలు వెంటనే అమలు చేయాలని ఎంబసీలు, కాన్సులర్ కార్యాలయాలకు ట్రంప్ యంత్రాంగం ఆదేశాలు జారీ

# పైలట్‌ను నిందించొద్దు



**న్యూఢిల్లీ:** గత జూన్‌లో అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదానికి సంబంధించిన కేసులో కేంద్ర ప్రభుత్వానికి, డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీసీసీఏ)కి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. ఈ ప్రమాదంపై న్యాయ విచారణ కోరుతూ ఎయిర్ ఇండియా పైలట్ తండ్రి దాఖలు చేసిన పిటిషన్‌కు స్పందిస్తూ, సుప్రీం కోర్టు ఈ నోటీసు జారీ చేసింది. పైలట్ తండ్రి.. ఈ ఘటనకు సరైన కారణాన్ని గుర్తించేందుకు, జవాబుదారీతనం నిర్ధారించేందుకు స్వతంత్ర దర్యాప్తును కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు. విచారణ సందర్భంగా న్యాయమూర్తులు జోయ్‌మల్య బాగ్చి , జె సూర్యకాంత్‌లతో కూడిన ధర్మాసనం.. విమాన ప్రమాదంపై తప్పుడు నివేదికలు ఇవ్వడంపై ఆందోళన వ్యక్తం చేసింది. ఈ విషాద సంఘటనకు పైలట్‌ను బాధ్యుడిని చేస్తూ, నిందించకూడదని ధర్మాసనం పేర్కొంది. 'ఎయిర్ ఇండియా విమాన ప్రమాదానికి బాధ్యుడంటూ పైలట్‌ను నిందించకూడదు. ఇది ఒక విషాద ఘటన. ప్రాథమిక నివేదికలో పైలట్ వైపు నుండి ఎటువంటి తప్పు లేదని తేలింది. ఇటువంటి తప్పుడు నివేదికలు రూపొందించకూడదు. ఇటువంటి ఘటనలపై పరిశోధించేందుకు నిర్దిష్ట నిబంధనలున్నాయని జస్టిస్ బాగ్చి అన్నారు. దివంగత పైలట్ తండ్రి, పిటిషనర్ వ్యక్తం చేసిన బాధను, న్యాయమైన దర్యాప్తు ప్రాముఖ్యతను అర్థం చేసుకున్నట్లు ధర్మాసనం పేర్కొంది. పిటిషనర్ తరపున వాదించిన సీనియర్ న్యాయవాది గోపాల్ శంకరనారాయణన్ మాట్లాడుతూ, 'నియమం 11 అనేది ప్రమాదాలకు సంబంధించినది. నిబంధన తొమ్మిది ప్రకారం ప్రాథమిక దర్యాప్తు మాత్రమే నిర్వహించారు. మేము స్వతంత్ర దర్యాప్తును కోరుతున్నాం. ఈ విమాన ప్రమాదంపై అంతర్జాతీయ స్థాయిలో దర్యాప్తు జరిగేలా చూడాలని' కోర్టును కోరారు. 2025, జూన్ 12న మధ్యాహ్నం 1:38 గంటలకు అహ్మదాబాద్ నుండి లండన్‌కు బయలుదేరిన ఎయిర్ ఇండియా విమానం ఏఐ 171 టేకాఫ్ అయిన కొద్ది క్షణాలకే కూలిపోయింది. ఈ ప్రమాదంలో 241 మంది ప్రయాణికులు సహా మొత్తం 265 మంది మృతి చెందారు. గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపానీ కూడా ఈ ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంలో కన్నుమూశారు.

# ట్రంప్ భారత పర్యటనపై సమాచారం లేదు



పాకిస్తాన్, అమెరికా తదితర దేశాలతో భారతదేశ సంబంధాలపై విదేశాంగ మంత్రిత్వ శాఖ స్పందించింది. అణు పరీక్షలకు సంబంధించి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇటీవల చేసిన వ్యాఖ్యలపై విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మాట్లాడారు. ఈ విషయం భారత్‌కు పూర్తిగా తెలుసునని.. రహస్య, చట్టవిరుద్ధమైన అణు కార్యకలాపాలు పాకిస్తాన్ చరిత్రలోనే ఓ భాగమని ఆయన విమర్శించారు. స్మగ్లింగ్, ఎగుమతి, ఉల్లంఘనలు, రహస్య భాగస్వామ్యాలు తెలిశాయని.. ఎప్పటికప్పుడు పాక్ అణు కార్యక్రమాల గురించి అంతర్జాతీయ సమాజానికి చెబుతూనే ఉన్నామన్నా రు. పాక్ అణుపరీక్షలపై ట్రంప్ చేసిన వ్యాఖ్యలను గమని స్తూనే ఉన్నామన్నారు. ట్రంప్ భారత పర్యటన గురించి చేసిన ప్రకటనపై ప్రశ్నకు సమాధానమిస్తూ.. 'ట్రంప్ భారత పర్యటనపై తాను ఏమీ స్పందించలేనని.. ఎందుకంటే చెప్పేందుకు తన వద్ద ఏమీ లేదన్నారు. భారత్‌లో ట్రంప్ పర్యటనపై మా వద్ద సమాచారం ఏదీ లేదన్నారు. వైట్‌హౌస్‌లో మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ.. ట్రంప్ ప్రధాని నరేంద్ర మోదీతో చర్చలు బాగా జరుగుతున్నాయని.. త్వరలోనే భారత్‌లో పర్యటించనున్నట్లుగా వ్యాఖ్యానించారు. భారత్ రష్యా నుంచి చమురు కొనుగోళ్లను తగ్గించిందని.. మోదీ తన స్నేహితుడని.. ఇద్దరం మాట్లాడుకుంటున్నామన్నారు. తనను భారత్‌లో పర్యటించాలని మోదీ ఆహ్వానించినట్లుగా తెలిపారు. త్వరలోనే తేదీని నిర్ణయిస్తామని.. ప్రధాని మోదీ గొప్ప వ్యక్తి, తాను భారత్‌కు వెళ్తానని చెప్పుకొచ్చారు. ఇటీవల ట్రంప్ సీబీఎస్ న్యూస్ ఇంటర్వ్యూలో రష్యా, చైనా, ఉత్తర కొరియా, పాకిస్తాన్ వంటి దేశాలు అణ్వాయుధాలను పరీక్షిస్తున్నాయని.. అమెరికా మాత్రమే పరీక్షలను నిలిపివేసిందని ట్రంప్ పేర్కొన్నారు. ఇతర దేశాలు అణు పరీక్షలు చేస్తున్న సమయంలో.. మనం కూడా అదే పని చేయాలన్నారు. ఇండో-పసిఫిక్ క్వాడ్ కీలకమైందని ప్రభుత్వం తెలిపింది. జపాన్, ఆస్ట్రేలియా, యునైటెడ్ స్టేట్స్, భారత్‌తో కూడిన వ్యూహాత్మక సంస్థ అయిన క్వాడ్ గురించి అడిగిన ప్రశ్నకు రణధీర్ జైస్వాల్ స్పందిస్తూ.. క్వాడ్ భాగస్వామ్య దేశాలు ఇండో-పసిఫిక్ ప్రాంతానికి సంబంధించిన క్లిష్టమైన అంశాలపై చర్చించేందుకు ఒక ముఖ్యమైన వేదికగా భావిస్తున్నారన్నారు. క్వాడ్ నిరంతరం అభివృద్ధి చెందుతోందని.. అక్టోబర్ 29-30 తేదీల్లో ముంబయిలో జరిగిన క్వాడ్ పోర్ట్స్ ఆఫ్ ది ఫ్యూచర్ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నట్లు తెలిపారు. ఇండియా మారిటైమ్ వీక్ ఒక ముఖ్యమైన కార్యక్రమన్నారు. ఈ సందర్భంగా ఆఫ్ఘనిస్తాన్‌కు సంబంధించిన సమస్యలపై స్పందించారు. ఆఫ్ఘనిస్తాన్ విదేశాంగ మంత్రి భారత్‌ను సందర్శించిన విషయం తెలిసిందే. రెండు దేశాల మధ్య అభివృద్ధి, సహకారం చర్చించామన్నారు. విదేశాంగ మంత్రి డాక్టర్ జైశంకర్, ఆఫ్ఘన్ కౌంటర్‌లో ఫోన్‌లో మాట్లాడార న్నారు. రాయబార కార్యాలయం, కార్యకలాపాలు, కాబూల్ లోని మా సాంకేతిక మిషన్‌ను రాయబార కార్యాలయానికి అప్‌గ్రేడ్ చేయడం విషయానికొస్తే, పరిస్థితిని వివరంగా చర్చించాల న్నారు. విస్తరణకు సంబంధించిన అన్ని అంశాలు పరిశీలన లోనే ఉన్నాయని.. త్వరలోనే నిర్ణయం తీసుకోనున్నట్లు చెప్పారు.

## ముస్లిం దర్గా కూల్చకుండా కూల్చివేసిన గ్రామ దేవతల

# ఆలయాలు పునర్నిర్మాణం చేస్తామని కలెక్టర్ హామీ

మీ వార్త నవంబరు 07 స్టేట్ కో ఆర్డినేటర్ హైదరాబాదు

గోదావరి ఖనిలో మున్సిపల్ అధికారులు గ్రామదేవతల ఆలయాలు కూల్చేసిన విషయం తెలిసిందే. దీనిపై హిందూ సంఘాలు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తూ, నిరసన వ్యక్తం చేశాయి. ఈ నిరసనలో 400 మంది హిందువులు పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ స్పందించారు. కూల్చివేసిన ఆలయాలను మళ్లీ నిర్మిస్తామని, కూల్చివేతకు బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకుంటామని హిందూ సంఘాలకు హామీ ఇచ్చారు.

గ్రామ దేవతల దేవాలయాలను మున్సిపల్ అధికారులు కూల్చేయడంతో హిందూ సంఘాలు తీవ్ర నిరసన వ్యక్తం చేశాయి. కూల్చేయడానికి సరైన కారణాలే చూపించడం లేదంటూ హిందూ సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో నిరసనలు జరిగాయి. అలాగే శుక్రవారం హిందూ సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో పట్టణంలో భారీ నిరసన చేపట్టారు. కార్పొరేషన్ కార్యాలయం ఎదుట వున్న రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. దీంతో ఈ వివాదంపై కలెక్టర్ దృష్టి సారించారు. వెంటనే హిందూ సంఘాల ప్రతినిధులతో జరిగిన చర్చల సందర్భంగా, జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. "కూల్చివేసిన ఆలయాలను మళ్లీ నిర్మిస్తామని, ఈ సంఘటనకు బాధ్యులైన వారిపై తప్పకుండా చర్యలు తీసుకుంటామని" కలెక్టర్ హామీ ఇచ్చారు.కలెక్టర్ ఇచ్చిన ఈ హామీతో హిందూ సంఘాల ఆందోళన తాత్కాలికంగా విరమించారు.

**అసలేం జరిగిందంటే...**

గోదావరి ఖనిలోని రమేష్ నగర్ కూడలిలో వున్న మైసమ్మ దేవాలయాలను మున్సిపల్ అధికారులు కూల్చేశారు. బుధవారం అర్ధరాత్రి సమయంలో ఈ దారుణం జరిగింది. అయితే.. అదే ప్రాంతంలో ట్రాఫిక్ కు అంతరాయంగా ఉన్న ముస్లిం దర్గాను మాత్రం మున్సిపల్ అధికారులు ముట్టుకోలేదు. దీనిపై స్థానిక హిందువులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



మున్సిపల్ అధికారులు చేసిన అరాచకాన్ని నిరసిస్తూ హిందూ సంఘాలు, స్థానిక హిందువులు గోదావరిఖనిలోని ప్రధాన చౌరస్తాలో నిరసన కార్యక్రమం చేశారు. మున్సిపల్ అధికారులు అర్ధరాత్రి దొంగల్లాగా వచ్చి, దేవాలయాలను కూల్చేయడం అత్యంత అమానుషమని, హిందువుల మనోభావాలను తీవ్రంగా అవమానపరిచారని విరుచుకుపడ్డారు. మరోవైపు మున్సిపల్ అధికారుల దాష్టీకాన్ని హిందూ ఐక్యవేదిక పక్షాన ఖండిస్తున్నామని తెలిపారు. హిందూ మనోభావాలను గాయపరిచిన మున్సిపల్ కమిషనర్ ను, మున్సిపల్ అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా హిందూ సమాజానికి వెంటనే క్షమాపణలు చెప్పాలని కూడా డిమాండ్ చేశారు. అదే స్థలంలో దారి మైసమ్మలను నిర్మించకపోతే, రానున్న రోజుల్లో హిందూ సమాజం పెద్ద ఎత్తున పోరాటం చేస్తుందని ప్రకటించారు. రామగుండంలో ఇతర మతస్తులు తమ ప్రార్థనా మందిరాలను విచ్చలవిడిగా పెట్టుకున్నారని, వాటి సంగతేంటని హిందూ ఐక్య వేదిక నాయకులు సూటిగా ప్రశ్నించారు.

ఈ దేవాయాల్లో పూజలు జరగడం లేదని, సవ్యంగా లేదని మున్సిపల్ కమిషనర్ అంటున్నారని, మరి కాలనీ పెద్ద మనుషులను, హిందువులను సంప్రదించి, అభిప్రాయాలు తీసుకుంటే బాగుండేదని, అసలు ఇలా ఎందుకు చేయలేదో వెంటనే సమాధానం చెప్పాలని హిందూ ఐక్య వేదిక ప్రశ్నించింది. తమ అభిప్రాయాలను తీసుకోకుండా దొంగల్లాగా దేవాలయాలను కూల్చేశారని మండిపడ్డారు. ఇక.. ధర్మ దేవతకు జరిగిన అన్యాయాన్ని కళ్లారా చూసి తట్టుకోలేని భక్తులు, కూల్చిన మైసమ్మ గుడి కూల్చిన చోటే పసుపు కుంకుమలు జల్లి, కొబ్బరికాయలు కొట్టి, కన్నీళ్లతో పునః ప్రతిష్టకు పూజలు నిర్వహించారు.

## వందేమాతరం మూలభావం అదే



**న్యూ ఢిల్లీ :** వందేమాతరం గీతం ఒక స్వప్నం, ఒక సంకల్పం..ఒక మంత్రం, దేశమాత ఆరాధన, సాధన అని ప్రధాని నరేంద్ర మోడీ కొనియాడారు. వందేమాతరం.. మనల్ని పురాణ ఇతి హాసాల్లోకి తీసుకెళ్తుందని, భవిష్యత్తుకు సరికొత్త భరోసా ఇస్తుందని జోష్యం చెప్పారు. వందేమాతరం సామూహిక గీతాలాపన అద్భుత అనుభవమని, ఒకే లయ, స్వరం, భావంతో గీతాలాపన హృదయాన్ని స్పందింపజేస్తుందని తెలిపారు. నేటితో 'వందేమాతరం' గీతానికి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఢిల్లీలో ఇందిరాగాంధీ స్టేడియంలో వందేమాతరం స్మారకోత్సవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. "వందేమాతరం" 150వ స్మారకోత్సవం, సామూహిక గీతాలాపనలో కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్రమంత్రి షెకావత్, ఢిల్లీ సిఎం రేఖాగుప్తా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఢిల్లీలో పిఎం మోడీ ప్రసంగించారు. ఏడాది పొడువునా కార్యక్రమాలు నిర్వహించాలని కేంద్రం నిర్ణయం తీసుకుందని, వందేమాతరం 150 ఏళ్ల స్మారకోత్సవాలు జరుపుకుంటున్నామని తెలియజేశారు. వందేమాతరం స్మారకోత్సవాలు దేశ ప్రజలకు ప్రేరణ ఇస్తాయని, వందేమాతరం స్మారక స్టాంపు, నాణెం విడుదల చేశామని అన్నారు. ప్రతి గీతానికి ఒక మూల భావం, సందేశం ఉంటుందని, వందేమాతరం మూల భావం, సంకల్పం భారత్ అని మోడీ పేర్కొన్నారు. ప్రతి వ్యక్తి నిలదొక్కుకునే ప్రేరణగా నిలిచిందని, పూర్వీకులు భారత్ ను సాంస్కృతిక కేంద్రంగా తీర్చిదిద్దుతారని ప్రశంసించారు. భారత్ అనేక ఒడిదుడుకులు ఎదుర్కొని అమరత్వం పొందిందని, బంకించంద్ర ఆనంద మఠ్ ఉపన్యాసం మాత్రమే కాదని ఠాగూర్ చెప్పారని గుర్తు చేశారు. ఆనంద మఠ్ ఉపన్యాసం..భారత్ స్వప్నం అని ఠాగూర్ చెప్పారని, ఆనందమఠ్ లో వందేమాతరం ప్రసంగం.. బంకించంద్ర భావాలు నిక్షిప్తమై ఉన్నాయని అన్నారు. ఆంగ్లేయుల పాలనలోనూ వందేమాతరం గీతం బందీగా లేదని, బానిసత్వపు రోజుల్లోనూ వందేమాతరం గీతం అమరత్వం పొందిందని హర్షం వ్యక్తం చేశారు. వందేమాతరం గీతాలాపన కోట్లమంది భారతీయుల్లో కొత్త శక్తిని రేకెత్తిస్తోందని, సాధించలేని సంకల్పం లేదని, మన భారతీయులు సాధించలేని లక్ష్యం లేదని మోడీ స్పష్టం చేశారు. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో వందేమాతరం ఈ దేశ స్వరంగా మారిందన్నారు. ప్రతి భారతీయుడి తమ మనోభావాలను ఆ గేయం ద్వార వ్యక్తపరిచారన్నారు. కానీ 1937లో దురదృష్టవశాత్తు, వందేమాతరం గేయంలోని కొన్ని చరణాలను తొలగించారని, వందేమాతర గీత విభజన దేశ విభజనకు బీజం వేసిందన్నారు. జాతి నిర్మాణం కోసం రూపొందించిన ఈ మహామంత్రం పట్ల ఎందుకు అన్యాయం జరిగిందో ఈ తరం యువత తెలుసుకోవాలన్నారు. ఇలాంటి విచ్ఛిన్నకర మైండ్‌సెట్ దేశానికి ఇప్పటికీ సవాలే అన్నారు. ఉగ్రవాదం పేరుతో శత్రవులు మన భద్రత, గౌరవంపై దాడి చేస్తే, అప్పుడు భారత్ ఎలా దుర్గ అవతారాన్ని ఎత్తిందో ప్రపంచ వీక్షించినట్లు పేర్కొన్నారు. వందేమాతర గీతం కొత్త స్ఫూర్తిని ఇస్తుందని, ఈ దేశాన్ని కొత్త శక్తితో నింపుతోందన్నారు. వందేమాతరం అంటే ఓ పదం, ఓ మంత్రం, ఓ శక్తి, ఓ కళ, ఓ పట్టుదల అని ఆయన అన్నారు. భారతమాత పట్ల ఇది భక్తికి నిదర్శనమన్నారు. మన చరిత్రను చాటుతూ.. మనకు కొత్త ఉత్తేజాన్ని ఇస్తుందన్నారు. అనుకున్నది సాధించలేనిది ఏమీ లేదని, భారతీయులు దేన్నైనా సాధించగలరని, జ్ఞానం..విజ్ఞానం.. సాంకేతిక నిండిన దేశాన్నినిర్మించాలన్నారు.

## షుగర్ ఉన్నోళ్లకు నో వీసా!



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. వీసాల విషయంలో సంచనల ప్రకటన చేశారు. షుగర్, ఒబెసిటీ ఉన్నవాళ్లకు యూఎస్ వీసా ఇవ్వలేమని స్పష్టం చేశారు. ఈమేరకు కొత్త గైడ్‌లైన్స్ కూడా రిలీజ్ చేశారు. ఈ నిబంధనలు వెంటనే అమలు చేయాలని ఎంబసీలు, కాన్సులర్ కార్యాలయాలకు ట్రంప్ యంత్రాంగం ఆదేశాలు జారీ చేసినట్లు.. అంతర్జాతీయ మీడియా కథనాలు చెబుతున్నాయి. అమెరికా వీసా కోసం అప్లై చేసుకునే దరఖాస్తుదారుల ఆరోగ్య పరిస్థితిని.. ఇమ్మిగ్రేషన్ అధికారులు పరిశీలించేవారు. స్క్రీనింగ్ టెస్టుల ద్వారా టీబీ వంటి అంటువ్యాధులు ఉన్నాయా? లేదా?, అనే చెక్ చేసేవారు. ఇప్పుడు తాజాగా.. డయాబెటిస్, ఊబకాయం వంటి దీర్ఘకాలిక వ్యాధులుంటే.. అలాంటి వారికి కూడా వీసా ఇచ్చే అవకాశం లేదు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారిని అమెరికాలోకి ఆహ్వానిస్తే.. భవిష్యత్తులో కొన్ని సమస్యలు తలెత్తుతాయని, ఆ సమస్యలు ప్రభుత్వ ఖజానాపై ప్రభావం చూపిస్తాయని భావిస్తున్నారు. కాబట్టి కొన్ని వ్యాధులున్న దరఖాస్తుదారులు అమెరికాలోకి రానివ్వకపోతే సమస్యలకు చెక్ పెట్టినట్లే అవవుతుంది. ఇలాంటివన్నీ ఆలోచించే.. డయాబెటిస్, ఊబకాయం ఉండే వారికి అమెరికా వీసా ఇవ్వకూడదని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. షుగర్, ఒబెసిటీ వంటి వ్యాధులకు దీర్ఘకాలిక చికిత్స అవసరమవుతుంది. దీనికోసం లక్షల డాలర్లను ఖర్చు చేయాల్సి ఉంటుంది. ఇది కుటుంబ సభ్యులపై ఎక్కువ ఆర్థిక భారం మోపుతోంది. దీనికి ప్రభుత్వం ఏమైనా సాయం అందించాలా?, లేకుంటే ప్రభుత్వం సహాయం లేకుండా.. కుటుంబ సభ్యులే సొంతంగా ఖర్చును భరించగలరా? అనే విషయం మీద స్పష్టత ఏర్పరచుకోవాలి. వలసదారుల వల్ల.. అమెరికాలో ఇబ్బందులు తలెత్తకూడదని ట్రంప్ ప్రభుత్వం ఎప్పటికప్పుడు కఠినమైన చర్యలు తీసుకుంటూ ఉంది. ఇప్పటి వరకు అనేక కారణాల వల్ల వీసాలను రిజెక్ట్ చేసిన సందర్భాలు చాలానే ఇన్నాయి. కానీ.. ఇప్పుడు మధుమేహం, ఊబకాయం ఉంటే కూడా అమెరికా వీసా పొందలేరు. దీన్నిబట్టి చూస్తే.. వీసాలను మరింత పరిమితం చేయడానికి ట్రంప్ కంకణం కట్టుకున్నట్లు అర్థమవుతోంది.

## శబరిమలలో ప్లాస్టిక్ షాంపూ, సబ్బులపై నిషేధం

**తిరువనంతపురం:**




శబరిమలలో ప్లాస్టిక్ , షాంపూ సాచెట్లను విక్రయించడంతో ఉపయోగించడాన్ని హైకోర్టు నిషేధించింది. పంబ నదితో సహా పంబ నదిలో ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోతున్న తీవ్రమైన పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని డివిజన్ బెంచ్ ఈ చర్య తీసుకుంది. ఈ నిషేధాన్ని కఠినంగా అమలు చేయాలని ట్రావెన్‌కోర్ దేవస్వం బోర్డును హైకోర్టు దేవస్వం బెంచ్ ఆదేశించింది. షాంపూ సాచెట్లతో పాటు , పంబ , సన్నిధానం మరియు ఎరుమేలిలలో రసాయన కుంకుమ అమ్మకాలను కూడా నిషేధించారు. ఈ ఉత్పత్తులు పర్యావరణానికి హానికరం అనే కారణంతో కోర్టు ఈ నిర్ణయం తీసుకుంది. మండల - మకరవిళక్కు సీజన్ 16 వ తేదీ నుండి ప్రారంభం కానుంది. అప్పట్నుంచి హైకోర్టు ఆదేశాలు అమల్లోకి రానున్నాయి. ఘన వ్యర్థాలను పారవేయకుండా నిరోధించడానికి కఠినమైన తనిఖీలు నిర్వహించాలని ఎరుమేలి గ్రామ పంచాయతీని సైతం కోర్టు ఆదేశించింది.

# ప్రైవేటు విద్యాసంస్థలు తమాషా చేస్తే తాటతీస్తా

-మొదటిపేజీ తరువాయి

మెయిల్ చేస్తున్నారా? కాలేజీలను బంద్ చేయించినవారితో చర్చించేదేముంది? ఏ కాలేజీ ఎంత డొనేషన్ వసూలు చేస్తుందో నాకు తెలుసు. కాలేజీలో నిబంధనలు పాటించకపోతే ఎలా? ఇష్టానుసారం ఫీజులు పెంచుకుంటూ పోతే ఎలా? విద్య వ్యాపారం కాదు.. విద్యను సేవగా భావించాలి. రాజకీయ నేతలు అండగా ఉన్నారని విద్యార్థులతో ఆడుకోవద్దు. అడ్డగోలుగా ఫీజులు పెంచుకుని వచ్చి రీయింబర్స్‌మెంట్ అడుగుతున్నారు. కాలేజీలకు అనుమతుల విషయంలో ఎన్నో అక్రమాలు ఉన్నాయి. కాలేజీల యజమానులు ప్రభుత్వాన్నే బ్లాక్ మెయిల్ చేస్తారా? బీసీ నేత ఆర్.కృష్ణయ్య కూడా అమాయకంగా వాళ్ల ఉచ్చులో పడ్డారు. ఆర్.కృష్ణయ్య, మందకృష్ణ ముందుకొస్తే వాళ్ల చేతికే చిట్టా ఇస్తా. నాలుగు నెలలు ప్రభుత్వాన్ని మీరే నడపండి" అని సీఎం అన్నారు. "బ్లాక్ మెయిల్ చేస్తామంటే ప్రభుత్వం ఊరుకోదు.. సంఘాలు అంటూ పైరవీల కోసమే వస్తున్నారు. అరోరా కాలేజీ రమేష్‌కి ఎన్ని అనుమతులు ఇవ్వాలి?. సహకరించాల్సిన వాళ్లే కాలేజీలు బంద్ చేశారు. వచ్చే ఏడాది ఎన్ని డొనేషన్లు తీసుకుంటారో చూద్దాం. రేపు ఫీజులు



అడగకుండా ఉంటారా? అంటూ సీఎం రేవంత్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలపై రేవంత్ మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ ప్రజలు ఆలోచించి ఓటు వేయాలన్నారు."గత కాంగ్రెస్ ప్రభుత్వంలోనే హైదరాబాద్ గ్రోత్ ఇంజిన్‌గా మారింది. మెట్రో,ఔటర్ రింగ్ రోడ్, ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు ఇలా అన్ని కాంగ్రెస్ ప్రభుత్వమే ఇచ్చింది. నేడు ఉన్న అంతర్జాతీయ, జాతీయ సంస్థలు అన్ని గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే వచ్చాయి. హైదరాబాద్‌లో? చెప్పుకోదగ్గ ప్రాజెక్టులు కట్టింది కాంగ్రెస్సే. కొడుకు భవిష్యత్ కోసం, వాస్తు కారణంగానే కేసీఆర్ సచివాలయం కూలగొట్టారు." అని రేవంత్ మండిపడ్డారు. "వరదల్లో హైదరాబాద్ మునిగిపోతే కేంద్రం నుంచి కిషన్‌రెడ్డి చిల్లి గవ్వ తీసుకురాలేదు. కాళేశ్వరం కట్టడం, కూలడం మూడేళ్లలోనే జరిగిపోయింది. హైదరాబాద్ ఎవరి హయాంలో అభివృద్ధి చెందిందో ఆలోచన చేయండి. ఆనాడు మిగుల బడ్జెట్‌తో కేసీఆర్‌కు రాష్ట్రాన్ని అప్పగించాం. సచివాలయం కారణంగా ఎవరికైనా ఉద్యోగాలు వచ్చాయా?. కొత్త సచివాలయం నిర్మాణం వల్ల ప్రజలకు అణా పైసా మేలు జరిగిందా?. హైదరాబాద్‌ను మహానగరంగా తీర్చిదిద్దింది కాంగ్రెస్ కాదా?" అంటూ రేవంత్ ప్రశ్నించారు. కాగా, ఫీజురీయింబర్స్‌మెంట్‌పై ప్రైవేటు విద్యాసంస్థలు ఇటీవల బంద్‌కు పిలుపునిచ్చాయి. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వెంటనే ఫీజురీయింబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశాయి. లేకపోతే నిరవధిక ఆందోళన చేపడతామని హెచ్చరించాయి. తెలంగాణ ప్రభుత్వం బకాయిలు చెల్లించకపోవడంతో విద్యాసంస్థలను కొనసాగించడం చాలా కష్టంతో కూడుకున్నదని ప్రైవేటు విద్యాసంస్థలు ఆవేదన వ్యక్తం చేశాయి. ఈ నేపథ్యంలోనే ప్రైవేటు విద్యాసంస్థలపై సీఎం రేవంత్‌రెడ్డి సీరియస్ అయినట్లు తెలుస్తోంది.

# చర్చలు సఫలం.. తెరుచుకోనున్న కాలేజీలు

-మొదటిపేజీ తరువాయి

డిప్యూటీ సీఎం మల్లు..

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. కళాశాలలు అడిగిన రూ. 1,500 కోట్లలో రూ. 600 కోట్లు ఇప్పటికే విడుదల చేశామని గుర్తు చేశారు. మరో రూ. 600 కోట్లు వెంటనే విడుదల చేస్తామని ఆయన ప్రకటించారు. మిగిలిన రూ. 300 కోట్లు త్వరలో క్లియర్ చేస్తామని చెప్పారు. అయితే ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కమిటీలో ఉన్నతాధికారులు, కళాశాల యాజమాన్య ప్రతినిధులు సభ్యులుగా ఉంటారన్నారు.

**పాతి అధ్యక్షుడు రమేష్ రియాక్షన్**

ప్రభుత్వంతో తమ చర్చలు సఫలం కావడంతో అన్ని నిరసన కార్యక్రమాలు రద్దు చేస్తున్నట్లు పాతి సంఘం అధ్యక్షుడు నిమ్మటూరి రమేష్ ఈ సందర్భంగా ప్రకటించారు. అయితే ఉన్నతాధికారులపై తాము ఎలాంటి వ్యాఖ్యలు చేయ్యలేదని స్పష్టం చేశారు. అయితే తమ సమ్మె కారణంగా పరీక్షలు నిలిచిపోయినందుకు చింతిస్తున్నామన్నారు. విశ్వవిద్యాలయాలతో చర్చించి పరీక్షలు త్వరగా నిర్వహిస్తామని నిమ్మటూరి రమేష్ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఇక ప్రభుత్వంతో చర్చలు సఫలం కావడంతో శనివారం నుంచి తలపెట్టిన లెక్చరర్ల ప్రదర్శన రద్దు చేసినట్లు పాతి జనరల్ సెక్రటరీ రవికుమార్ ప్రకటించారు.

**కమిటీ స్వరూపం ఇది..**

రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం అమలులో



ఇబ్బందులు తలెత్తుకుండా ఉండేందుకు.. ఉన్నత విద్యను మరింతగా మెరుగుపరిచేందుకు ప్రభుత్వం ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకానికి సంబంధించి విధి విధానాలు, ట్రస్టు బ్యాంకు ద్వారా నిర్వహణ, నిధుల సేకరణకు అవసరమైన సిఫార్సులను చేయనుంది. సంక్షేమ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి చైర్మన్‌గా, ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి వైస్ చైర్మన్‌గా వ్యవహరించనున్న ఈ కమిటీలో విద్యాశాఖ, ఎస్సీ అభివృద్ధి, బీసీ సంక్షేమం, గిరిజన సంక్షేమం, మైనారిటీ సంక్షేమ శాఖల కార్యదర్శులు, ఉన్నత విద్యామండలి చైర్మన్‌తో పాటు ప్రొఫెసర్ కంచ ఐలయ్య, ప్రొఫెసర్ కోదండరాం, ప్రైవేటు కాలేజీల యాజమాన్యాల సంఘాల సమాఖ్య (పాతి) నుంచి ముగ్గురు ప్రతినిధులు సభ్యులుగా ఉండనున్నారు. వీరితోపాటు కమిటీ చైర్మన్ నిర్ణయించే మరో వ్యక్తి కూడా సభ్యుడిగా ఉంటారు. మొత్తం 15 మందితో కూడిన ఈ కమిటీకి ఎస్సీ అభివృద్ధి శాఖ కమిషనర్ మెంబర్ కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు ఇటీవల ఉత్తర్వులు జారీ చేశారు.

# ఒంటిచేత్తో నడిపిస్తున్న కేటీఆర్

**హైదరాబాద్ :** పదిహేనేళ్లకు పైగా ఎమ్మెల్యేగా.. పదేళ్లు మంత్రిగా, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా అనుభవం ఉన్న కల్వకుంట్ల తారకరామారావు ప్రస్తుతం రాష్ట్ర రాజకీయాలపై ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తున్నారు. పార్టీ కార్యకలాపాలు, ప్రభుత్వంలో ఉన్నప్పుడు పరిపాలన.. తండ్రి కేసీఆర్ బాటలో తను నడుస్తూ, ఆయనకు చేదోడువాదోడుగా ముందుకు సాగిన కేటీఆర్ ప్రస్తుతం అన్ని బాధ్యతలను తనే నిర్వర్తిస్తున్నారు.ఇప్పటికే పలు ఎన్నికల బాధ్యతను విజయవంతంగా పూర్తిచేసిన కేటీఆర్, రాజకీయ ప్రస్థానంలో జూబ్లీహిల్స్ మరో మైలురాయిగా నిలువబోతుంది. జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్ పార్టీ విజయం సాధించడం నల్లేరుపై నడకగానే ఉంది. ఈ ఉపఎన్నికల తీరు తెన్నులపై పలు సంస్థలు నిర్వహించిన సర్వే నివేదికలు కూడా ఇదే అంశాన్ని స్పష్టం చేస్తున్నాయి. వాస్తవానికి ఉప ఎన్నికల్లో అధికార పార్టీ గెలిచేందుకు అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. జూబ్లీహిల్స్‌లో మాత్రం అందుకు భిన్నమైన పరిస్థితులు కనిపిస్తున్నా యి. ఇక్కడ అధికార కాంగ్రెస్ పార్టీకి ఎదురుదెబ్బ తగులుతుందని పలు సర్వేలు చెబుతు న్నాయి. అయితే జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్ సాధించబోయే విజయానికి సంబంధించిన ఘనత.. ప్రచారాన్ని ముందుండి ఒంటిచేత్తో నడిపించిన కేటీఆర్‌కే దక్కుతుంది. జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రభావం రాష్ట్రమంతటా వ్యాపించే అవకాశం లేకపోలేదు. తెలంగాణలోని అన్నివర్గాల్లో కేటీఆర్ పట్ల విశ్వాసం పెరుగుతున్నది. ప్రస్తుతం రాష్ట్రంలోని ఉన్నతాధికారులు మొదలుకుని అటు వ్యాపారులు, ప్రభుత్వ నిర్ణయాల బాధితులు కేటీఆర్‌ను కలిసేందుకు ఆసక్తి చూపుతున్నారు. కొందరు అధికారులు, వాణిజ్యవేత్తలు ఇప్పటికే ఆయనతో టచ్‌లో ఉన్నారు. కాంగ్రెస్‌పై అసంతృప్తి పెరుగుతున్నదని చెప్పడానికి ఈ పరిణామం నిదర్శ నంగా ఉందని పరిశీలకులు చెబుతున్నారు.2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయినా బీఆర్ఎస్ పార్టీ, కేటీఆర్ ప్రజాక్షేత్రంలోనే ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం దిశగా పోరాటం చేస్తున్నారు. అయితే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో మరింత పటిష్టంగా రంగంలోకి దిగారు. ఎన్నికలు దగ్గర పడుతుండటంతో ఆయన పార్టీ కార్యకర్తల్లో ఉత్సా హాన్ని నింపుతున్నారు. కాంగ్రెస్ ప్రభు త్వ పాలనపై కేటీఆర్ తీవ్ర విమర్శలు చేస్తున్నారు. అవినీతి, వాగ్దానాల అమలుపై విమర్శల బాణాలు ఎక్కుపెడుతూ బీఆర్ఎస్ వైపు ప్రజల దృష్టిని తిప్పే ప్రయత్నం చేస్తున్నారు.మరోవైపు పార్టీ అంతర్గతంగా కూడా కేటీఆర్ తన ఆధిపత్యాన్ని బలోపేతం చేసుకున్నారు. మీడియా ద్వారా బీఆర్ఎస్ అజెం డాను మళ్లీ తెరపైకి తీసుకురావడం వంటి చర్యలు ఆయన దూకుడుకు సంకేతాలుగా కనిపిస్తున్నాయి. ఈ దూకుడులో భాగంగా పార్టీ పునరుద్ధరణ, పాలక పక్షంపై తీవ్ర విమర్శలు, కొత్త తరం నాయకత్వాన్ని ప్రోత్సహించడం, అభివృద్ధి, ఐటీ, ఇన్నోవేషన్ అం శాలపై మళ్లీ చర్చకు తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నారు కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తిచేసుకుంటున్న నేపథ్యంలో బీఆర్ఎస్ తిరిగి పుంజుకుంటుంది. ప్రస్తుతం బీఆర్ఎస్ ముఖచిత్రంగా నిలుస్తున్న కేటీఆర్ దూకుడు తెలంగాణ రాజకీ యాల్లో కొత్త చర్చకు దారితీస్తోంది. హామీల అమలులో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డిపై తీవ్ర విమర్శలు చేస్తున్నారు. వైద్యరంగం, విద్యా వ్యవస్థ, మిషన్ భాగీరథ, రైతుబంధు వంటి పథకాల అమలులో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీ పునర్నిర్మాణంపై కేటీఆర్ ప్రధానంగా దృష్టి సారిం చారు. గ్రామస్థాయిలో యూత్ కమిటీలు, మండల స్థాయిలో కోఆర్డినేటర్లు, జిల్లా స్థాయిలో వర్కింగ్ కమిటీలు ఏర్పాటు చేస్తున్నారు. అంతర్గతంగా బీఆర్ఎస్ పార్టీలో శక్తివంతమైన మార్పులకు కేటీఆర్ శ్రీకారం చుడుతున్నారు. జిల్లాలవారీగా సమన్వయకర్తల నియామకాలు, యువతకు పెద్ద పీట, సోషల్ మీడియా టీంల బలోపేతం వంటి వ్యూహాత్మక అడుగుతు వేస్తున్నారు.కేసీఆర్ తరచూ పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనకపోయినా కేటీఆర్ నాయకత్వం పార్టీని నూతన దిశలో నడిపే ప్రయత్నం చేస్తున్నదని విశ్లేషకులు భావిస్తున్నారు. ఐటీ, పట్టణాభివృద్ధి మంత్రిగా పనిచేసిన సమయంలో హైదరాబాద్‌ను గ్లోబల్ సిటీగా తీర్చిదిద్దిన నాయకుడిగా కేటీఆర్‌కు గుర్తింపు ఉంది. ఇప్పుడు ఆ ఇమేజ్‌ను రాజకీయ పునరుద్ధరణలో ఆయుధంగా మార్చుకునే ప్రయత్నం చేస్తున్నారు. ప్రజల్లో మళ్లీ పెరుగుతున్న ఆదరణ, పార్టీ పునర్నిర్మాణం వంటి పరిణామాలు కేటీఆర్‌ను తెలంగాణ రాజకీయాల్లో కేంద్ర బిందువుగా మార్చే అవకాశం ఉంది. ప్రస్తు తం కొనసాగుతున్న కేటీఆర్ దూకుడు రాబో యే ఎన్నికల రాజకీయ సమీకరణాలను పూర్తిగా మార్చనున్నది. పార్టీ పునర్మిర్మాణం తో ప్రభుత్వ విధానాలను కేటీఆర్ ఎప్పటికప్పుడు ఎండగడుతున్నారు.అవినీతి, నిర్వాహక లోపాలు, యువత నిరుద్యోగం వంటి అంశాలపై కాంగ్రెస్ ప్రభుత్వా న్ని నిలదీస్తున్నారు. బీఆర్ఎస్ పాలనలోనే తెలంగాణ ప్రగతి సాధ్యమని ప్రజలకు పిలుపునిస్తున్నారు. అయితే ఈ పరిణామాలన్నీ భవిష్యత్ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను కీలక స్థానంలో నిలబెట్టే అవకాశం లేకపోలేదని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.తెలంగాణ రాజకీయాల్లో కేటీఆర్ హవా రోజురోజుకూ పెరుగుతున్నది. అయితే ఇటీవల కాలంలో రాష్ట్రంలోని ఉన్నతాధికారు లు, వ్యాపారవేత్తలు, పరిశ్రమల ప్రతినిధులు కేటీఆర్‌ను కలిసేందు కు ప్రయత్నిస్తున్నారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా ఇది తీవ్ర చర్చనీయాంశమవుతున్నది. అయితే ఈ విషయం బహిర్గ తం కాకపోయినా బీఆర్ఎస్ తిరిగి బలపడుతుంద న్న సంకేతంగా రాజకీయవర్గాల్లో చర్చ జరుగుతున్నది.కేటీఆర్ ఐటీ, పట్టణాభివృద్ధి మంత్రిగా ఉన్న కాలంలో రూ పొందించిన పలు ప్రాజెక్టులు ప్రస్తుతం మళ్లీ చర్చలోకి వస్తున్నాయి. కొం తమంది సీనియర్ అధికారులు ఆయనను కలవడం ద్వారా హైదరా బాద్ మెట్రో విస్తరణ, టీఎస్ఐఐసీ ప్రాజెక్టులు, డిజిటల్ సిటీ విస్తరణ వంటి అంశాలపై చర్చించినట్లు సమాచారం. వీటిని కేవలం పరిపాలనా సమావేశాలుగా కాకుండా రాబో యే ఎన్నికల దిశగా వ్యూహాత్మక మంతనాలుగా విశ్లే షకులు అభిప్రా యపడు తున్నారు.ఐటీ కంపెనీలు, రియల్ ఎస్టేట్, ఇన్‌ఫ్రా రంగాలకు చెందిన ప్రముఖ వ్యాపారవేత్తలు కూడా కేటీఆర్‌ను కలుస్తున్నారు. వీరిలో కొందరు ఆయనకు గత బీఆర్ఎస్ పాలనలో పెట్టుబడి వాతావరణం బాగుండేదని, ప్రస్తు తం విధానా లపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని తెలుస్తోంది. ఇది కేటీఆర్ పట్ల వ్యాపార వర్గాల్లో మళ్లీ పెరుగుతున్న విశ్వాసానికి నిదర్శనంగా భావిస్తున్నారు. దీంతోపాటు రాష్ట్రంలోని ఆయా వర్గా లు ప్రభుత్వ నిర్ణయాలతో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.ఈ విషయం లో కేటీఆర్ బాధితుల పక్షానా నిలబడి వారి సమస్యల పరిష్కారాని హామీ ఇస్తున్నారు. అందరికీ భవిష్యత్‌పై భరోసా కల్పిస్తున్నారు. అయితే ప్రస్తుతం కేటీఆర్ దూకుడు, ఈ భేటీలు, మీడియా చర్చలు చూస్తుంటే బీఆర్ఎస్ మళ్లీ పటిష్టంగా మారుతున్నదని స్పష్ట మవుతుంది. ఇది ఇలాగే కొనసాగితే రాబోయే రోజుల్లో తెలంగాణ రాజకీయ సమీకరణాలు కొత్త మలుపు తిరిగే అవకాశం ఉంది.జూబ్లీహిల్స్ ఉపఎన్నికలతో తెలంగాణ రాజకీయాలు ఊహించని పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ఈ ఎన్నికల ఫలితాల తర్వాత కూడా బీఆర్ఎస్ పునర్మి ర్మాణంలో భాగంగా కేటీఆర్ ఇదే దూకుడు కొనసాగిస్తారా పలువురు అంచనా వేస్తున్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికల అనంతరం కేటీఆర్ పొలిటికల్ ఇమేజ్ మరింత పెరగనున్నది. అయితే ప్రస్తుతం కేటీఆర్ తన ప్రసంగాల్లో 'ప్రజా పాలన వర్సెస్ పదేళ్ల ప్రగతి పాలన' పేరిట ప్రచారం చేశారు.ఈ నినాదాన్ని రాష్ట్రవ్యాప్తంగా విస్తరించే దిశగా వ్యూ హాలు రచించే అవకాశం ఉంది. కేటీఆర్ దూకుడు వ్యవహరిస్తుండటంతో కాంగ్రెస్, బీజేపీ పార్టీలు జాగ్రత్తగా వ్యవహరిస్తున్నాయి. ప్రస్తుతం కేటీఆర్ ప్రదర్శించే దూకుడు కేవలం వ్యక్తిగత రాజకీయం కాదని, బీఆర్ఎస్ భవిష్యత్ దిశను నిర్ణయించే ప్రాధాన్య మైన ఉద్యమంగా మారుతోందరి విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.'2028 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపే లక్ష్యం' అని స్పష్టమైన సందేశం ఇస్తూ బీఆర్ఎస్ పార్టీని కేటీఆర్ ముందుకు నడిపిస్తున్నారు. ఇందులో భాగంగా ఆయన పర్యటనలు, సమీక్షలు, వ్యూహాత్మక భేటీలు రోజురోజుకీ పెరుగుతున్నాయి. కేటీఆర్‌ను కలవడానికి ఐటీ, ఇన్‌ఫ్రా, విద్య, హెల్త్ రంగాల ప్రముఖులు వస్తున్న క్రమంలో పెట్టుబడులు, అభివృద్ధి ప్రాజెక్టులు, భవిష్యత్ దిశపై చర్చలు జరుగుతున్నాయి.ఇది కేటీఆర్‌కు పరిపాలనా స్థాయిలోనూ మద్దతు పెరుగుతోందనే సూచనగా కనిపిస్తోంది. అయితే జూబ్లీహిల్స్ ఎన్నికల ఫలితాల ప్రభావం భవిష్యత్ అసెంబ్లీ ఎన్నికలపై తప్పకుండా ఉంటుంది. ఈ నేపథ్యంలో ఇటు జూబ్లీహిల్స్‌లో, అటు భవిష్యత్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా బీఆర్ఎస్ క్యాడర్‌ను కేటీఆర్ సన్నద్ధం చేస్తున్నారు.

## రేవంత్ రెడ్డికి ఓటమి భయం పట్టింది.. అందుకే ప్రజలను భయపెడుతున్నాడు




**హైదరాబాద్:** కాంగ్రెస్ పార్టీకి ఓటెయ్యకపోతే పథకాలు ఆపేస్తామని అనడానికి రేవంత్ రెడ్డి అయ్య జాగీరా అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి ఇంట్లో నుంచి డబ్బులు ఇస్తున్నాడా లేదా ఆయన నాయన డబ్బులు ఇస్తున్నాడా అని మండిపడ్డారు. ప్రజల సొమ్ము ప్రజలకు ఇస్తున్నారని చెప్పారు. అది ప్రభుత్వం బాధ్యత అని, రేవంత్ రెడ్డికి ఓటమి భయం పట్టింది.. అందుకే ప్రజలను భయపెడుతున్నాడని చెప్పారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో హరీష్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రెండేండ్ల కాంగ్రెస్ అరాచకపు పాలనకు జూబ్లీహిల్స్ ప్రజలు బుద్ధి చెప్తారన్నారు. ఈ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ గెలిస్తే మరో మూడేండ్లు రాష్ట్ర ప్రజలు నరకయాతన అనుభవించాలన్నారు. కేసీఆర్ పదేండ్ల పాలనలో వికాసం, రేవంత్ రెడ్డి రెండేండ్ల పాలనలో అంతా విధ్వంసమని విమర్శించారు. కంటోన్మెంట్ ఉప ఎన్నిక ముందు ఇచ్చిన ఒక్క హామీ కూడా రేవంత్ రెడ్డి అమలు చేయలేదని మండిపడ్డారు. రోడ్లన్నీ గుంతలమయమయ్యాయని, వీధి దీపాలు లేవని, కాంగ్రెస్ గెలిచిన తర్వాత కంటోన్మెంట్ నియోజకవర్గం నాశనం అయిందని ధ్వజమెత్తారు. కంటోన్మెంట్ ఉప ఎన్నికలో గెలిపిస్తే 6 వేల ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తామని చెప్పారని, రూ.23 కోట్ల స్పోర్ట్స్ కాంప్లెక్స్ కట్టిస్తామని, డిఫెన్స్ భూములను రెగ్యులరైజ్ చేస్తామని చెప్పారని.. ఆ హామీలన్నీ ఏమయ్యాయని ప్రశ్నించారు. కాంగ్రెస్ ఉన్నందుకే ముస్లింలు ఉన్నారని, తాము లేకుంటే ముస్లింలకు ఇజ్జత్ ఉండదని రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నాడని విమర్శించారు. ముస్లింలు స్వాతంత్ర్యం కోసం యుద్ధం చేసినప్పుడు కాంగ్రెస్ పార్టీ ఎక్కడుందని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి ముస్లింలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ ప్రశ్నించడం వల్లే నేడు కాంగ్రెస్ మంత్రులు గల్లీల్లో పరుగులు పెడుతున్నారని విమర్శించారు. పీజేఆర్‌కు మంత్రి పదవి ఇవ్వకుండా ఇబ్బంది పెట్టి, ఆయన మరణానికి కారణం అయిందే కాంగ్రెస్ పార్టీ అని మండిపడ్డారు. జూబ్లీహిల్స్ ఎన్నికలు ఉన్నాయి కాబట్టి రేవంత్ రెడ్డికి ఎన్టీఆర్, పీజేఆర్ గుర్తుకువస్తున్నారని చెప్పారు. మైనార్టీలకు మంత్రి పదవి ఇవ్వాలని సోయి వచ్చిందన్నారు. ఇవన్నీ కేవలం ప్రధాన ప్రతిపక్షంగా బీఆర్ఎస్ ఒత్తిడి పెంచడం వల్లనే జరిగాయన్నారు.

## ఇక్కడ అవకాశాలు పుష్కలం.. పెట్టుబడులు పెట్టండి



ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో దేశంలోనే ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్‌గా నిలిచిన తెలంగాణలో అవకాశాలు పుష్కలమని, ఇక్కడ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని అమెరికా - యూటా పారిశ్రామికవేత్తలను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కోరారు. వరల్డ్ ట్రేడ్ సెంటర్ - యూటా ఎండీ, సీవోవో డేవిడ్ కార్లెబాగ్ నేతృత్వంలోని 'యూటా పారిశ్రామికవేత్తల బృందం' శుక్రవారం సచివాలయంలో ఆయనను ప్రత్యేకంగా కలిసింది. టెక్నాలజీ, ఇన్నోవేషన్, ఏరోస్పేస్, డిఫెన్స్, అడ్వాన్స్ మాన్యుఫ్యాక్చరింగ్, లైఫ్ సైన్సెస్, ఏఐ ఆధారిత హెల్త్ కేర్, క్లీన్ ఎనర్జీ, ఎడ్యుకేషన్, స్కిల్స్ తదితర రంగాల్లో 'యూటా-తెలంగాణ' మధ్య ద్వైపాక్షిక సహకారం, నైపుణ్య మార్పిడికి గల అవకాశాలపై ఈ సమావేశంలో ప్రత్యేకంగా చర్చ జరిగింది. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... కేవలం పెట్టుబడులను ఆకర్షించడమే కాక, గ్లోబల్ ఎకానమీకి సపోర్ట్ ఇచ్చేలా, లాంగ్-టర్మ్ వాల్యూ క్రియేషన్‌కు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తుందన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో తీసుకొచ్చిన సంస్కరణలు, పారిశ్రామికాభివృద్ధికి తీసుకుంటున్న చర్యలు, ఏయే రంగాల్లో పెట్టుబడులకు తెలంగాణ అనుకూలం, పరిశ్రమల ఏర్పాటుకు గల అనుకూలతలు, పారిశ్రామికవేత్తలకిచ్చే ప్రోత్సాహకాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం టీ-హబ్, టీ- వర్క్స్, వీ హబ్ లను వరల్డ్ ట్రేడ్ సెంటర్ - యూటా, సిలికాన్ స్లోప్స్ - యూటా టెక్ స్టార్టప్‌లతో అనుసంధానించేలా చొరవ చూపాలని ప్రతినిధి బృందాన్ని ఆయన కోరారు. ఏఐ, సైబర్ సెక్యూరిటీ తదితర కటింగ్ ఎడ్జ్ టెక్నాలజీస్ లో యూనివర్సిటీ ఆఫ్ యూటా, బీవైయూ, న్యూమాంట్ యూనివర్సిటీలతో కలిసి రాష్ట్రంలోని ప్రముఖ విద్యా సంస్థలు ఉమ్మడి అకడమిక్, రీసెర్చ్ ప్రోగ్రామ్ లను చేపట్టేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. 'యూటా' రాష్ట్రంతో పటిష్ఠమైన, దీర్ఘకాలిక భాగస్వామ్యాన్ని నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఈ ద్వైపాక్షిక సహకారం పెట్టుబడులకే పరిమితం కాకుండా ఇన్నోవేషన్, స్కిల్స్, టెక్నాలజీ రంగాల్లోఉమ్మడి ఆవిష్కరణలకు దిక్సూచీగా మారాలని మంత్రి శ్రీధర్ బాబు ఆకాంక్షించారు. తెలంగాణ లాంటి ఫాస్ట్-గ్రోయింగ్, డైనమిక్, ప్రో-యాక్టివ్ రాష్ట్రంతో కలిసి పని చేసేందుకు 'యూటా' సిద్ధంగా ఉందని డేవిడ్ కార్లెబాగ్ అన్నారు. రాబోయే రోజుల్లో ద్వైపాక్షిక సహకారం, నైపుణ్య మార్పిడి విషయంలో తెలంగాణతో కలిసి చురుగ్గా పని చేస్తామన్నారు. కార్యక్రమంలో యూటా హౌజ్ ఆఫ్ రిప్రజంటేటివ్స్ జేసన్ థాంప్సన్, మాట్ మాక్‌ఫెర్సన్, నికోల్ మాక్‌ఫెర్సన్, లైఫ్ టైం ప్రెసిడెంట్ బీజే హాకే, జేకేడీ ప్రెసిడెంట్ మైక్ నెల్సన్, మోనెరె ఏఐ సీఈవో, కో-ఫౌండర్ మౌ నంది, భారత్ వ్యాలీ అడ్వైజర్లు స్టీవ్ వుడ్, సున్‌హాష్ లోడే, ఎక్విప్ సోషల్ ఇంపాక్ట్ టెక్నాలజీస్ ఫౌండర్ లక్ష్మీనారాయణ, ఐఐఆర్ఎఫ్ గురు సౌలే తదితరులు పాల్గొన్నారు.

## రోడ్ షోలు, కార్నర్ మీటింగ్లకు భారీగా జన సమీకరణ

-మొదటిపేజీ తరువాయి



వీటికి హాజరయ్యే సాధారణ కార్యకర్తలకు రూ.400 నుంచి రూ.500 చొప్పున చెల్లిస్తున్నారు. కొంతమంది మహిళా సంఘాలను ఆశ్రయిస్తుండగా, మరికొందరు నేతలు యువజన సంఘాలను ఆశ్రయిస్తూ రోడ్లకు జనాన్ని తీసుకొస్తున్నారు.

**జిల్లాల నుంచి భారీగా..**


జిల్లాల నుంచి ప్రధాన పార్టీలకు చెందిన నేతలు ఉప ఎన్నిక ప్రచారంలో పెద్దసంఖ్యలో పాల్గొంటున్నారు. అలాగే గ్రేటర్ పరిధిలోని 24 నియోజకవర్గాల నుంచి ఆయా పార్టీల ముఖ్యనేతలు పాల్గొంటూ అభ్యర్థుల గెలుపుకోసం విస్తృత ప్రచారం చేస్తున్నారు. ప్రచారానికి మరో 4 రోజులు మాత్రమే గడువు ఉండటంతో స్థానికంగా బస్తీలు, కాలనీల్లో విస్తృత ప్రచారం చేస్తున్నారు. ఉదయం 8గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు ముఖ్యనేతలు ఓ పక్క ప్రచారం నిర్వహిస్తూనే మరోపక్క బూత్ల వారీగా పార్టీల కేడర్ తో ప్రత్యేక సమావేశాలు చేపడుతున్నారు. తమకు బాధ్యతలు అప్పగించిన బూత్లో భారీగా తమ పార్టీకి ఓటింగ్ పడేలా ఏర్పాట్లు చేస్తున్నారు.

# సంపాదకీయం

## ట్రంప్‌కు షాక్ ఇచ్చిన జోహ్రాన్ మమ్దాని

ప్రపంచ దేశాల్లో మార్పు తథ్యం అనిపిస్తున్నది. అమెరికాలో భారతీయ మూలాలున్న నాయకులు కీలక రాజకీయ పదవులు అధిరోహిస్తున్న నేపథ్యంలో ఇది మరింత బలపడుతోంది. ఇటీవలి ఎన్నికల్లో పలువురు భారతీయ– అమెరికన్లు విజయాలు సాధించడం, అమెరికాలో 44 లక్షలకు పైగా ఉన్న భారతీయ వంశీయుల రాజకీయ ప్రభావం పెరుగుతున్నదనే సంకేతాలు ఇస్తోంది. అత్యంత ప్రధానంగా న్యూయార్క్ నగర మేయర్ ఎన్నికలలో జోహ్రాన్ మమ్దాని విజయం సాధించి నగర మేయర్‌గా బాధ్యతలు స్వీకరించనున్నారు. 34 ఏళ్ల వయసులో, ఒక శతాబ్దం తరువాత న్యూయార్క్‌కు అత్యంత యువ మేయర్‌గా ఆయన నిలవనున్నారు. ఉగాండా భారతీయ మూలాల తల్లిదండ్రులకు జన్మించిన మమ్దాని, గృహ వసతి, వలసదారుల హక్కులు, ప్రజారవాణా వంటి అంశాలపై పనిచేసినందుకు సిద్ధపడుతున్నారు. ప్రపంచంలో ఏది తప్పుగా జరుగుతోంది? ఏ అన్యాయానికి పరిష్కారం అవసరం? ఏ కథ లోకానికి చెప్పడం లేదు?' అన్న అంశాలపై జోహ్రాన్ చర్చించారు. ఆ విశ్లేషణలను వింటూ పెరిగిన వాడు ఇప్పుడు ప్రపంచమంతా తన వైపు తిప్పుకునేంత ఎత్తు ఎదిగారు. అమెరికా గడ్డపై న్యూయార్క్ పట్టణ మేయర్‌గా తొలిసారి ఓ సోషలిస్టుగా ఎన్నికై తన పేరును చరిత్ర పుటల్లో లిఖించాడు. జోహ్రాన్ చిన్నవయస్సులోనే సమకాలీన అంశాలను విశ్లేషించే వారు. మతతత్వశక్తులపై నిరసనలు తెలియచేసారు. భారత్‌లో రామ్ మందిర్ నిర్మాణాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు, గాజాలోని ముస్లింలపై దాడులను నిరసన వ్యక్తం చేసారు. జోహ్రాన్ 1991లో ఉగాండాలోని కంపాలలో జన్మించారు. తల్లి మీరానాయర్, తండ్రి మహ్మద్ మమ్దానీ. ఇద్దరూ భారతీయులే. మీరా బాలీవుడ్ చిత్రరంగంలో అవార్డులు కొల్లగొట్టిన ప్రముఖ చిత్రాలు 'సలాం బాంబే', 'మాన్‌సూన్ వెడ్డింగ్' వంటి సినిమాలని తెరకెక్కించారు. ఈ కుటుంబం జోహ్రాన్‌కి ఐదేళ్లప్పుడు దక్షిణాఫ్రికాకి వెళ్లి, ఆ తరువాత న్యూయార్క్ నగరంలో స్థిరపడ్డారు. బాల్యం నుండి న్యూయార్క్ వీధుల్లో పెరిగిన జోహ్రాన్ ఎన్నోసార్లు వివక్షని ఎదుర్కొన్నాడు. ఆ సందర్భాన్ని ఒకసారి ఆయన ఇలా చెప్పారు. 'నా స్నేహితుడు ఒకసారి నన్ను 'మీరు సనాతనవాదులు కారు' అని చెప్పాడు. జోహ్రాన్ బదులిస్తూ మేము బుద్ధిమంతులం, తెలివిపరులమని తెలియజేసారు. మా కుటుంబంలో ప్రార్థన ఉంది. కవిత్వమూ ఉంది. మా ఇంట్లో ఉర్దూ గజల్స్ ఉంటాయి. ఆఫ్రికన్ జానపద కథలు వినిపిస్తాయి' అని చెప్పాడు. ఎన్నో చేదు అనుభవాలు అతనికి ఎదురయ్యాయి. 'తనని ఇంతటి శక్తిమంతుడిగా తీర్చిదిద్దింది అమ్మానాన్నే' అని జోహ్రాన్ గర్వంగా చెబుతారు. 'వలస వెతలు, బాల కార్మికులు, గుర్తింపు, సంస్కృతి వంటి ఇతివృత్తాలను అద్భుతంగా తెరకెక్కించిన తల్లి పెంపకంలో తాను ఉన్నతంగా ఎదిగానని జోహ్రాన్ ఒక ఇంటర్వ్యూలో చెప్పారు. మరోసారి తన తల్లి గురించి ఆయన ఇలా అన్నారు. 'హ్యారీ పోర్టర్ లాంటి సినిమాలని ఏ మంచి దర్శకుడైనా రూపొందిస్తారు. కానీ అమ్మ తీసిన చిత్రాలు కేవలం ఆ వ్యక్తులు, వాళ్ల బాధలను పట్టించుకునే వ్యక్తులకు మాత్రమే సాధ్యం. సమాజంలో వివక్షకు గురవుతున్న వర్గాలపట్ల నా తల్లిదండ్రీ నిలబడడం నిజంగా నాకు గర్వకారణం. వాళ్లు చెప్పిన కథలు గ్లామర్‌గా ఉండవు. అవి సృజనాత్మకతని, విలువైన విషయాలు, ప్రపంచం చూడని కథలని ఎత్తి చూపుతాయి. వాటి శక్తిని అర్థం చేసుకోవడం అంటే ప్రజా విధానాన్ని అర్థం చేసుకోవడమే అని నా అభిప్రాయం' అని చెబుతున్న జోహ్రాన్, తల్లిదండ్రుల సంరక్షణలో క్రియాశీలకమైన భావజాలంతో పెరిగారు. ప్రపంచంలో నెలకొన్న అసమానతలని చిన్నప్పటి నుండి అతను అవగతం చేసుకోవడం మొదలుపెట్టారు. జోహ్రాన్ మాటల్లో చెప్పాలంటే 'కళ', 'క్రియాశీలత' వేరు కాదని నేర్పించారు' అంటారు. భారతదేశం, ఇజ్రాయెల్, పాలస్తీనా వంటి ప్రపంచ రాజకీయ అంశాలపై ఆయన వ్యక్తపరచిన అభిప్రాయాలు కొంత వివాదాస్పదంగా మారాయి. నిపుణుల అభిప్రాయం ప్రకారం, మమ్దాని పాలన శైలి, స్థానిక సమస్యలపై ఆయన ప్రాధాన్యత, రాబోయే కాలంలో ప్రధానంగా గమనించబడనుంది. ఇదిలా ఉండగా, వర్జీనియా రాష్ట్రంలో ఘజాలా హష్మీ లెఫ్టినెంట్ గవర్నర్‌గా ఎన్నికై ఆ రాష్ట్రంలో తొలి ముస్లిం, దక్షిణాసియా మూలాల నాయకురాలిగా చరిత్ర సృష్టించారు. 61 ఏళ్ల డెమొక్రాట్ నాయకురాలు హష్మీ, 54%కు పైగా ఓట్లు సాధించారు. ఆమె తన లెజిస్లేచర్‌గా పనిచేసిన కాలంలో ప్రజా విద్య, ఓటు హక్కులు, ఆరోగ్య సేవలు, పర్యావరణ సంరక్షణ అంశాలపై చురుకుగా పని చేశారు. అలాగే, ఓహియో రాష్ట్రం సిన్సినాటి నగర మేయర్‌గా అఫ్తాబ్ ప్యూరవాల్ రెండోసారి ఎన్నికయ్యారు. ఆయన 2021లో తొలి ఆసియా మూలాల మేయర్‌గా ఎన్నికై, ఈసారి రిపబ్లికన్ ప్రత్యర్థిని ఓడించి రెండోసారి బాధ్యతలు కొనసాగిస్తున్నారు. ప్యూరవాల్ తల్లి టిబెటన్ శరణార్థి కాగా, తండ్రి పంజాబీ. రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం, అమెరికన్ నగరాలు, రాష్ట్రాలలో భారతీయ మూలాల నాయకులు ఎదగడం, వలసదారుల కృషి, విద్య, సామాజిక సేవల రంగాలలో వారి బలమైన పాత్రను ప్రతిబింబిస్తోంది. ఈ నాయకుల ఎదుగుదల, అమెరికా రాజకీయ వ్యవస్థ పైనేకాక ప్రపంచ సమగ్రత వైపు సాగుతున్నదనే సంకేతాన్ని ఇస్తున్నది. మమ్దాని న్యూయార్క్ నగర పాలనలో అడుగుపెడుతుండగా, హష్మీ వర్జీనియా రాష్ట్ర రాజకీయాల్లో కీలక బాధ్యతలు స్వీకరిస్తున్నారు. ప్యూరవాల్ తన రెండో పదవీకాలాన్ని కొనసాగిస్తున్నారు. ఈ ముగ్గురు నాయకుల పాలనా నిర్ణయాలు రాబోయే సంవత్సరాల్లో మరింత ప్రాధాన్యతను సంతరించుకోనున్నాయి. రాబోయే రోజుల్లో మెరుగైన పౌరసమాజం మూలస్తంభాలైన సామాజిక సమగ్రత, సోషలిజం, ప్రజాస్వామ్యం వైపు ప్రపంచం కదలాల్సిన అవసరం ఎంతైనా ఉంది.


# ఎక్స్ కిరణాల ఆవిష్కర్త రాంట్జెన్



అంతర్జాతీయ రేడియాలజి దినోత్సవం, ప్రతి సంవత్సరం నవంబరు 8న ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించబడుతోంది. ఆధునిక ఆరోగ్య సంరక్షణలో రోగ లక్షణాల సూచిక పాత్రను ప్రోత్సహించడానికి ఈ దినోత్సవం జరుపుకుంటారు.ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 200లకు పైగా జాతీయ, ఇతర సంస్థలు ఈ అంతర్జాతీయ రేడియాలజీ దినోత్సవాన్ని జరుపుకుంటాయి. విల్హేల్మ్ కన్రాడ్ రాంట్జెన్ ఎక్స్–రే కనుగొన్న నవంబర్ 8 వ తేదీనే రేడియాలజీ దినోత్సవం జరపాలని 2011, నవంబరు 28న చికాగోలో జరిగిన రేడియోలాజికల్ సొసైటీ ఆఫ్ నార్త్ అమెరికా వార్షిక సమావేశంలో మూడు వ్యవస్థాపక సంఘాలు నవంబరు 8వ తేదీని అధికారికంగా ధృవీకరించాయి. అలా రాంట్జెన్ ఎక్స్–రేను కనుగొన్న రోజును పురస్కరించుకొని ఈ దినోత్సవం జరుప బడుతోంది. సంచలనాత్మక శాస్త్రీయ ఆవిష్కరణలకు స్వర్ణ యుగంమైన19 వ శతాబ్దంలో రోగ నిర్ధారణకు కొత్త ఒరవడిని సృష్టించి, ప్రపంచంలో వైద్య రంగంలో రోగ నిర్ధారణకు (రేడియోగ్రఫీ), రోగ నిర్మూలనకు (రేడియో థెరఫీ) కొరకు ఉపయోగించే ఎక్స్ కిరణాలను కనుగొన్న ప్రఖ్యాత శాస్త్రవేత్త విల్హెల్మ్ కన్రాడ్ రాంట్జెన్. ఆయన కనుగొన్న ఎక్స్ కిరణాలు వైద్యరంగం లోనె కాక భద్రతా రంగంలో ఉపయోగ పడుతున్నాయి. విల్హెల్మ్ కన్రాడ్ రాంట్జెన్ (మార్చి 27,1845 – 1923 ఫిబ్రవరి 10) జర్మన్ దేశ భౌతిక శాస్త్ర శాస్త్రవేత్త. 1895 నవంబరు 8 న విద్యుదయస్కాంత తరంగాలలో వివిధ తరంగ దైర్ఘ్యలుల అవధులలో గల ఎక్స్– కిరణాలను కనుగొన్నాడు. ఈ పరిశోధన వల్ల 1991 లో భౌతిక శాస్త్రంలో మొదటి సారి నోబెల్ బహుమతి పొందాడు. ఆయన చేసిన కృషికి గాను ఆవర్తన పట్టిక లో 111 పరమాణు సంఖ్య గల మూలకానికి రాంట్ జీనియమ్ అనిపేరు పెట్టి గౌరవించారు. రాంట్జన్ 1845 మార్చి 27 న జర్మనీలోని లెన్నెస్ లో జన్మించాడు. ఈయన తండ్రి ఒక రైతు. తల్లి ఒక డచ్ మహిళ. హాలెండ్ లో విద్యాభ్యాసం జరిగింది. 1865 లో యుట్రెచ్ యూనివర్సిటీ లో చేరుటకు ప్రయత్నాలు ప్రారంభించాడు. కాని జూరిచ్ లో గల ఫెడెరల్ పాలిటెక్నిక్ సంస్థ లో చేరి పరీక్షలను ఉత్తీర్ణుడయ్యాడు. అక్కడ మెకానికల్ ఇంజనీరుగా చేరాడు. 1869 లో తత్వ శాస్త్రములో జూరిచ్ విశ్వ విద్యాలయం నుండి పి.హెచ్.డి పట్టాను పొందాడు. ఆ విశ్వ విద్యాలయంలో ప్రముఖ ప్రొపెసర్ అయిన ఆగస్టు కుండ్త్ కు ప్రియమైన శిష్యుడయ్యాడు. 1874 లో స్టాన్ ఫర్డు విశ్వ విద్యాలయంలో అద్యాపకునిగా నియమించ బడ్డాడు. 1875 లో హొహెనీం విశ్వ విద్యాలయంలో ప్రొఫెసర్ గా, తర్వాత 1876 లో స్టాన్ ఫర్డు విశ్వ విద్యాలయంలో మరల అద్యాపకునిగా, 1888 లో గీసన్ విశ్వ విద్యాలయంలో భౌతిక శాస్త్ర ఆచార్యునిగా, తర్వాత వుర్జ్ బర్గ విశ్వ విద్యాలయంలో భౌతిక శాస్త్ర విభాగంలో విధులు నిర్వర్తించాడు. 1900 లో ప్రభుత్వ అభ్యర్ధనపై మంచ్ యూనివర్సిటీలో చేరాడు. ఆయన కుటుంబం యు.ఎస్.ఎకు వలస వెళ్ళాలని నిర్ణయించుకున్నారు. న్యూయార్క్ లో కొలంబియా యూనివర్సిటీ వారు అవకాశం యిచ్చినప్పటికీ మొదటి ప్రపంచ యుద్ధం కారణంగా తన శేష జీవితాన్ని మునిచ్ నందే గడిపాడు. 1895 వరకు ఉత్సర్గనాళ ప్రయోగాలలో హెర్ట్జ్, జాన్ హిటార్ఫ్, విలియం క్రూక్స్, టెస్లా,లీనార్డ్ లతో పని చేశాడు.ఎక్స్ కిరణాలను రాయింట్ జన్ కిరణాలని అంటారు. కాని రాంట్జెన్ స్వయంగా వాటిని ఎక్స్ కిరణాలని పిలిచాడు. ఈ కిరణాలను కనుగొని లోకానికి పరోపకారం చేసినందుకు కృతజ్ఞతగా ఆయనకు 1901 లో భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతి లభ్యమయింది. ఈ ఎక్స్ రే వెనుక ఎంతో ఆసక్తి కరమైన కథ ఉంది.

రాయింట్ జన్ కేథోడ్ రే ట్యూబ్ (శూన్య గాజు నాళం) తో పరిశోధనలు చేసేవాడు. గది అంతా చీకటిగా ఉన్నప్పుడు యీ ట్యూబ్ గుండా కాంతి కిరణాలను పంపడం జరిగింది. పైగా ట్యూబ్ చుట్టూ నల్లని కాగితాన్ని కాంతి కిరణాలు ఏ కొంచెం కూడా వెలువడ కుండా కప్పి ఉంచాడు. ఇలా చేసినప్పటికి కాథోడ్ ట్యూబ్ కు సమీపంలో ఉన్న బేరియం ప్లాటినో సైనైడ్ స్ఫటికం వింత మెరుపులతో ప్రకాశించ సాగింది. నల్లటి కాగితాన్ని కప్పి ఉంచినప్పటికీ కాథోడ్ ట్యూబ్ నుంచి ఏవో అజ్ఞాత కిరణాలు వెలువడి బేరియం ప్లాటినో సైనైడ్ స్ఫటికం మీద పడి అది మెరిసేటట్లు చేసిందని ఆయన ఊహించ గలిగాడు. ఈ కిరణాలను కాగితం గుండా, చెక్క గుండా, లోహపు పలకల గుండా ప్రయాణం చేయగలవని యీయన కనుగొన్నాడు. ఈ కిరణాలు కూడా ఓ రకమైన కాంతి కిరణాలే అని అయితే వీటి తరంగ దైర్ఘ్యం చాలా తక్కువ కావటం వల్ల మనుషుల కళ్ళకు కనిపించవని రాయింట్జన్ వెల్లడించాడు. మామూలు కాంతి కిరణాలే ఫోటోగ్రాఫిక్ ప్లేట్ల మీద ప్రభావం చూపుతూ ఉండగా, యీ కిరణాలు మాత్రం చూపకుండా ఉంటాయా అనే ఆలోచన రాయింట్ జెన్ కి రావటం – శాస్త్ర ప్రపంలో ఒక సరికొత్త అధ్యాయానికే కారణ భూతమైనది. ప్రయోగం చేయటం కోసం రాంట్జెన్ ఫోటో గ్రాఫిక్ ప్లేటు మీద తన భార్య చేతిని ఉంచి యీ కిరణాలను ప్రసారం చేసి ఫోటోను డెవలప్ చేసి చూసి ఆశ్చర్య పోయాడు. చేతి ఎముకలు ఉంగరంతో సహా ఆ ఫోటో లో వచ్చింది. చుట్టూ మాంసం ఉన్నట్లు మసక మసకగా ఉంది. అంటే సజీవంగా ఉన్న మనిషి కంకాళాన్ని ఈ కిరణాల ద్వారా ఫోటో తీయవచ్చని స్పష్టంగా తేలింది. దురదృష్ట వశాత్తు రాంట్జెన్, ఆయనతో కలిసి పనిచేసిన మరో ఇద్దరు పరిశోధకులు యీ ఎక్స్ కిరణాల తాకిడికే క్రమ క్రమంగా మరణించాడు. ఈ ఎక్స్–కిరణాల వల్ల ఎంతో ప్రయోజనం కలుగుతున్నప్పటికీ వాటిని మితిమీరి వాడితే మాత్రం ప్రమాదం తప్పదని,యీ కారణంగానే ఎక్స్–కిరణాలను నిరంతరం గురి కాబట్టే రాంట్జెన్ ఆ కిరణాల ప్రభావంగానే చని పోయాడని రుజువైంది. రేడియో ధార్మికత నుండి రక్షించు కొనుటకు సీసపు కవచాలు వాడే కొద్దిమంది మార్గ నిర్దేశకులో ఆయన ఒకరు. ఆయన చేసిన ఆవిష్కరణలకు పేటెంట్ హక్కులు కూడా తీసుకోలేదు. నోబెల్ బహుమతిగా వచ్చిన ధనమును వర్జ్ బర్గ్ విశ్వ విధ్యాలయమునకు విరాళంగా యిచ్చాడు. మొదటి ప్రపంచ యుద్ధం వల్ల యేర్పడే ద్రవ్యోల్బణం వల్ల రాంట్జెన్ చాలా పేదరికంలో మగ్గాడు. తన శేష జీవితాన్ని మునిచ్కి సమీపంలో గల విల్ హెల్మ్ లో గల యింటిలో గడిపాడు. ఆయన కోరిక ప్రకారం ఆయన వ్యక్తిగత, శాస్త్రమునకు సంబంధించిన ఉత్తర ప్రత్యుత్తరాలు ఆయన మరణం తర్వాత నాశనం చేయటం జరిగింది. 1901 లో రాంట్జెన్ కు మొదటి భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతి వచ్చింది. ఈ బహుమతి ఆయన ఎక్స్ కిరణాలు కనుగొని విశేష సేవలందించినందుకు గాను యివ్వ బడింది. కాని రాంట్ జెన్ ఆ బహుమతికి వచ్చిన ఆర్థిక ప్రతిఫలాన్ని తన విశ్వ విద్యాలయమునకు దానమిచ్చాడు. పియరీ క్యూరీ వలే రాంట్జెన్ తన పరిశోధనకు పేటెంట్ హక్కులను తిరస్కరించాడు. మానవాళికి తన పరిశోధన యొక్క ఫలితాలు ఉపయోగకరంగా ఉండాలని, ఈ కిరణాలకు తన పేరు కూడా పెట్టరాదని కోరుకున్నాడు. రమ్ ఫోర్డ్ మెడల్ (1896), మాటెక్కీ మెడల్ (1896), ఎలియట్ క్రెస్సన్ మెడల్ (1897), భౌతిక శాస్త్రం లో నోబెల్ బహుమతి (1901) పొందాడు.

# గర్వించదగ్గ ఆంగ్ల రచయిత రాజారావు



20 వ శతాబ్దపు ఆంగ్లంలో వ్రాసిన అత్యంత ముఖ్యమైన భారతీయ నవలా రచయితలలో రాజారావు ఒకరు. భారత దేశం గర్వించదగ్గ ఆంగ్ల రచయిత రాజారావు (1908 – 2006) ఇంగ్లీషులో నవలలు, కథలు వ్రాసి, ప్రపంచ గుర్తింపు పొందాడు. రాజారావు 1908, నవంబరు 8వ తేదీన మైసూరు రాజ్యం (ప్రస్తుతం కర్ణాటక రాష్ట్రం) లోని హసన్ పట్టణంలో ఒక స్మార్త బ్రాహ్మణ కుటుంబంలో జన్మించాడు. ఇతడు వారి తల్లి దండ్రులకు జన్మించిన 9 మంది సంతానంలో పెద్దవాడు. ఇతనికి ఏడుగురు చెల్లెల్లు, ఒక తమ్ముడు యోగేశ్వరానంద ఉన్నారు. ఇతని తండ్రి హెచ్.వి. కృష్ణస్వామి హైదరాబాదు లోని నిజాం కళాశాలలో కన్నడ భాషను బోధించేవాడు. ఇతని తల్లి గౌరమ్మ ఒక గృహిణి. ఇతడు 4 యేళ్ల వయసులో ఉన్నప్పుడు ఆమె మరణించింది. ఇతడు నైజాం పరిపాలనలో ఉన్న ఆనాటి హైదరాబాదులోని మదరసా – ఎ – ఆలియాలో మెట్రిక్యులేషన్ వరకూ చదివాడు. తరువాత తండ్రి పనిచేస్తున్న నిజాం కళాశాలలో డిగ్రీ చదివాడు. తరువాత ఇతడు అలీఘర్ ముస్లిం విశ్వవిద్యాలయంలో ఫ్రెంచి అధ్యయనం చేశాడు. ఆ తర్వాత మద్రాసు విశ్వవిద్యాలయం నుండి ఇంగ్లీషు, చరిత్రలలో పట్టా పుచ్చుకున్నాడు. హైదరాబాదు రాష్ట్ర ప్రభుత్వంచేత 1929లో ఏషియాటిక్ స్కాలర్‌షిప్ పొంది ఫ్రాన్సులోని మొపెయి విశ్వ విద్యాలయంలో ఐరిష్ సాహిత్యంపై భారతీయ ప్రభావం అనే అంశంపై అధ్యయనం చేశాడు. 1931లో ఇతడు కేమిల్ మౌలీ అనే ఫ్రెంచి అధ్యాపకురాలిని వివాహం చేసుకున్నాడు. 1939 వరకు వీరు కలిసి ఉన్నారు. తరువాత వీరి సంబంధం భగ్నమైంది. ఈ వైవాహిక జీవితం గురించి రాజారావు తన నవల "ది సెర్పెంట్ అండ్ ది రోప్"లో వర్ణించాడు. 1939లో ఇతడు భారతదేశం తిరిగి వచ్చాడు. 1942లో ఇతడు క్విట్ ఇండియా ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నాడు. 1943–1944లో ఇతడు బొంబాయి నుండి వెలువడిన "టుమారో" అనే పత్రికకు సహ సంపాదకుడిగా వ్యవహరించాడు. "శ్రీ విద్యా సమితి" అనే సాంస్కృతిక సంస్థ ప్రారంభానికి ఇతడు ముఖ్య కారకుడు. ఇతడు "చేతన" అనే మరో సాంస్కృతిక సంస్థతో కూడా అనుబంధాన్ని కలిగి ఉన్నాడు. ఇతడు 1966 నుండి 1986 వరకు ఆస్టిన్‌లోని యూనివర్సిటీ ఆఫ్ టెక్సాస్‌లో తత్వశాస్త్రాన్ని బోధించాడు. అక్కడ ఇతడు బోధించిన వాటిలో మార్క్సిజం నుండి గాంధీయిజం దాకా, మహాయాన బౌద్ధము, భారతీయ తత్త్వము, ఉపనిషత్తులు మొదలైనవి ఉన్నాయి. 1965లో ఇతడు అమెరికన్ రంగస్థల నటి కేథరిన్ జోన్స్‌ను వివాహం చేసుకున్నాడు. వారికి క్రిస్టఫర్ రామారావు అనే ఒక కుమారుడు కలిగాడు. 1986లో ఆమెకు విడాకులు ఇచ్చి సూసన్ వాట్‌ను మూడవ వివాహం చేసుకున్నాడు. సూసన్ 1970లో టెక్సాస్ యూనివర్సిటీలో ఇతని శిష్యురాలు. ఇతడు తన రచనా వ్యాసంగంపు తొలిదశలో ఫ్రాన్సు దేశంలో ఫ్రెంచి, ఇంగ్లీషు, కన్నడ భాషలలో కథలు వ్రాశాడు. 1939లో ఛేంజింగ్ ఇండియా అనే సంకలనానికి సంపాదకునిగా, విదర్ ఇండియా అనే పుస్తకాన్ని ఇక్బాల్ సింగ్‌తో కలిసి సహ సంపాదకునిగా ప్రచురించాడు. జవహర్‌లాల్ నెహ్రూ వ్రాసిన సోవియట్ రష్యా సమ్ రాండమ్ స్కెచెస్ అండ్ ఇంప్రెషన్స్ అనే పుస్తకానికి సంపాదకుడిగా ఉన్నాడు. ఇతడు జాతీయోద్యమం లో పాల్గొన్న అనుభవాలు ఇతని తొలి నవల "కాంతాపుర" లోను కథా సంకలనం "ది కౌ ఆఫ్ ది బ్యారికేడ్స్"లోను ప్రతిఫలించాయి. ఫ్రాన్స్ నుండి తిరిగి వచ్చిన చాలా కాలం తర్వాత 1960లో ఇతడు "ద సర్పెంట్ అండ్ ద రోప్" రచించాడు. దీనిలో భారతీయ పాశ్చాత్య సంస్కృతుల మధ్య సంబంధాలను నాటకీయ ఫక్కీలో వర్ణించబడింది. ఈ నవల పేరులోని సర్పం, భ్రాంతికి, త్రాడు, వాస్తవానికి ప్రతీకలు. కాంతాపుర (1938), ద సర్పెంట్ అండ్ ద రోప్ (1960), ద క్యాట్ అండ్ షేక్స్‌పియర్: ఎ టేల్ ఆఫ్ ఇండియా (1965), కామ్రేడ్ కిరిలోవ్ (1976), ద చెస్ మాస్టర్ అండ్ హిజ్ మూవ్స్ (1988), ఆన్ ది గంగా ఘాట్ (1989), ద కౌ ఆఫ్ ది బ్యారికేడ్స్ (1947), ద పోలీస్‌మాన్ అండ్ ద రోజ్ (1978), ద ట్రూ స్టోరీ ఆఫ్ కనకపాల, ఇన్ ఖందేష్, కంపేనియన్స్, ద కౌ ఆఫ్ ది బ్యారికేడ్స్‌అక్కయ్య, ద లిటిల్ గ్రామ్ షాప్, జవని, నిమ్మ, ఇండియా ఎ ఫేబుల్, ద పోలీస్‌మాన్ అండ్ ద రోజ్, ఛేంజింగ్ ఇండియా: ఏన్ ఆంథాలజీ (1939)బీ టుమారో (1943%–44), విదర్ ఇండియా? (1948) ద మీనింగ్ ఆఫ్ ఇండియాబీ వ్యాసాలు (1996)బీ ద గ్రేట్ ఇండియన్ వే: ఎ లైఫ్ ఆఫ్ మహాత్మాగాంధీ, జీవిత చరిత్ర (1998), ద బెస్ట్ ఆఫ్ రాజారావ్ (1998), 5 ఇండియన్ మాస్టర్స్ (రాజారావు, రవీంద్రనాథ్ ఠాగూర్, ప్రేమ్‌చంద్, డా.ముల్క్ రాజ్ ఆనంద్, కుష్వంత్ సింగ్) (2003) తదితర రచనలు చేశాడు. రాజారావు భారతదేశపు అత్యున్నత గౌరవాలు పొందాడు. 1964: కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డుబీ 1969: పద్మభూషణ్ పురస్కారంబీ 1988: న్యుస్టాడ్ట్ అంతర్జాతీయ సాహిత్య బహుమతిబీ 2007 లో మరణానంతరం పద్మ విభూషణ్ పురస్కారం లభించాయి. ఇతడు 2006, జూలై 8వ తేదీన టెక్సాస్ రాష్ట్రంలోని ఆస్టిన్ నగరంలోని తన గృహంలో 97వ యేట గుండెపోటుతో మరణించాడు.

## చిత్తశుద్ధి లేని రిజర్వేషన్ రాజకీయాలు

రాష్ట్రంలో మరోసారి బీసీ రిజర్వేషన్ల ఉద్యమం ఊపందుకుంటోంది. ఈ సందర్భంగా ఒకరిపై ఒకరు దుమ్మెత్తిపోసుకుంటూ తామే నిజాయితీగా బీసీ రిజర్వేషన్లు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నామని రాజకీయ పార్టీలు పోటీపడుతుండగా బీసీ సంఘాలు కూడా తామే చిత్తశుద్ధితో పోరాడుతున్నట్లు ఢంకా బజాయిస్తున్నాయి. మరి వాస్తవానికి ఈ పద్ధతిలో రిజర్వేషన్లు అమలు చేయడం కేంద్ర ప్రభుత్వానికి కానీ, రాష్ట్ర ప్రభుత్వానికి గానీ సాధ్యమవుతుందా?రాజ్యాంగంపై అవగాహన ఉన్న వారు ఇది సాధ్యం కాదని సమాధానమిస్తున్నారు అలాంటప్పుడు ఇంత తతంగం ఈ పార్టీలు ఎందుకు చేస్తున్నట్లు? రిజర్వేషన్ల పేరుతో ప్రజల మధ్య విభేదాలు ఎందుకు పెంచుతున్నట్లు? సామాజికంగా వివక్షకు గురవుతున్న, ఆర్థికంగా వెనుబాటుతనంలో ఉన్న ప్రజలను అభివృద్ధి పథంలో నిలిపేందుకు భారత రాజ్యాంగం రిజర్వేషన్ల సౌకర్యం కల్పిస్తోంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 16(4) తగినంత ప్రాతినిధ్యం లేని ఏ వెనుకబడిన తరగతి పౌరులకైనా రిజర్వేషన్లు అందించే అధికారం రాష్ట్రానికి ఉంది. వెనుకబాటుతనాన్ని నిర్ణయించే ప్రమాణాలు మతం ఆధారంగా కాకుండా సామాజిక, ఆర్థిక స్థితిపై ఆధారపడి ఉండాలని రాజ్యాంగం సూచిస్తుంది. అయితే రిజర్వేషన్ల సౌకర్యాన్ని రాజకీయ పార్టీలు తమ ఓట్ల రాజకీయాల కోసం స్వార్థంతో ఉపయోగించుకుంటుండడంతో అసలైన లబ్ధిదారులకు అన్యాయం జరుగుతుంది. కోర్టు పలు సందర్భాలలో మతం ఆధారంగా రిజర్వేషన్ ఇవ్వకూడదని స్పష్టంగా చెబుతున్నా రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42% రిజర్వేషన్ పేరుతో, గతంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ ఎస్టీ, ముస్లిం రిజర్వేషన్లు పెంచుతూ ప్రజలలో రిజర్వేషన్‌పై లేనిపోని ఆశలు రేకెత్తించడం ఎంతవరకు సమంజసం? రాజ్యాంగ విరుద్ధంగా ఈ రిజర్వేషన్లు ఆమోదించమని పార్టీలతో పాటు కుల సంఘాలు కూడా కేంద్ర ప్రభుత్వాన్ని దూషించడం కరెక్టేనా? ఈ పార్టీలకు బీసీ రిజర్వేషన్ల విషయంలో చిత్తశుద్ధి ఉంటే గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా బీజేపీ గెలిస్తే బీసీ వ్యక్తిని ముఖ్యమంత్రిని చేస్తామని వాగ్దానం చేసినా ఏ ఒక్క బీసీ కులసంఘం కూడా తమ పార్టీకి ఎందుకు మద్దతివ్వలేదనే బీజేపీ నాయకుల ప్రశ్నకు సమాధానం ఇస్తారా? కాంగ్రెస్ పార్టీ నిజంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచి అసలైన బీసీలకు న్యాయం చేస్తుందా.. బీసీలు సంబర పడవచ్చా? అనే విషయాన్ని పరిశీలిస్తే, సామాజికంగా వెనుకబడిన హిందూ బీసీలకు రిజర్వేషన్లు ఎంత శాతం పెరిగినట్లు? రాష్ట్ర జనాభాలో దాదాపు 60 శాతానికి పైగా ఉన్న వీరికి పెరిగిన 42 శాతం రిజర్వేషన్లలో 10 శాతం ముస్లిం బీసీ కులాలకు కేటాయిస్తే, ఇక మిగిలింది 32 శాతం.

## జిల్లా పోలీస్ కార్యలయం లో "వందే మాతరం" జాతీయ గీతం 150 సంవత్సరాల వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది.

- జిల్లా ఎస్పీ శ్రీ కె.నారాయణ రెడ్డి,IPS.




**నవంబర్ 7 మీ వార్త**

దేశభక్తి, ఐక్యత, జాతీయ గౌరవానికి ప్రతీకగా నిలిచిన "వందే మాతరం" జాతీయ గీతం 150 సంవత్సరాల వేడుకలను పురస్కరించుకుని, వికారాబాద్ జిల్లా పోలీసు కార్యాలయంలో "వందే మాతరం" గీతం 150 సంవత్సరాల వేడుకలను జిల్లా ఎస్పీ శ్రీ కె.నారాయణ రెడ్డి,IPS ఆద్వర్యం లో ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గారు, పోలీస్ అధికారులు,డిపిఓ సిబ్బంది,హోం గార్డ్స్ అధికారులు అందరూ సామూహికంగా వందేమాతర గీతాన్ని ఆలపించడం జరిగింది. అనంతరం ఇట్టి కార్యక్రమంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ "వందే మాతరం" గీతం మన స్వాతంత్ర్య పోరాటానికి ప్రేరణగా నిలిచిందని, ఈ గీతం భారత మాత పట్ల ఉన్న భక్తి, త్యాగం, మరియు దేశాభిమానానికి ప్రతీక అని తెలిపారు. ఈ వేడుకలు ప్రతి భారతీయునిలో దేశభక్తిని, ఐక్యతను, జాతీయ గౌరవాన్ని మరింత బలపరుస్తాయని అన్నారు.జాతీయ గీతం పట్ల గౌరవభావాన్ని పెంపొందించాలని, దేశ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు.

ఇట్టి కార్యక్రమం లో వికారాబాద్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి గారు,ఏఆర్ డిఎస్పి వీరేష్ గారు,ఏఓ ఖజామోహియోద్దీన్ గారు,డిఎస్బి ఇన్స్పెక్టర్ డివిపి రాజు గారు, ఆర్ఐ లు అంజాత్ పాషా,డేవిడ్ గారు,ఎస్ఐ లు,ఆర్ఎస్ఐ లు,డిపిఓ సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.ఇట్లు పిఆర్ఓ,డిపిఓ,వికారాబాద్.

## ఆలయ పునర్నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేయాలి.

- పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి.
- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

**మీ వార్త న్యూస్ 07 నవంబర్ :వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.**



శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయం పునర్మాణ పనులను మాస్టర్ ప్లాన్ ప్రకారం సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆదేశించారు. శుక్రవారం ఎస్.ఎస్. తాడ్వాయి మండలం లోని శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయం పునర్మాణ పనులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతి పని వివరాలను ఎన్ని రోజులలో పూర్తి చేస్తారని, ఇంజనీర్ అధికారులను, కాంట్రాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ప్రాకార మండపం, గద్దెల ఆవరణలో జరుగుతున్న పనులన్నీ పూర్తి స్థాయిలో నాణ్యతా ప్రమాణాలు పాటించి సకాలంలో పూర్తి చేయాలని ఆయన సూచించారు. మేడారం చేరుకున్న రాతి కట్టడాలకు సంబంధించిన రాళ్ళను కలెక్టర్ పరిశీలించారు. పనుల్లో వేగం పెంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈ ఓ వీరస్వామి, ఐటిడిఏ ఏపిఓ వసంత రావు, ఆర్ అండ్ బి, పి ఆర్, ఆర్ డబ్లు ఎస్, ట్రైబల్ వెల్ఫేర్ ఇంజనీరింగ్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బయోగ్యాస్ ప్లాంట్ సామర్ధ్యాన్ని పెంచండి:
## - నగర మేయర్ గుండు సుధారాణి.

- కమిషనర్ తో కలిసి బయోగ్యాస్ ప్లాంట్ పరిశీలన....

**మీ వార్త న్యూస్ 07 నవంబర్: వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.**



బయోగ్యాస్ ప్లాంట్ సామర్ధ్యాన్ని పెంచాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయ ఆవరణలో గల బయోగ్యాస్ విద్యుత్ ప్లాంట్ ను కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి మేయర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

ఈ సందర్భంగా మేయర్ అధికారులను ప్లాంట్ నిర్వహణ తీరును అధికారులను ఆడిన క్రమం లో ప్లాంట్ సామర్థ్యం రెండు టన్నులు అని ప్రస్తుతం 1.5 టన్నుల సామర్థ్యంతో నిర్వహిస్తున్నామని ఈ ప్లాంట్ నుండి కార్యాలయం లోగల పాత భవనం లోని మొదటి అంతస్తుకు ఈ ప్లాంట్ నుండే విద్యుత్ సరఫరా జరుగుతుందని తెలుపగా ప్లాంట్ సామర్థ్యాన్ని 2 టన్నుల కు పెంచాలని మేయర్ అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఎం హెచ్ ఓ డా.రాజేష్ తదితరులు పాల్గొన్నారు

## గౌరవ డాక్టరేట్ పొందిన కండక్టర్ వేణుకు జ్ఞాపిక అందజేసిన డీఎం ప్రసూనలక్ష్మీ

**నర్సంపేట నవంబర్ 7 ( మీ వార్త ప్రతినిధి ) :**



సామాజిక సేవా రంగంలో ఇటీవల గౌరవ డాక్టరేట్ పొందిన నర్సంపేట మండలం గురిజాల గ్రామానికి చెందిన కండక్టర్ గొలనకొండ వేణుకు ఆర్టీసీ నర్సంపేట డిపో మేనేజర్ కె. ప్రసూనలక్ష్మి శుక్రవారం జ్ఞాపికను అందించి అభినందించారు. గత కొన్నేళ్ల నుండి నర్సంపేట డిపోలో కండక్టర్ గా పని చేస్తూనే వేణు సామాజిక సేవా రంగంలో కొనసాగుతూ వస్తున్నారు. అతని సేవలను గుర్తించి ఇటీవల తెలుగు సంస్కృతి సాహితీ సేవా ట్రస్ట్ వారు ప్రముఖ సినీ నటులు, మాజీ మంత్రి బాబు మోహన్ చేతుల మీదుగా కండక్టర్ వేణు హైదరాబాదులో గౌరవ డాక్టరేట్ అందుకున్నారు. అతను చేసినటువంటి సామాజిక సేవా దృశ్యమాలికల తోటి తయారు చేయించిన భారీ జ్ఞాపికను తోటి సహోద్యోగులు డీఎం ప్రసూనలక్ష్మి చేతుల మీదుగా వేణుకు అందించారు.

ఈ కార్యక్రమంలో డిపో సహాయ మేనేజర్ కె. రాజశేఖర్, హెడ్ కానిస్టేబుల్ వీరారెడ్డి, బొడిగె రాజు, ఎండీ. జానీ పాషా, ద్యాగల వెంకట్రాంనర్సయ్య , బూర ప్రవీణ్ కుమార్ , శ్రీనివాస్ , శ్రీధర్ , హరిప్రసాద్ , మహేష్ , రాములు తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలవడం ఖాయం

**- టిపిసిసి అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు**

**నవంబర్ 7 మీ వార్త ప్రతినిధి వెల్దుర్తి**



జగదేవపూర్ :జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలవడం ఖాయమని టిపిసిసి అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు అన్నారు,జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా శుక్రవారం యూసుఫ్ గూడ లోని "ఎస్ బి హెచ్ " SBH కాలని,శ్రీకృష్ణదేవరాయ నగర్, పల్లవి అపార్ట్మెంట్, వాల్మీకి దేవాలయం వివిధ బూత్ నెంబర్ 288 లో తెలంగాణ రాష్ట్ర అదికార ప్రతినిది భండారు శ్రీకాంత్ రావు, కప్పర భాను ప్రకాశ్ రావు గజ్వేల్ కాంగ్రెస్ నాయకులు ఇంటింటికి ప్రచారం నిర్వహించి పేదల సంక్షేమం కోసం పని చేసే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి నవీన్ యాదవ్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు.

ఈ సందర్భంగా కప్పర భాను ప్రకాష్ రావు మాట్లాడుతూ బి అర్ ఎస్ (BRS ) మాయమాటలు జూబ్లీహిల్స్ ప్రజలు నమ్మే పరిస్తితి లేక కాంగ్రెస్ పై విషప్రచారాలు చేస్తున్న బి అర్ ఎస్ ను తమ నియోజగవర్గం నుండి తరిమి వేసేందుకు జూబ్లిహిల్స్ ప్రజలు ఎన్నికల డేట్ కోసం ఎదురుచూస్తున్నారు అని వారు తెలిపారు. అనంతరం మంత్రి శ్రీదర్ బాబు, ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ లతో కలసి ప్రచారం లో పాల్గొన్నారు.



# చెత్త తరలింపు వాహనాల సమాచారం యాప్ లో నమోదు చేయాలి

**: : బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్**

- వెహికల్ షెడ్ ను ఆకస్మికం గా తనిఖీ చేసిన కమిషనర్....

**మీ వార్త న్యూస్ 07నవంబర్: వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.**




చెత్త తరలింపు వాహనాల సమాచారం యాప్ లో నమోదు చేయాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. బల్దియా బాలసముద్రం లో నిర్వహిస్తున్న వెహికల్ షెడ్ లో శు క్రవారం కమిషనర్ ఆకస్మికం గా తనిఖీ చేసి షెడ్ తో పాటు సెకండ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ వాహన మరమ్మత్తుల సమాచారాన్ని అధికారులను అడిగి తెలుసుకొని సమర్థవంతం గా చేపట్టుటకు తగు సూచనలు చేశారు.

ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ చెత్త తరలింపు వాహనాల సమాచారంతోపాటు సెకండ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ పరిశీలన బ్రేక్ డౌన్ అయిన వాహనాల సమాచారాన్ని కమిషనర్ అడిగి తెలుసుకొని వాటిని ఇక్కడే పార్కింగ్ చేయాలని చెత్త తరలింపు పూర్తి కాగానే మధ్యాహ్నం 2 గం.లోపు వాహనాలను వెహికల్ షెడ్ లోని ఉంచాలని మరమ్మత్తులకు గురి అయిన వాహనాలకు వెంటనే రిపేరింగ్ లు పూర్తి చేయించాలని టైర్ల పంక్చర్ ల నిర్వహణకు 3, రిపేరింగ్ లు చేయడానికి 3 సిబ్బందిని కేటాయించాలని ట్రాన్స్ఫర్ స్టేషన్లో నిర్వహణకు ప్రత్యేకంగా యాప్ ను రూపొందించడం జరిగిందని సమగ్ర సమాచారాన్ని అట్టి యాప్ లో ఇక్కడ బాధ్యతలు నిర్వహించు అధికారులు నమోదు చేయాలని సమాచార నమోదు బాధ్యత అట్టి అధికారిదేనని నిర్దిష్ట సమయం లో చెత్త సేకరణ తరలింపు వాహనాలు వెళ్ళిపోవాలని సానిటరీ సూపర్ వైజర్ లు ఇన్స్పెక్టర్ లు ఇట్టి ప్రక్రియ ను నిరంతరం పర్యవేక్షణ చేయాలని షెడ్ ఆవరణ లో వృధాగా పడి ఉన్న స్క్రాప్ కు వెంటనే టెండర్ పిలిచి క్లియర్ చేయాలని వాహనాల ఇన్సూరెన్స్ తో పాటు వాటికి రెగ్యులర్ సర్వీసింగ్ లు చేసేలా చూడాలని కమిషనర్ అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఈ ఈ లు రవికుమార్ మాధవి లత డిఈ రాజ్ కుమార్ సానిటరీ సూపర్వైజర్ నరేందర్ ఏ ఈ సంతోష్ కుమార్ ఐసిసిసి ఇంచార్జి తేజస్వి తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ జిల్లా "వందేమాతరం" సామూహిక గీతాలాపన

**మీ వార్త న్యూస్ 07 నవంబర్: వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.**




మహబూబాబాద్, నవంబర్ 07 : మహాకవి శ్రీ బంకిమ్ చంద్ర ఛటర్జీ "వందే మాతరం" జాతీయ గీతాన్ని రచించి 150 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ఆ గీతాన్ని సామూహిక గానం చేయడం జరిగింది, కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కె.అనిల్ కుమార్, జిల్లా అధికారులు, అన్ని విభాగాల సిబ్బందితో కలిసి జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్, గీతాన్ని ఆలపించారు,

ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి దక్షిణామూర్తి, హార్టికల్చర్ అధికారి మరియన్నా, బిసి, ఎస్సీ ,మైనారిటీ సంక్షేమ శాఖ అధికారులు శ్రీనివాసరావు, శ్రీనివాస్, డీఎంసివిల్ సప్లై కృష్ణవేణి, మైన్స్ ఏడి వెంకటరమణ, టీఎన్జీవోస్ జేఏసీ చైర్మన్ వడ్డబోయిన శ్రీనివాస్, డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, మెప్మా విజయ, విజయ కుమారి, మురళి, ఆర్.శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, కొప్పు ప్రసాద్, సక్కుబాయి, కిషోర్, అన్ని విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు




**కూకట్పల్లి నవంబర్ 7 (మీ వార్త )**

ఫతేనగర్ డివిజన్ పరిధిలోని సంతోషిమాత దేవాలయంలో శ్రీ శ్రీశ్రీ సంతోషిమాత , అయ్యప్ప స్వామి ఆలయ (జీర్ణోద్ధరణ) పునః ప్రతిష్ట మహోత్సవము మరియు శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ మహోత్సవంలో ఆలయ వ్యవస్థాపకులు కంచి మహేందర్ యాదవ్ ఆహ్వానం మేరకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు గురుస్వామి ప్రత్యేక పూజ కార్యక్రమాలలో పాల్గొన్నారు,అనంతరం మన్యశ్రీ అరుణ్ గురుస్వామి ఆశీస్సులు తీసుకుని సంతోషిమాత, అయ్యప్ప స్వామి దివ్యదర్శనము గావించి వారి కృపకటక్షలకు పాత్రులైనారు.

ఈనేపథ్యంలో వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ ఆలయాలు మన ఆధ్యాత్మిక, సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకలు. ఇలాంటి పునఃప్రతిష్ట మహోత్సవాలు భక్తులలో భక్తి, ఆచార, సంస్కార విలువలను పెంపొందిస్తాయని తెలిపారు. అయ్యప్ప స్వామి మార్గం నియమం, నిష్ట, శాంతి, సేవల మార్గమని ప్రతి భక్తుడు ఆచరించాలని పిలుపునిచ్చారు.అలాగే ఆలయ వ్యవస్థాపకులు కంచి మహేందర్ యాదవ్ కి, మహోత్సవ నిర్వహణలో పాల్గొన్న అఖండ నిష్టాపరులకు, సేవకులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అయ్యప్ప సేవాసంఘ సభ్యులు, భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య పోరాటంలో "వందేమాతరం " చారిత్రక పాత్ర

- తహశీల్దార్ నంగునూరి రమేష్



**ఖానాపురం నవంబర్ 7 ( మీ వార్త ప్రతినిధి ) :**

వందేమాతర గీతానికి 150 ఏళ్ల మహోన్నత చరిత్ర ఉందని,వందేమాతరం స్వాతంత్ర్య పోరాటంలో చారిత్రక పాత్ర పోషించిందని ఖానాపురం తహశీల్దార్ నంగునూరి రమేష్ అన్నారు. ఖానాపురం తహశీల్థార్ కార్యాలయం ఆవరణలో వందేమాతరం గేయాన్ని ఆలపించారు.ఈసందర్భంగా అయన మాట్లాడుతూ బంకించంద్ర ఛటర్జీ రచించిన జాతీయ గేయం 'వందేమాతరం' 2025 నాటికి 150 సంవత్సరాలు పూర్తి చేసుకుంటుంది. 1875 నవంబర్ 7వ తేదీన రచించడం జరిగిందన్నారు . ఆయన నవల 'ఆనందమఠ్ 'లో మొదటగా ఈ గేయం వెలుగు చూసింది. ఈ నవల అప్పట్లో 'బంగదర్శన్' అనే సాహిత్య పత్రికలో ధారావాహికగా వెలువడింది. ఆ తర్వాత 1882లో ఒక ప్రత్యేక పుస్తకంగా వచ్చిందన్నారు. భారత్ భారీ సామాజిక, సాంస్కృతిక, రాజకీయ మార్పులకు లోనవుతున్న కాలమది. జాతీయ గుర్తింపు భావన, వలస పాలనపై ప్రతిఘటన పెరుగుతున్న ఆ కాలంలో వందేమాతరం.. మాతృభూమిని బలం, శ్రేయస్సు, దైవత్వానికి ప్రతీకగా మార్చింది. జాతీయ సమైక్యత, ఆత్మగౌరవాన్ని పెంపొందించింది. తర్వాత కొద్ది కాలంలో ఇది దేశభక్తికి శాశ్వత చిహ్నంగా మారింది. 1950 జనవరి 24న రాజ్యాంగ సభ అధ్యక్షుడు డాక్టర్ రాజేంద్ర ప్రసాద్.. వందేమాతరం స్వాతంత్ర్య పోరాటంలో చారిత్రక పాత్ర పోషించిందని ప్రకటిస్తూ, జాతీయ గీతం జనగణమనతో సమానంగా వందేమాతరానికి గౌరవం ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమం లో ఖానాపురం తహశీల్దార్ నంగునూరి రమేష్ , ఎ ఎస్ ఓ సుగుణ, మండల గిర్దావర్లు జి గాయత్రి, చెనుమల్ల స్వామి, జూనియర్ అసిస్టెంట్ శివకోటి, రమేష్ , సుధాకర్ , అనిల్, సతీష్ రెడ్డి, జి పి ఓ లు రాజు, మహేందర్, అనిల్ , నాగరాజు, వెంకటేశ్వర్లు, కుమారస్వామి, స్వరూప, స్వప్న, హైమా, రేషన్ డీలర్ రవీందర్ , సదర్ లాల్ , వీఆర్ఏలు యాదగిరి, సారయ్య, దూడయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# జనగాం జిల్లా లో లాంచనంగా ప్రారంభం అయిన చేప పిల్లల విడుదల కార్యక్రమం

**ఘనపూర్, గండి రామారం రిజర్వాయర్‌లో చేప పిల్లలను వదిలిన ఎమ్మెల్యే కడియం శ్రీహరిజిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**మీ వార్త న్యూస్ 06 నవంబర్: వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.**

జిల్లా లో ఉచిత చేప పిల్లల విడుదల కార్యక్రమాన్ని శుక్రవారం ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ప్రారంభించారు ఘనపూర్, గండి రామరామ్ రిజర్వాయర్ లో జరిగిన ఈ కార్యక్రమం సందర్భంగా... ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం చేప పిల్లలను ఉచితంగా పంపిణీ చేస్తూ మత్స్యకారుల ఆర్థికాభివృద్ధికి దోహదపడుతోందన్నారు ఈ రిజర్వాయర్ ద్వారా ఏటా సుమారు నాలుగు వందల టన్నుల చేపల ఉత్పత్తి జరుగుతుందని... దాదాపు నాలుగు కోట్ల రూపాయల విలువైన చేపలు మార్కెట్లోకి వస్తున్నాయి అని తెలిపారు. మత్స్యకారుల ఆదాయం పెరగడం కోసం చేపలను పెంచడంతో పాటు మార్కెటింగ్ సదుపాయాలు, రవాణా సౌకర్యాలు కల్పించేలా అధికారులను సూచించినట్టు తెలిపారు. ప్రస్తుతం ఘనపూర్ రిజర్వాయర్ పరిధిలో 319 మహిళా సంఘాల సభ్యులు, 700 మంది మత్స్యకార సంఘ సభ్యులు, మరో 300 మంది సభ్యత్వం కోసం అప్లై చేసుకున్నారని మొత్తం 1300 మంది మత్స్యకారులు నెలకు పదివేల రూపాయలకు పైగా సంపాదించే స్థాయికి చేరుకోవడం సంతోషకరమని ఎమ్మెల్యే కడియం శ్రీహరి పేర్కొన్నారు.



జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ మాట్లాడుతూ... జిల్లా లోని మొత్తం 736 చెరువులు, 9 రిజర్వాయర్ లలో 2 కోట్ల 72 లక్షల చేప పిల్లల విడుదల లక్ష్యం కాగా.......ఈరోజు లాంచనం గా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని.. మొత్తం ప్రక్రియ ఈ నెల ఆఖరి వరకు పూర్తి అవుద్దన్నారు
ఈ చేప పిల్లల విడుదల వల్ల 190 మత్స్యకారుల సహకార సంఘాల్లోని 19 వేల సభ్యులతో పాటు వీరి మీద ఆధార పడిన దాదాపు 80 వేల మత్స్య కార్మికుల జీవనోపాధి మెరుగుపడుతుందన్నారు. ఇక్కడ ఉత్పత్తి అయ్యే చేపలను డిమాండ్ ఎక్కువగా ఉండే ఇతర రాష్ట్ర ప్రాంతాలకు కూడా మార్కెటింగ్ చేసి అధిక లాభాలను పొంది ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు

ఈ కార్యక్రమం లో ఆర్డీ ఓ వెంకన్న, జిల్లా మత్స్య శాఖ అధికారి రానా ప్రతాప్, డీపీవో, తహసీల్దార్ జిల్లా మత్స్య సహకార సంఘ అధ్యక్షులు, సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# వర్ధన్నపేట ప్రభుత్వ బాలికల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులతో కలిసి జాతీయ గీతాన్ని సామూహిక ఆలపించిన కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**- గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో తనిఖీ చేసిన కలెక్టర్**

**- స్టోర్ రూమ్ లో కాలం చెల్లిన వస్తువులు ఉండడంపై వార్డెన్ కు షో కాజ్ నోటీసు**

**మీ వార్త న్యూస్ 07 నవంబర్ :వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.**

జాతీయ గీతాన్ని మహాకవి శ్రీ బంకిమ్ చంద్ర ఛటర్జీ రచించి 150 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం వర్ధన్నపేట ప్రభుత్వ బాలికల ఆశ్రమ పాఠశాలలో సామూహిక గీతాలాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ముఖ్య అతిథిగా పాల్గొని , అధికారులు, విద్యార్థులతో కలిసి సామూహికంగా ఆలపించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ వందేమాతరం గేయంలోని ప్రతి పదం దేశభక్తి భావనతో నిండి, భారతదేశం ఒకటే అని గర్వంగా చెబుతుందని అన్నారు. ఈ గీతం మన దేశ ఐక్యత, సౌభ్రాతృత్వానికి ప్రతీక అని, ప్రతి విద్యార్థి ఈ భావనను మనసులో నిలుపుకోవాలని సూచించారు. అలాగే ప్రతిరోజూ పాఠశాలలో వందేమాతరం గేయాన్ని ఆలపించడం ద్వారా విద్యార్థుల్లో దేశభక్తి, క్రమశిక్షణ, ఐక్యత భావాలు మరింత బలపడతాయని కలెక్టర్ పేర్కొన్నారు. విద్యార్థులు ఈ గీతం ద్వారా దేశసేవా స్ఫూర్తిని స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. వందేమాతరం గేయం ప్రతి పౌరుడిలో దేశభక్తి భావాన్ని పెంపొందిస్తుందని, దేశ చరిత్రలో ఈ గేయం విశేష ప్రాధాన్యత కలిగి ఉందన్నారు.





**గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో తనిఖీ చేసిన కలెక్టర్**

**స్టోర్ రూమ్ లో కాలం చెల్లిన వస్తువులు ఉండడంపై వార్డెన్ కు షో కాజ్ నోటీసు**

ఈ సందర్భంగా గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో కలెక్టర్ విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరు,తరగతి గదులను, వంటశాలలను, స్టోర్ రూమ్లను తనిఖీ చేశారు. స్టోర్ రూమ్ లో కాలం చెల్లిన రవ్వ ఉండడంపై వార్డెన్ పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ షో కాజ్ నోటీసులు జారీ చేయాలని డిటీడీఓ ను ఆదేశించారు. తాజా సరుకులను అందించాలని, హాస్టల్ పరిసరాలను శుభ్రతను పాటించాలని సూచించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించడం పై ఆరా తీశారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని పేర్కొన్నారు.
ఈ సందర్భంగా విద్యార్థుల అభ్యాస సామర్థ్యాలను పరిశీలించారు. విద్యా ప్రమాణాలు మౌలిక సదుపాయాల గురించి విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు.

ఏమైనా సమస్యలు ఉంటే ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఫిర్యాదుల పెట్టెలో రాసి వేయాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. విద్యార్థులకు వేడి నీరు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అనంతరం ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు నిర్వహిస్తున్న ఆరోగ్య శిబిరాన్ని కలెక్టర్ పరిశీలించి వైద్య సిబ్బందితో, విద్యార్థులతో మాట్లాడి అందిస్తున్న సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణలో ఇటువంటి శిబిరాలు నిరంతరం నిర్వహించాల్సిన అవసరం ఉందని అధికారులు సూచించారు.

ఈ కార్యక్రమం లో జిల్లా గిరిజన సంక్షేమ అధికారి సౌజన్య, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, డిఎం హెచ్ ఓ డాక్టర్ సాంబశివరావు, ప్రధానోపాధ్యులు రామ్ దాస్ , వార్డెన్ యాకుబ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 9న జిఎంపిఎస్ జిల్లా మహాసభ ను జయప్రదం చేయండి

**- జిఎంపిఎస్ రాష్ట్ర సహా కార్యదర్శి బొల్లం అశోక్**

**నర్సంపేట నవంబర్ 7 ( మీ వార్త ప్రతినిధి ) :**

నవంబర్ 9న నర్సంపేట పట్టనం లో పద్మశాలి ఫంక్షన్ హాల్లో జరుగు గొర్రెలు,మేకల పెంపకందార్ల సంఘం వరంగల్ జిల్లా మూడో మహాసభ జయప్రదం చేయాలని తెలంగాణ గొర్రెలు మేకల పెంపకందార్ల సంఘం సహాయ కార్యదర్శి బొల్లం అశోక్ గొల్లకురుమలకు పిలుపునిచ్చారు. శుక్రవారం వరంగల్ జిల్లా నర్సంపేట మండలం మహేశ్వరం గ్రామంలో జిఎంపిఎస్ వరంగల్ జిల్లా మూడవ మహాసభల కరపత్రాలను ఆవిష్కరణ నిర్వహించారు, అనంతరం నిర్వహించిన సమావేశంలో గొర్రెలు,మేకల పెంపకందార్ల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి బొల్లం అశోక్ మాట్లాడుతూ గొల్లకురుమల సమస్యల పరిష్కరణకై ఐక్యంగా పోరాటాలు నిర్వహించాలని ఆయన అన్నారు. ఎన్నికల్లో గొల్లకురుమలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వృత్తి



రీత్యా గొల్లకురుమలు మూగజీవాల మేపుటకు వెళ్ళినప్పుడు విష పురుగుల వల్ల, వివిధ రూపాల్లో చనిపోతున్నారని, చనిపోయిన గొర్రెల కాపరుల కుటుంబానికి పదిలక్షల రూపాయలు ఎక్స్ క్రషియా ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న వెటర్నరీ పోస్టులను భర్తీ చేసి, మూగజీవాలకు ఎల్లవేళలా వైద్యం అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. గొర్రెల పెంపకం దారుల సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించాలని, ప్రతి గ్రామంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ప్రభుత్వం నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. తదితర సమస్యల పరిష్కారానికి వరంగల్ జిల్లా మూడవ మహాసభలో చర్చించి భవిష్యత్తు పోరాటాలకు సిద్ధమవుతామని వారు వివరించారు. ఈ మహాసభ జయప్రదంకై గొల్లకురుమలు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పరికి మధుకర్ , జిల్లా కమిటీ సభ్యులు బోయిని నాగరాజు ,జక్కుల మల్లేష్ , మండల నాయకులు నానబోయిన సుమన్, బూస రాజు, జున్ను సాంబరాజు, నూకల సదానందం, బోళ్ల ప్రభాకర్, జక్కుల రాజయ్య, కావటి రవి, కావటి రాకేష్ , నరేందర్ , మొగిలి, కుమారస్వామి, శ్రీను, సాంబయ్య, లింగయ్య , మల్లయ్య , కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముంత తుఫాన్ బాధిత రైతులకు ప్రభుత్వం తక్షణ సాయం అందించాలి టిడిపి

**-అత్మకూరు మండల అధ్యక్షుడు మరిగిద్దె రాజేశ్వర్ రావు**

**మీ వార్త పరకాల ప్రతినిధి**




వరంగల్ జిల్లా అత్మకూరు మండల పరిధిలో ముంత తుఫాన్ కారణంగా పలు గ్రామాల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గాలివానలు, భారీ వర్షాలతో పంటలు నాశనం కావడంతో రైతులు ఆర్థికంగా నష్టపోయారు. ఈ పరిస్థితిని పరిశీలించిన టిడిపి అత్మ కూరు టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు మరిగిద్దె రాజేశ్వర్ రావు బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .."ముంత తుఫాన్ కారణంగా రైతులు తీవ్ర నష్టాన్ని ఎదుర్కొంటున్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంలి రైతుల బాధను గుర్తించి తక్షణమే నష్టపరిహారం అందించాలి. పంటలు నాశనం అయిన రైతులకు సాయం చేయడం ప్రభుత్వ బాధ్యత" అని ఆయన అన్నారు. తుపాను వచ్చి గత 15 రోజుల నుండీ, జిల్లా, మండలం,స్థాయి అధికారులు పరమార్శించి, పంటల స్థితిగతులను గుర్తించిన దాఖలాలు లేవు అలాగే తుఫాన్ ప్రభావిత గ్రామాల్లో నివసించే ప్రజలకు తాత్కాలిక ఆశ్రయాలు, ఆహారం, త్రాగునీరు వంటి మౌలిక సదుపాయాలు అందించాలంటూ ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.లేనిచో స్థానిక తహసీల్దార్ ఆఫీసర్లను ముట్టడించే ధర్నా రాస్తారకు నిర్వహిస్తామని, రాజేశ్వర రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...

## మెదక్ జిల్లా కేంద్రంలో నవంబర్ 9న ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల సమావేశం

**నవంబర్ 7 మీ వార్త ప్రతినిధి వెల్దుర్తి**




నవంబర్ 9 నాడు జరిగే ఎమ్మార్పీఎస్ ఎమ్ఎస్పీ అన్ని అనుబంధ సంఘాల ఉమ్మడి మెదక్ జిల్లా సమావేశాన్ని విజవంతం చేయాలని ఎమ్ఎమ్మెస్ మహిళా విభాగం అధ్యక్షురాలు మాధవి పల్లెపాటి మాదిగ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా మాధవి మాట్లాడుతూ....పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జస్టిస్ భీఆర్ గవాయ్ పై జరిగిన దాడి ఖండిస్తూ నిరసనగా నవంబర్ 9 న ఉమ్మడి మెదక్ జిల్లా మెదక్ పట్టణంలో ఎమ్మార్పీఎస్ ఎమ్ఎమ్మెస్ అన్ని అనుబంధ సంఘాల సమావేశాన్ని జయప్రదం చేయాలని మెదక్ జిల్లా శివ్వంపేట మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో తెలిపారు.అలాగే నవంబర్ 17వ తేదీన దళితుల ఆత్మగౌరవ మహా ప్రదర్శనను ఛలో ఢిల్లీ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## లిస్వాతంత్ర్య స్ఫూర్తిని జ్ఞాపకం చేసిన ఘనమైన వేడుక

**- కోటపల్లి పోలీస్ స్టేషన్ లో పోలీస్ సహా ఉద్యోగులు వందేమాతరం గీతాలాపన**

**కోటపల్లి, నవంబర్ 07 (మీ వార్త)**



దేశభక్తి గేయం 'వందేమాతరం' రచనకు 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శుక్రవారం దేశవ్యాప్తంగా వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. కోటపల్లి పోలీస్ స్టేషన్‌లో పోలీస్ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని, జాతీయ గేయాన్ని సామూహికంగా ఆలపించారు.ఈ సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్ రాజేందర్ మాట్లాడుతూ... "భారత స్వాతంత్ర్య ఉద్యమానికి 'వందేమాతరం' నినాదం ప్రేరణగా నిలిచింది. ఈ గేయం దేశమంతా ఒకే స్ఫూర్తితో ముందుకు నడిచేలా చేసిందని పేర్కొన్నారు.బంకిం చంద్ర చటర్జీ 1875 నవంబర్ 7న రచించిన ఆనందమఠం నవలలో 'వందేమాతరం' గేయం చోటుచేసుకుంది. ఆ నినాదం తరువాత భారత స్వాతంత్ర్య సమరయోధులకు ప్రేరణగా మారి, స్వాతంత్ర్య పోరాటానికి నూతన ఊపునిచ్చింది.150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా దేశవ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, పోలీస్ స్టేషన్లు వంటి ప్రదేశాల్లో ఈ రోజు 'వందేమాతరం' గేయాన్ని సామూహికంగా పాడుతూ దేశభక్తి స్ఫూర్తిని స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ రాజేందర్, తోటి పోలీస్ సిబ్బంది పాల్గొని జాతీయ గేయాన్ని గంభీరంగా ఆలపించారు.

## విశిష్ట సేవలకు ఘన సన్మానం

**నిర్మల్ జిల్లా నవంబర్ 7మీ వార్త ప్రతినిధి**



శుక్రవారం ఎం.సీ.టీ కార్యాలయంలో సాహితీ, చారిత్రక రంగాలలో విశిష్ట సేవలందించిన ప్రముఖ కవి, రచయిత, చరిత్ర పరిశోధకుడు డా. తుమ్మల దేవరావ్ ని ఘనంగా సన్మానించడం జరిగింది. డా. దేవరావ్ గద్య, పద్య రంగాలలో అనేక కవితా సంకలనాలు, కథా సంపుటాలు రచించారు. అలాగే, 1000 సంవత్సరాల క్రితం నాటి శాసనాలు, నాణేలు, విగ్రహాలు, బౌద్ధ స్మారకాలను వెలుగులోకి తెచ్చి తెలంగాణ చరిత్రను విశ్వ స్థాయిలో ప్రతిష్టించారు.

**రచించిన రచనలు**

"మట్టిపాదాలు, గడ్డిపూలు, జంగిలి, నిర్మల్ జిల్లా చరిత్ర" వంటి రచనలు తెలుగు సాహిత్యానికి విశిష్ట స్థానం సంపాదించాయి. అంతేకాక అనేక జాతీయ, రాష్ట్ర స్థాయి అవార్డులు అందుకున్నారు. ఈ సందర్భంలో ఎం.సీ.టీ వ్యవస్థాపకులు డా. నాగేశ్, "డా. తుమ్మల దేవరావ్ సేవలు భవిష్యత్తు తరాలకు ప్రేరణగా నిలుస్తాయి" అని పేర్కొన్నారు.

## ఘనంగా అడెల్లి మహా పోచమ్మ పునః ప్రతిష్టాపన వేడుక.

**- పాల్గొన్న బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి దంపతులు, ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్.**



**నిర్మల్ జిల్లా నవంబర్ 7 మీ వార్త ప్రతినిధి**



నిర్మల్ జిల్లాలో ప్రసిద్ధ అడెల్లి మహా పోచమ్మ ఆలయ పునః ప్రతిష్టాపన కార్యక్రమంలో బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి దంపతులు, ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ లు పాల్గొన్నారు.
ఆలయ ప్రారంభోత్సవానికి శంకుస్థాపన చేశారు . ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు పూర్ణకుంభం తో ఎమ్మెల్యే లకు స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి, ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వచ్చిన భక్తులకు ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి అన్న ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మండల బీజేపీ నాయకులు కార్యకర్తలు భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆడెల్లి శ్రీ మహా పోచమ్మ అమ్మవారిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.




**నిర్మల్ జిల్లా నవంబర్ 7 మీ వార్త ప్రతినిధి**

ఆడెల్లి శ్రీ మహా పోచమ్మ అమ్మవారిని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, శుక్రవారం దర్శించుకున్నారు. ఆడెల్లి నూతన దేవాలయ ప్రారంభోత్సవం, పోచమ్మ అమ్మవారి విగ్రహ పునః ప్రతిష్టాపన వేడుకల సందర్భంగా కలెక్టర్ అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయానికి వచ్చిన కలెక్టర్ కు ఆలయ పండితులు, అధికారులు స్వాగతం పలికారు. నూతన ఆలయంలో కలెక్టర్ ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు అమ్మవారి ఆశీర్వచనాలు, మంగళహారతులు, తీర్థప్రసాదాలు కలెక్టర్ కు అందజేశారు. శాలువాతో సన్మానించారు.

అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, సర్వాంగ సుందరంగా నూతన ఆలయం ప్రారంభించుకొని, అమ్మవారి కొత్త విగ్రహాన్ని ప్రతిష్టించుకోవడం ఎంతో సంతోషకరమైన విషయమని అన్నారు. అమ్మవారి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని కోరారు. భక్తులందరూ భక్తిశ్రద్ధలతో అమ్మవారికి పూజలు నిర్వహించాలని చెప్పారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు.

అమ్మవారిని దర్శించుకున్న వారిలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ తహసిల్దార్ సంధ్యారాణి, ఎంపీడీవో లక్ష్మీకాంత్ రావు, ఆలయ కమిటీ చైర్మన్ భోజా గౌడ్, ఈవో భూమయ్య, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## మాజీమంత్రి హరీష్ రావును పరామర్శించిన గూడెం మధుసూదన్ రెడ్డి, గూడెం విక్రమ్ రెడ్డి

**పటాన్ చేరు నవంబర్ 07 మీ వార్తా ప్రతినిధి:**



మాజీ మంత్రి సిద్దిపేట శాసనసభ్యులు శ్రీ తన్నీరు హరీష్ రావుని సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, గూడెం విక్రమ్ రెడ్డిలు పరామర్శించారు. ఇటీవల హరీష్ రావు తండ్రి శ్రీ సత్యనారాయణ గారు పరమపదించిన విషయం అందరికీ విధితమే. శుక్రవారం హైదరాబాద్ లోని హరీష్ రావు నివాసంలో సత్యనారాయణ రావు చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. హరీష్ రావుని ఓదార్చారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు విజయ్ కుమార్, నర్ర బిక్షపతి, చంద్రశేఖర్, శ్రీధర్ చారి, పెద్ద రాజు, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బిజెపి సీనియర్ నాయకులు జివి రమణ రావు




**నిర్మల్ జిల్లా నవంబర్ 7మీ వార్త ప్రతినిధి**

జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికల బాగంగా బీజేపీ అభ్యర్థి లంక దీపక్ రెడ్డి కి మద్దతుగా అసెంబ్లీ నియోజకవర్గంలోని బోరబండ కాలనీలో ప్రచారంలో బిజెపి సీనియర్ నాయకులు జీవి రమణారావు పాల్గొన్నారు కమలం పువ్వుకు ఓటేసి బిజెపి అభ్యర్థి లంక దీపక్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు

## అన్నిదానాల్లో అన్నదానం గొప్పది - లయన్స్ క్లబ్ అధ్యక్షుడు బిఎం. నాయుడు

**మీ వార్త నవంబర్ 7 మిర్యాలగూడ ప్రతినిధి**



అన్ని దానాల్లో కెల్లా అన్నదానం చాలా గొప్పదని లయన్స్ క్లబ్ మిర్యాలగూడ అధ్యక్షుడు బిఎం. నాయుడు అన్నారు. శుక్రవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కరుముళ్ల నాగలక్ష్మి వర్ధంతి సందర్భంగా ఆమె భర్త సత్యనారాయణరెడ్డి కుమారుడు యోగేశ్వర్రెడ్డి, వరలక్ష్మీల సహకారంతో 105వ రోజు స్థానిక ఏరియా ఆసుపత్రిలో 150 మందికి పైగా రోగులకు అల్పాహారం అందించారు.

ఈ సందర్భంగా బిఎం. నాయుడు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పేదలకు అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. ఆసుపత్రిలోని రోగులకు 105 రోజుల నుంచి అల్పాహారం అందించడం జరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో కార్యదర్శి కూటాల రాంబాబు,యనగండ్ల లింగయ్య,ఏచూరి భాగ్యలక్ష్మీ మురహరి దంపతులు కోల సైదులు,క్యామ వెంకటేశం, దిద్దకుంట్ల శంకర్ రెడ్డి,కర్ర రాంరెడ్డి,మిట్టపల్లి అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 100 బిలియన్ డాలర్ల క్లబ్‌లో చేరిన ఎస్‌బీఐ




ఇటీవలి సెప్టెంబర్ త్రైమాసికంలో ఊహించిన దానికంటే ఎక్కువ లాభాలు సాధించిన ప్రభుత్వ రంగ దిగ్గజం ఎస్‌బీఐ కొత్త మైలురాయిని చేరుకుంది. బ్యాంకు తొలిసారి 100 బిలియన్ డాలర్ల మార్కెట్ క్యాపిటలైజేషన్ మార్కును దాటింది. మన కరెన్సీలో ఇది రూ. 8.86 లక్షల కోట్లకు సమానం. ఈ ఏడాది పండుగ సీజన్ సందర్భంగా రిటైల్ కొనుగోళ్లు పెరగడంతో మెరుగైన క్రెడిట్ వృద్ధి నమోదైంది. ఇదే సమయంలో సెప్టెంబర్ నాటికి రూ. 44.20 లక్షల కోట్ల అడ్వాన్సులు, రూ. 55.92 లక్షల కోట్ల డిపాజిట్లతో కలిపి రూ. 100 లక్షల కోట్ల వ్యాపార మార్కును ఎస్‌బీఐ చేరుకుంది. మార్కెట్ క్యాప్ పరంగా దేశీయంగా 228 బిలియన్ డాలర్ల(రూ. 20.21 లక్షల కోట్ల)తో అగ్రస్థానంలో ఉంది. ఆ తర్వాత హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ 170 బిలియన్ డాలర్ల(రూ. 15 లక్షల కోట్ల)తో రెండో స్థానంలో ఉన్నాయి.

# మానవ అభివృద్ధికి మతోన్మాదం ఫాసిజం ఎంతో ప్రమాదకరం

**- ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్**

**నర్సంపేట నవంబర్ 7 ( మీ వార్త ప్రతినిధి ) :**



బూర్జువా భూస్వామ్య పెట్టుబడిదారీ దోపిడీ విధానాలకు ప్రత్యామ్నాయ సమ సమాజాన్ని ఆచరణలో నిరూపించిన రష్యన్ అక్టోబర్ విప్లవం ప్రపంచ చరిత్రలో ఎంతో ఆదర్శంగా నిలిచిందని అదే స్ఫూర్తితో మతోన్మాదం యుద్ధోన్మాదం ఫాసిజంకు వ్యతిరేకంగా పోరాడాల్సిన ఆవశ్యకత ఏర్పడిందని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. ఎంసిపిఐ(యూ) నగర కమిటీ ఆధ్వర్యంలో రష్యన్ అక్టోబర్ విప్లవ 108వ వార్షికోత్సవాల సందర్భంగా సామ్రాజ్యవాద యుద్ధ మతోన్మాద పాసిజంనకు వ్యతిరేకంగా కామ్రేడ్ ఎగ్గని మల్లికార్జున్ అధ్యక్షతన వరంగల్ పార్టీ కార్యాలయంలో సమావేశం జరిగింది. ఈసందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ సామ్రాజ్యవాద దోపిడీ విధానాలకు నిరంకుషత్వ నియంతృత్వ పాలనలకు ప్రత్యామ్నాయంగా కార్మిక రాజ్యాన్ని స్థాపించి శ్రామికులకు అండగా నిలిచిన రష్యన్ విప్లవం ప్రపంచ మానవాళికి దిశా నిర్దేశం చేసిందని సమాజ అభివృద్ధిలో కీలక భూమిక పోషించే భూ పంపిణీ, కార్మిక, మహిళా హక్కులను సంపదలను అందరికీ సమానంగా దక్కేలా చేసి సమ సమాజం వైపు అడుగులు వేసి వేగుచుక్కలా నిలిచిందని అన్నారు. వివిధ ప్రాంతాలుగా విడిపోయి ఉన్న రష్యాను ఐక్యం చేసి శాంతిని నెలకొల్పి సోషలిస్టు రష్యాగా ఏర్పడి ఆదర్శంగా నిలిచిందని అదే స్ఫూర్తితో ప్రపంచంలో పెరిగిపోతున్న యుద్ధోన్మాదానికి సామ్రాజ్యవాద నియతృత్వానికి మతోన్మాద దోపిడీ పద్ధతులకు వ్యతిరేకంగా శ్రామికులంతా ఐక్యంగా ఎర్ర జెండా పట్టుకుని పోరాడాల్సిన ఆవశ్యకత ఏర్పడిందన్నారు. దేశంలోని పెట్టుబడుదారి మతోన్మాద దోపిడీ పాలకులకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు సామాజిక శక్తులు ఐక్యంగా నిలబడి ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని ఏర్పరిచే విధంగా కృషి జరగాలని ఎం సి పి ఐ (యు) ప్రయత్నిస్తున్నదని ఈక్రమం దారులు చీలి ఉన్న కమ్యూనిస్టులను ఒక్కటి చేసేందుకు దేశంలోని కొన్ని కమ్యూనిస్టు పార్టీలతో చర్చలు జరుపుతున్నదని అన్నారు. వర్గ సామాజిక జమిలి పోరాటాలను ఉధృతం చేసేందుకు కార్యాచరణ రూపొందించిందని అన్నారు. అందులో భాగంగానే ఈనెల ఏడు నుంచి 17 వరకు అక్టోబర్ విప్లవ వార్షికోత్సవాల సందర్భంగా సామ్రాజ్యవాద యుద్ధ మతోన్మాద దోపిడీ విధానాలను నిరసిస్తూ సభలు సమావేశాలు జరుపుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ నగర కార్యదర్శి మాలోత్ సాగర్ జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్ యూపీఎస్ఎం రాష్ట్ర కార్యదర్శి కన్నం వెంకన్న రాష్ట్ర కమిటీ సభ్యులు కుటుంబ బాబురావు ఏరియా కార్యదర్శులు గణిపాక ఓదేలు మహమ్మద్ మెహబూబ్ పాషా పరిమళ గోవర్ధన్ రాజు నగర నాయకులు మాలి ప్రభాకర్ మాలోత్ ప్రత్యూష తాటికాయల రత్నం సింగారపు దాస్ పోలేపాక రవీందర్ కలకోటి శ్యామ్ సునీత దామెర రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు మరింత వేగవంతంగా సాగాలి

**- ఇండ్ల నిర్మాణాలు ఇంకా ప్రారంభించని చోట్ల ఎందుకు ప్రారంభం కాలేదో ఆ వివరాలను వారం రోజుల్లో అధికారులు అందజేయాలి**

**- హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**మీ వార్త న్యూస్ 07నవంబర్:**
**వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.**



హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతిపై గృహ నిర్మాణ, డీఆర్డీఏ, మెప్మా, ఎంపీడీవోలతో కలెక్టర్ సమీక్షఎంపీడీవోలతో కలెక్టర్ సమీక్షా సమావేశం హనుమకొండ: జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతి మరింత వేగవంతంగా సాగే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులను ఆదేశించారు.

శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతిపై గృహ నిర్మాణ, డీఆర్డీఓ, మెప్మా, ఎంపీడీవోలతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని మండలాలు, మున్సిపల్ పరిధిలో లబ్ధిదారులకు మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతి, ఇంకా ఇండ్ల నిర్మాణం మొదలు పెట్టని లబ్ధిదారుల సంఖ్య, తదితర అంశాలను జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను అడిగి తెలుసుకున్నారు.

ఈ సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ జిల్లాలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు వారం రోజుల్లోగా ప్రారంభించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. 295 స్లాబ్ లెవెల్ వచ్చిన ఇండ్లు పది రోజుల్లో లబ్ధిదారులు పూర్తి చేసుకునే విధంగా అధికారులు కృషి చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలైన ఎంజిఎన్ఆర్ఇజిఎస్, ఎస్ బి ఎం కింద ఇందిరమ్మ లబ్ధిదారులను ఆ పథకాలకు అనుసంధానం చేయాలన్నారు. ఇంకా లబ్ధిదారులు ఎవరైనా మిగిలి ఉన్నట్లయితే వారిని త్వరగా గుర్తించి ఇండ్లు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. మున్సిపల్ ప్రాంతాలకు సంబంధించి తక్కువ ఇంటి స్థలం ఉన్న లబ్ధిదారులను గుర్తించి వారికి కూడా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలన్నారు. మున్సిపల్ పరిధిలో లబ్ధిదారులకు రూ.లక్ష లోపు రుణాలను అందించి త్వరగా ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించే విధంగా అధికారులు తోడ్పాటును అందించాలన్నారు. 2బీహెచ్ కె ఇండ్ల కు లబ్ధిదారుల ఎంపికను వారం రోజుల్లో గుర్తించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. పైలట్ గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతిని అధికారులు ప్రతిరోజు పర్యవేక్షించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు లబ్ధిదారులు త్వరగా పూర్తిచేసునేవిధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.

ఈ సందర్భంగా డీఆర్డీవో మేన శ్రీను, గృహ నిర్మాణ శాఖ పీడీ హరికృష్ణ, మెప్మా పీడీ జోనా, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కాజీపేట డివిజన్ డిప్యూటీ కమిషనర్ రవీందర్, పరకాల మున్సిపల్ కమిషనర్ సుష్మ, హౌసింగ్ డిఈలు రవీందర్, సిద్ధార్థ నాయక్, ఎంపీడీవోలు, ఏఈలు, తదితరులు పాల్గొన్నారు.

# రెడ్డి వనభోజన మహోత్సవానికి సర్వం సిద్ధం

**- కుకట్ పల్లిలో ఏటీఆర్ రెడ్డి సంఘం కార్తీక వనభోజనాలు**

**- నవంబరు 15న కేపీహెచ్‌బీలో ఘనంగా నిర్వహణకు ఏర్పాట్లు**

**కుకట్‌పల్లి, నవంబర్ 7 మీ (వార్త)'**



రెడ్డి అనేది కేవలం ఇంటిపేరు కాదు... అదొక గొప్ప బ్రాండ్' అనే మహత్తర నినాదంతో ఆంధ్ర, తెలంగాణ, రాయలసీమ రెడ్డి సంగం (ఏటీఆర్ రెడ్డి సంగం) సంయుక్త ఆధ్వర్యంలో కార్తిక మాస వనభోజన మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. మూడు ప్రాంతాల రెడ్డి సమాజ బంధువుల మధ్య బంధాలను, ఐక్యతను పెంపొందించే లక్ష్యంతో ఈ మహోత్సవాన్ని కుకట్‌పల్లిలో నిర్వహించనున్నారు. దీనిలో భాగంగా గురువారం గోడ పత్రికను (వాల్ పోస్టర్) ను రెడ్డి సంఘ ప్రముఖులు, కుల పెద్దలు కే హెచ్ పి కాలనీలోని రమ్య గ్రౌండ్ వద్ద గల రెడ్డి సంఘం కార్యాలయంలో విడుదల చేశారు. ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమం 2025, నవంబరు 15వ తేదీ శనివారం రోజున ఉదయం 10:00 గంటల నుంచి జరగనుంది. కుకట్‌పల్లిలోని కేపీహెచ్‌బీ కాలనీలో ఉన్న కేపీహెచ్‌బీ ఫంక్షన్ హాల్, రోడ్డు నం. 1 అండ్ 2 ఈ ఆత్మీయ కలయికకు వేదిక కానుంది.

**ఐక్యత చాటేలా**

ఆంధ్ర, తెలంగాణ, రాయలసీమ ప్రాంతాల నుంచి రెడ్డి సంఘం నేతలు, ప్రముఖులు, వందలాది మంది కుటుంబ సభ్యులు ఈ వేడుకకు హాజరుకానున్నారు. కార్తిక మాసంలో పవిత్రమైన వనభోజన కార్యక్రమాన్ని నిర్వహించడం ద్వారా సాంస్కృతిక, సామాజిక విలువలను భావితరాలకు అందించాలని నిర్వాహకులు ఆకాంక్షిస్తున్నారు. రెడ్డి సమాజం యొక్క పూర్వ వైభవాన్ని, ఐక్యతా శక్తిని చాటిచెప్పేందుకు ఈ వేదిక ఉపయోగపడుతుందని ఏటీఆర్ రెడ్డి సంగం (కుకట్‌పల్లి, హైదరాబాద్) ప్రతినిధులు తెలిపారు.

**సాంస్కృతిక శోభ**

వనభోజన మహోత్సవంలో పాల్గొనే అతిథులను అలరించేందుకు, సమాజంలోని ప్రతిభావంతులను ప్రోత్సహించేందుకు గాను, ప్రత్యేకంగా సాంస్కృతిక కార్యక్రమాలను (కల్చరల్ యాక్టివిటీస్) ఏర్పాటు చేస్తున్నారు. ఈ కార్యక్రమాలు ఉదయం నుంచి ఆహూతులను ఉల్లాసపరుస్తాయని నిర్వాహక కమిటీ సభ్యులు తెలియజేశారు.

ఈ వనభోజన మహోత్సవానికి రెడ్డి బంధువులంతా కుటుంబ సమేతంగా వచ్చి, ఈ ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆంధ్ర ,తెలంగాణ, రాయలసీమ రెడ్డి సంగం కుకట్‌పల్లి, హైదరాబాద్ వారు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పాల్గొనే వారికి వేదిక స్థలాన్ని సులభంగా తెలుసుకునేందుకు వీలుగా క్యూఆర్ కోడ్ స్కానింగ్ సౌకర్యాన్ని కూడా అందుబాటులో ఉంచారు.

## బంకించంద్ర ఛటర్జీకి దుండిగల్ మున్సిపల్ కార్యాలయంలో ఘన నివాళులు.

**- జాతీయ గేయ రచనకు 150 సంవత్సరాలు.**

**- దుండిగల్ మున్సిపల్ సిబ్బంది సామూహికంగా వందేమాతరం ఆలపన.**

**- దేశభక్తి స్ఫూర్తిని మళ్లీ జ్ఞాపకం చేసిన కార్యక్రమం.**



**దుండిగల్ నవంబర్ 07 మీ వార్త:**

జాతీయ గేయం 'వందేమాతరం' రచనకు 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా దుండిగల్ మున్సిపాలిటీలో శుక్రవారం ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. 1875లో బంకించంద్ర ఛటర్జీ రచించిన ఈ గేయం భారత స్వాతంత్ర్యోద్యమంలో అహింసాయుత పోరాటానికి బలమైన రణనినాదంగా నిలిచింది. దేశవ్యాప్తంగా ఈ గీతానికి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకొని, దుండిగల్ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ మేనేజర్ బి. లక్ష్మయ్య ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, వార్డ్ ఆఫీసర్లు అందరూ కలిసి 'వందేమాతరం' గీతాన్ని భక్తిశ్రద్ధలతో ఆలపించారు. ఆ గేయం ద్వారా జాతీయ ఏకత, దేశభక్తి స్ఫూర్తిని స్మరించుకున్నారు. అధికారులు మాట్లాడుతూ, వందేమాతరం' గేయం స్వాతంత్ర్య సమరయోధులకు అపార స్ఫూర్తినిచ్చింది. ఆ గీతంలోని తాత్పర్యం మన సమాజంలో దేశభక్తి, త్యాగం, ఐక్యతను నింపింది అని పేర్కొన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత భారత రాజ్యాంగ సభ ఈ గేయాన్ని జాతీయ గేయంగా ప్రకటించడం ద్వారా దానికి చారిత్రక గౌరవాన్ని కల్పించిందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ బి. లక్ష్మయ్య, వార్డు ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యావపూర్ గ్రామంలో ఆస్తి తగాదా.

- ఇంట్లోకి అక్రమంగా చొరబడి సామాన్లు తీసుకెళ్లిన ఆడపడుచుల వారి భర్తలు.
- పోలీసులకుఫిర్యాదు చేసిన కవిత - కేసు నమోదు.బి

నవంబర్ 7 మీ వార్త ప్రతినిధి వెల్దుర్తి



మెదక్ జిల్లా యావపూర్ గ్రామంలో ఆస్తి తగాదాలపై ఉద్రిక్తత చోటుచేసుకుంది. స్థానిక మహిళ శేరి కవిత మీడియాతో మాట్లాడుతూ, తన భర్త కీర్తిశేషులు మహిపాల్ రెడ్డి మరణానంతరం తన భర్త ఆడపడుచులు మరియు వారి భర్తలు తమ ఇంటిపై అక్రమ హక్కు సాధించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. కవిత తెలిపిన వివరాల ప్రకారం దాదాపు 20 సంవత్సరాల క్రితం మహిపాల్ రెడ్డిని వివాహం చేసుకున్నానని, వైష్ణవి (19), వరుణ్ రెడ్డి (18) అనే ఇద్దరు పిల్లలు ఉన్నారని తెలిపారు. పెళ్లి సందర్భంగా కట్న కానుకలలో భాగంగా ఎకరా1. 20 గుంటల భూమి రాసి ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. తరువాత కాలంలో మహిపాల్ రెడ్డి చెడు వ్యసనాలకు బానిసై కుటుంబంలో విభేదాలు తలెత్తడంతో తాను తన తల్లి ఇంట్లో నివసిస్తున్నానని ఆమె వివరించారు. భర్త మరణం తరువాత ఆయన ఆడపడుచులు ఆస్తిని తమ పేరుతో అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకుని, ఆ భూమిని మళ్లీ ఇతరులకు విక్రయించారని తెలిపారు. ఇటీవల గ్రామస్తులు మధ్యవర్తిత్వం చేయగా కూడా వారు వినిపించుకోలేదని, శుక్రవారం మధ్యాహ్నం 12 గంటలకు తమ భర్తలతో కలిసి ఇంట్లోకి అక్రమంగా చొరబడి వస్తువులను తీసుకెళ్లారని కవిత తెలిపారు. దీనిపై తూప్రాన్ పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు అక్కడికి చేరుకుని ఇరువురి మధ్య తగాదాను సద్దుమణిగించారు. బాధితురాలు కవిత పోలీస్ స్టేషన్‌లో అధికారిక ఫిర్యాదు చేసిందని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం. ఇక ఈ ఘటనపై అడ్వకేట్ జయం మాట్లాడుతూ ,

"ఆస్తి వివాదం కోర్టులో ఉండగానే ఇంట్లోకి అక్రమంగా చొరబడడం చట్టవిరుద్ధం అని అన్నారు. తక్షణమే పోలీసులు కేసు నమోదు చేసి న్యాయం చేయాలి" అని మీడియాతో తెలిపారు.

# కలెక్టరేట్ లో ఘనంగా సామూహిక వందేమాతరం గేయాలాపన వేడుక.

పాల్గొన్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, అధికారులు.

నిర్మల్ జిల్లా నవంబర్ 7 మీ వార్త ప్రతినిధి





శుక్రవారం ఉదయం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జాతీయ గేయం వందేమాతరం రచించి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, సామూహిక వందేమాతరం ఆలాపన కార్యక్రమం నిర్వహించారు. మొదటగా కలెక్టర్, అధికారులు వందేమాతరం గేయాన్ని ఆలపించారు.

అనంతరం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, భారత స్వాతంత్ర సంగ్రామంలో వందేమాతరం గేయం ఎంతోమంది సమరయోధుల్లో స్వాతంత్ర్య ఉద్యమ కాంక్షను రగిలించడంలో కీలక భూమిక పోషించిందని అన్నారు. బంకించంద్ర చటర్జీ, 1875 నవంబర్ 07 న జాతీయ గేయం 'వందేమాతరం' రచించడం జరిగిందని వివరించారు. జాతీయ గేయం, జాతీయ గీతం భారతదేశ సమైక్యత, దేశభక్తిని పెంపొందించడంలో నేటికీ కీలక భూమిక పోషిస్తున్నాయని వివరించారు. ఈరోజు వందేమాతరం ఆలాపన కార్యక్రమం దేశవ్యాప్తంగా నిర్వహించడం ఎంతో గర్వించదగ్గ విషయమని చెప్పారు. ప్రజలంతా దేశభక్తి, దేశంపై గౌరవం కలిగి ఉండాలని అన్నారు. జాతీయ గేయం స్పూర్తితో అధికారులంతా ఉన్నత భావాలను కలిగియుండి, దేశాభివృద్ధిలో నిరంతరం తోడ్పాటును అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమాల ద్వారా వందేమాతరం చారిత్రాత్మక ప్రాముఖ్యతపై అందరికీ అవగాహన కలుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారందరికీ కలెక్టర్ శు భాకాంక్షలు తెలియజేశారు.

వందేమాతరం గేయ ఆలాపన కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రైతులను ఇబ్బంది పెడుతున్న రైస్ మిల్లర్ లు

- తడిచి రంగు మారిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి
- బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్




మీ వార్త నవంబరు 07 మిర్యాలగూడ ప్రతినిధి

మిర్యాలగూడ పట్టణంలోని బీసీ భవన్ లో బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ మాట్లాడుతూ రాష్ట్రంలో మొన్న వచ్చిన తుఫాన్ వలన వేల ఎకరాలలో కోతకు వచ్చిన పంట తడిసి ముద్దైన సంగతి ప్రభుత్వానికి తెలిసినప్పటికీ రైతులంటే ఈ ప్రజా ప్రతినిధులకు ఎందుకంత చులకన రైతులను రైస్ మిల్లర్ లు ఇబ్బందులకు గురిచేస్తున్న పట్టించుకోరా అని అన్నారు. అప్పులు చేసి పంటలు వేసి తీరా కోతకు వచ్చే సమయంలో తుఫాను ప్రభావంతో తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా నష్టపోయింది రైతులే కోతకు వచ్చిన పంట నేల రాలి నీటి పాలు అయిన సందర్భం లో రైతులు తీవ్ర ఆందోళనకు గురయ్యారని ఈ వర్ష ప్రభావంతో రైతులకు తీరని నష్టం జరిగిందని వరి ధాన్యం నేలకొరిగిన ధాన్యం కోల్పోవడం మిషిన్స్ కోయ లేని స్థితిలో వరి ధాన్యం నేల రాలిపోవడం వలన రైతన్న తీవ్ర మనోవేదన లో ఉన్నటువంటి సందర్భంలో అంతో ఇంతో కోసిన వరి ధాన్యం రంగు మారింది అనే సాకుతో రైతుల ధాన్యం మిల్లర్లు కొనుగోలు చేయకపోవడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని అన్నారు.అండగా ఉండవలసిన ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు నేటికీ రైతుల రంగు మారిన ధాన్యం గురించి పట్టించుకోకుండా ఉండడం బాధాకరం తుఫాను ప్రభావంతో నష్టపోవడమే కాక ఇప్పుడు రైస్ మిల్లర్ ల పేరిట రైతులు అయోమయం అయ్యే సందర్భం లో ఉన్నారు రంగు మారిన ధాన్యాన్ని కొనుగోలు చేయకపోతే మాత్రం పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని ఆయన హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో మురళి యాదవ్,పూన్న రాములు, ఈశ్వరాచారి,వెంకట్ తదితరులు పాల్గొన్నారు

## తూప్రాన్ ఆయుర్వేద ఆసుపత్రి లో వందే మాతరం 150 ఏళ్ల వేడుకలు.

నవంబర్ 7 మీ వార్త ప్రతినిధి వెల్దుర్తి




తూప్రాన్ ఆయుర్వేద ఆసుపత్రి లో వందే మాతరం 150 ఏళ్ల వేడుకలు ఘనంగా నిర్వహించారు. శు క్రవారం ఉదయం ఆసుపత్రి ఆవరణలో భారత మాత చిత్ర పటానికి పూల మాలలు వేసి 150 వసంతాల వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయుర్వేద ఆసుపత్రి సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సచిన్ చంద్ర మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాట స్పూర్తి గీతం, ఉద్యమానికి మనో బలం తెచ్చిన శబ్ద తరంగం అని అన్నారు. వందే మాతరం గీతానికి 150 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జాతీయ జండాను చేత పట్టుకొని రెపరెప లాడించి వందేమాతర గీతాన్ని స్వర పరిచి ఆలపించారు అని తెలిపారు. బంకించంద్ర ఛటర్జీ రచించిన సంస్కృత గీతం వందేమాతరం, అహింసాయుత భారత స్వాతంత్ర్య ఉద్యమంలో రణన్నినాదంగా ఉపయోగపడింది అని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఈ గేయాన్ని జాతీయగేయంగా భారత ప్రభుత్వం స్వీకరించిందన్నారు. ఆయన 1875 నవంబరు 7న వ్రాయబడిందన్నారు. ఆయన బెంగాలీ నవల ఆనందమఠ్ లో భాగంగా 1882లో మొదటిసారి ప్రచురించబడిందిఅని అన్నారు. తూప్రాన్ లోని ఆయుర్వేద ఆసుపత్రి సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సచిన్ చంద్ర ఆధ్వర్యంలో భారత మాత చిత్ర పటానికి పూల మాలవేసి వందే మాతరం గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో ఆయుర్వేద ఆసుపత్రి వైద్యులు డాక్టర్ సచిన్ చంద్ర తోపాటు డాక్టర్ ప్రవీణ్ కుమార్, ఫార్మసిస్ట్ సౌజన్య, సిబ్బంది వెంకట రమణ, సుష్మా, పి.హెచ్.సి ఎఎన్ ఎం శ్యామల, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు విశ్వవిద్యాలయ విద్యార్థి మృతి

## - రిజిస్ట్రార్‌పై చర్యలు తీసుకోవాలంటూ టిఆర్ఎస్వీ ఆందోళన.

- ప్రొఫెసర్ కోట్ల హనుమంతరావును వెంటనే పదవి నుండి తొలగించాలంటూ డిమాండ్.
- పరుశురాం కుటుంబానికి ప్రభుత్వ సహాయం కల్పించాలని విజ్ఞప్తి.
- యూనివర్సిటీ పరిపాలన భవనం ఎదుట టిఆర్ఎస్వీ ఆధ్వర్యంలో ధర్నా.

బాచుపల్లి నవంబర్ 07 మీ వార్త:



తెలుగు విశ్వవిద్యాలయంలో జరిగిన విద్యార్థి ఆత్మహత్య ఘటనపై టిఆర్ఎస్వీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని సాయి నగర్‌లో ఉన్న సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం పరిపాలన భవనం ముందు శుక్రవారం టిఆర్ఎస్వీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి శీను నాయక్ మాట్లాడుతూ, విశ్వవిద్యాలయంలో దళిత, గిరిజన, బహుజన విద్యార్థులపై అన్యాయం జరుగుతోంది. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కోట్ల హనుమంతరావు నిర్లక్ష్యమే విద్యార్థి పరుశురాం ఆత్మహత్యకు కారణం అని అన్నారు. అతన్ని తక్షణమే రిజిస్ట్రార్ పదవి నుండి తొలగించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే, పరుశురాం కుటుంబానికి ప్రభుత్వం తక్షణ ఆర్థిక సహాయం అందించి, కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థి నాయకులు, టిఆర్ఎస్వీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఊరూరా వాడ వాడనా వందేమాతరం గీతాలాపన





మీ వార్త నవంబరు 07 మాడుగుల పల్లి ప్రతినిధి

భారతదేశ స్వతంత్ర సంగ్రామంలో దేశ ప్రజలందరినీ చైతన్యవంతులను చేసి ఏక తాటి పైకి తీసుకొని వచ్చిన వందే మాతరం గీతం ఆలపించబడి 150 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకొని శుక్రవారం మండలంలోని ఊరూరా వాడవాడలో ప్రజలు వందేమాతరం గీతం ఆలపించారు.మండలంలోని చెరువు పల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో వందేమాతరం గీతాలపన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్లు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మారణాయుధాలతో దాడి చేసిన నిందితులను రిమాండ్ కు తరలించిన సీఐ నాగార్జున

మీ వార్త నవంబరు 7 కల్వకుర్తి ప్రతినిధి



నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలం సంజాపూర్ గ్రామంలో ముగ్గురిపై ఆరుగురు వ్యక్తులు మారణాయుధాలతో దాడి ఘటనలో వివాహేతర సంబంధమే కారణం అంటున్న సీఐ నాగార్జున మాట్లాడుతూ, సంజాపూర్ లో ముగ్గురు వ్యక్తులపై ఆరుగురు వ్యక్తులు పదునైన మారణాయుధాలతో దాడి చేసి హత్యలకు యత్నించిన ఘటనలో వెల్దండ మండలం చెరుకూరు గ్రామానికి చెందిన దొడ్ల శివ గ్రామం దొడ్ల ప్రశాంత్. వెల్దండ మండలానికి చెందిన గంగపురి రామకృష్ణ. సుభాష్. గుడ్ల నరేష్ అను ఐదుగురుని పట్టుకోవడం జరిగిందని వారిని రిమాండ్ కు పంపించడం జరిగిందని గుండ్లపల్లి వెంకటేష్ అనే అతను పరారీలో ఉన్నాడని త్వరలో అతన్ని కూడా పట్టుకోవడం జరుగుతుందని పట్టుకున్న వారి నుండి రెండు బైకులు ఐదు సెల్ ఫోన్లు హత్య చేయడానికి ఉపయోగించిన కర్రలు గొడ్డలి పార ను సీజ్ చేయడం జరిగిందని సీఐ నాగార్జున తెలియజేశారు.

## మిర్యాలగూడ డివిజన్ లో ఘనంగా వందేమాతరం గీతాలాపన

మీ వార్త నవంబర్ 7 మిర్యాలగూడ ప్రతినిధి




వందేమాతరం గీతం రచించి శుక్రవారం నాటికి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వందేమాతరం గీతాలాపన మిర్యాలగూడ డివిజన్ లో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో, కళాశాలల్లో అంగన్వాడి కేంద్రాల్లో ప్రభుత్వ కార్యాలయాల్లో స్వచ్ఛంద సంస్థల కార్యాలయాల్లో వందేమాతరం గీతాలాపన చేశారు. సబ్ కలెక్టర్ కార్యాలయంలో డీఏవో శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో గీతాలాపన చేశారు.

ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది,అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పేట్ బషీరాబాద్ పోలీస్ పరిధి దండమూడి ఎన్ క్లేవ్ లో వ్యక్తి ఆత్మహత్య

మీ వార్త / కుత్బుల్లాపూర్



పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధి దండమూడి ఎన్ క్లేవ్ లో శుక్రవారం విషాదం చోటు చేసుకుంది. ఆంధ్రాకు చెందిన సత్యనారాయణ, వీరమని దంపతుల కొడుకు పడాలి శివ కుమార్ (31) తో కొన్ని సంవత్సరాల కింద బ్రతుకు తెరువు కోసం వచ్చారు. మృతుడి తండ్రి ఆటో డ్రైవర్ గా, తల్లి కూరగాయల వ్యాపారం చేసుకుంటూ పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దండుమూడి విహెచ్ఎ అపార్ట్మెంట్లో ప్లాట్ నం:205 లో జీవనం సాగిస్తున్నారు. రోజులాగా తల్లిదండ్రులు ఇద్దరు పైప్ లైన్ రోడ్ లో ఉన్న తమ కూరగాయల దుకాణానికి ఉదయం 7 గంటలకు వెళ్లి తిరిగి వచ్చి చూసేసరికి ఇంట్లో ఉన్న సీలింగ్ ఫ్యాన్ కు బెడ్ షీట్ తో ఉరి వేసుకొని చనిపోయిన తన కొడుకును చూసి కన్నీరు మున్నీరయ్యారు. తల్లిదండ్రులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పేట్ బషీరాబాద్ పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీకి తరలించారు. పడాల శివకుమార్ (31) మద్యానికి బానిస సై మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నట్లు తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పేట్ బషీరాబాద్ సీఐ తెలిపారు.

## వందే మాతరం గేయం రచించి 150 సంవత్సరాలు పూర్తి సంబరాలు

- 150 ఆకారం లో ఆదర్శ పాఠశాల విద్యార్థులు

మీ వార్త నవంబరు 07 త్రిపురారం ప్రతినిధి



వందేమాతర గేయం రచించి 150 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా శుక్రవారం త్రిపురారం మండలంలోని కంపసాగర్ ఆదర్శ పాఠశాలలో విద్యార్థులు వందేమాతరం గీతాన్ని ఆలపించారు. అనంతరం 150 ఆకారం లో మానవహారం గా కూర్చున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ మల్లికంటి వెంకటేశ్వర్లు వందేమాతరం గేయ రచయిత అయిన బంకించంద్ర చటర్జీ గురించి మరియు ఆ గేయం యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థిని అదృశ్యం

**జవహర్ నగర్,మీ వార్త నవంబర్ 7:**


శృతిక(ఫైల్)

ఇంటి నుంచి పాఠశాలకు వెళ్ళిన ఓ విద్యార్థిని అదృశ్యమైంది. ఈ సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధి నోబుల్ స్కూల్ సమీపంలో చోటుచేసుకుంది. ఎస్ హెచ్ వో సైదయ్య తెలిపిన కథనం ప్రకారం... జవహర్ నగర్ కార్పొరేషన్ బాలాజీనగర్ సంతోష్ నగర్ కాలనీలో తరిగొప్పుల కనకయ్య, భార్య లక్ష్మి, కూతురు శృతికతో కలిసి నివసిస్తున్నారు. శృతిక(12) నోబుల్ స్కూల్ లో 7వ తరగతి చదువుతుంది. ఈ నెల 7న ఉదయం శృతిక పాఠశాలకు బయలుదేరింది. సాయంత్రం అయిన శృతిక ఇంటికి రాకపోవడంతో తల్లిదండ్రులు ఆందోళనకు లోనయ్యారు. ఆమె ఆచూకి కోసం చుట్టుప్రక్కల, బంధువుల వద్ద వెతికిన సమాచారం లభించలేదు. ఈ మేరకు కుటుంబసభ్యులు జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి ..



**మీ వార్త పరకాల ప్రతినిధి**

ఊరుగొండలోని ఆర్.కే.కన్వెన్షన్లో జరుగుతున్న పులుకుర్తి గ్రామ వాస్తవ్యులు పెంచాల శాంత రవి పటేల్ దంపతుల కుమార్తె రమ్య పటేల్ కృష్ణకాంత్ పటేల్ వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులకు చల్లా కానుకను అందచేసి ఆశీర్వదించారు. ముస్త్యాలపల్లిలి గ్రామంలో జరుగుతున్న బండారి సునీత కీ.శే.వెంకటేశ్వర్లు దంపతుల కుమార్తె అఖిల నగేష్ల వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి చల్లా కానుకను అందచేశారు.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వందేమాతరం 150వ సంస్మరణ వేడుకలు.

**బాలానగర్ నవంబర్ 07 మీ వార్త:**




వందేమాతరం గేయం 150 వ సంస్మరణ సందర్భంగా బాలానగర్ పోలీస్ స్టేషన్లో శుక్రవారం ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ నర్సింహా రాజు నేతృత్వంలో పోలీస్ సిబ్బంది 'వందేమాతరం గేయాన్ని సామూహికంగా ఆలపించారు. అనంతరం గేయ రచయిత బంకించంద్ర ఛటర్జీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు సరితా రెడ్డి, హాజీ మియా, వినోద్ కుమార్తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.సీఐ నర్సింహా రాజు మాట్లాడుతూ, 2025 తో వందేమాతరం గేయానికి 150 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా దేశవ్యాప్తంగా సంస్మరణ కార్యక్రమాలు జరుగుతున్నాయి. స్వాతంత్ర్యోద్యమానికి స్ఫూర్తినిచ్చిన ఈ గేయం నేటికీ దేశ ఐక్యతకు ప్రతీకగా నిలుస్తోంది అని తెలిపారు. అలాగే, 1875 నవంబర్ 7న అక్షయ నవమి శుభదినాన బంకించంద్ర ఛటర్జీ ఈ గేయాన్ని రచించారని, మాతృభూమిని బలానికి, శ్రేయస్సుకు, దైవత్వానికి ప్రతిరూపంగా కీర్తించిన ఈ గేయం భారతీయుల ఆత్మగౌరవానికి శాశ్వత చిహ్నంగా నిలిచిందని నర్సింహా రాజు పేర్కొన్నారు.

## 'గిల్ కోసం బలి.. సంజూను కాదని జితేశ్ శర్మను అందుకే ఆడిస్తున్నారు'




ఆసియా కప్-2025 సందర్భంగా భారత టీ20 జట్టులోకి శుబ్‌మన్ గిల్ తిరిగి వచ్చిన నాటి నుంచి సంజూ శాంసన్ చిక్కుల్లో పడ్డాడు. గిల్ గైర్హాజరీలో దాదాపు ఏడాది పాటు ఓపెనర్‌గా అదరగొట్టిన ఈ కేరళ బ్యాటర్‌కు ఇప్పుడు తుదిజట్టులో చోటే కరువయ్యే పరిస్థితి నెలకొంది. ఒకవేళ ప్లేయింగ్ ఎలెవన్‌కు ఎంపికైనా.. ఏ స్థానంలో బ్యాటింగ్‌కు రావాలో ఆఖరి నిమిషం వరకు తనకే తెలియని దుస్థితి. ఆస్ట్రేలియా తాజా పర్యటన లో ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా తొలి టీ20 వర్షార్పణం కాగా.. రెండో టీ20లో సంజూ ను వన్‌డౌన్‌లో ఆడించారు. అయితే, ఈ స్థానంలో సంజూ దారుణంగా విఫలమయ్యాడు. కేవలం రెండు పరుగులే చేసి నాథన్ ఎల్లిస్ బౌలింగ్‌లో బౌల్డ్ అయ్యాడు. ఈ క్రమంలో మూడో టీ20 నుంచి సంజూను తప్పించిన యాజమాన్యం అతడి స్థానంలో మరో వికెట్ కీపర్ బ్యాటర్ జితేశ్ శర్మకు చోటు కల్పించింది. ఏడో స్థానంలో వచ్చిన జితేశ్ 13 బంతుల్లో 22 పరుగులతో అజేయంగా నిలిచాడు. ఇక నాలుగో టీ20లో మాత్రం కేవలం మూడే పరుగులు చేసి నిష్క్రమించాడు. ఇదిలా ఉంటే.. ఆసీస్‌తో నాలుగో టీ20లో టీమిండియా మేనేజ్‌మెంట్ మరో ప్రయోగం చేసింది. ఆల్‌రౌండర్ శివం దూబేను మూడో స్థానంలో పంపింది. ఈ పరిణామాల నేపథ్యంలో భారత మాజీ క్రికెటర్ మొహమ్మద్ కైఫ్.. గిల్, సంజూ, జితేశ్‌లతో పాటు యశస్వి జైస్వాల్‌ను ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశాడు. "ఒకవేళ సంజూ శాంసన్ తుదిజట్టులో ఉంటే బ్యాటింగ్ ఆర్డర్‌లో ఎలాంటి కన్ఫ్యూజన్ ఉండదు. అయితే, వైస్ కెప్టెన్ హోదాలో శుబ్‌మన్ గిల్ అన్ని మ్యాచ్‌లు ఆడటం ఖాయం. అందుకే సంజూను పక్కనపెట్టారు. ఇక ఐదు లేదంటే ఆరో స్థానంలో ఫినిషర్‌గా.. సంజూ కంటే జితేశ్ మెరుగు అని భావించి అతడి వైపు మేనేజ్‌మెంట్ మొగ్గు చూపుతోంది. గిల్ కాబోయే కెప్టెన్ కాబట్టి సంజూకు ఇక స్థానం దక్కకపోవచ్చు. ఏదేమైనా సంజూ రికార్డు అద్భుతంగా ఉంది. 150కి పైగా స్ట్రైక్‌రేటుతో అతడు పరుగులు రాబట్టాడు. కానీ ఇప్పుడు ఏ స్థానంలో ఎవరు బెటర్ అన్న అంశం ఆధారంగానే జట్టును ఎంపిక చేస్తున్నారు కాబట్టి సంజూకు అవకాశం దక్కడం లేదు. గిల్ టీ20లలో మరీ అంత తీసిపారేసే బ్యాటరేమీ కాదు. ఐపీఎల్‌లో గుజరాత్ టైటాన్స్ ఓపెనర్‌గా మెరుగ్గా ఆడుతున్నాడు. కానీ అంతర్జాతీ య ఫార్మాట్లోనే విఫలమవుతున్నాడు. భారీ ఇన్నింగ్స్ ఆడితే తప్ప అతడిపై విమర్శలు ఆగవు.

సంజూతో పాటు జైసూ జట్టులోకి!

అప్పుడే సంజూ, యశస్వి జైస్వాల్ గురించి ఎవరూ మాట్లాడరు. సౌతాఫ్రికాతో స్వదేశంలో టీ20 సిరీస్‌లో గిల్‌కు విశ్రాంతినిచ్చే అవకాశం ఉంది. కాబట్టి ఓపెనింగ్ స్థానంలో సంజూ, జైసూ జట్టులోకి రావొచ్చు. వీరిద్దరు గనుక మరోసారి నిరూపించుకుంటే.. వరల్డ్‌కప్ రేసులో తప్పక ఉంటారు" అని కైఫ్ అభిప్రాయపడ్డాడు. కాగా ఆసీస్‌తో నాలుగు టీ20లలో కలిపి గిల్ కేవలం 103 పరుగులు రాబట్టాడు.

# విప్లవ అలోచనలకు బీజం వేసిందే అక్టోబర్ విప్లవం

**మీ వార్త నవంబర్ 7 మిర్యాలగూడ ప్రతినిధి**



ప్రపంచ వ్యాప్తంగా విప్లవ ఆలోచనలకు బీజం వేసిందే అక్టోబర్ విప్లవం అని ఎంసీపీఐయూ కేంద్ర కమిటీ సభ్యులు వస్కుల మట్టయ్య అన్నారు. శుక్రవారం అక్టోబర్ విప్లవ వార్షికోత్సవ సభను పట్టణంలో ఎంసీపీఐయూ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవాళి విముక్తి మార్గం అక్టోబర్ మహా విప్లవం అన్నారు.1917 అక్టోబర్ 17న రష్యా దేశంలో లెనిన్ నాయకత్వంలో అక్టోబర్ విప్లవం జయప్రదం అయిందన్నారు. ప్రపంచంలో మొదటి కమ్యూనిస్టు సోషలిస్ట్ దేశంగా విప్లవం ద్వారా కమ్యూనిస్టులు అధికారంలోకి రావాలని లెనిన్ సిద్ధాంతికరించారని అన్నారు. ఆనాడు ప్రపంచంలోనే ముఖ్య కమ్యూనిస్టు పార్టీలు జర్మనీ ఫ్రెంచ్ ఇటలీ వగైరా లెనిన్ ప్రతిపాదనలు వ్యతిరేకించారని అక్టోబర్ విప్లవం కేవలం రష్యా సరిహద్దుల్ని కాదని ప్రపంచవ్యాప్తంగా విప్లవ ఆలోచనలకు బీజం వేసింది అన్నారు. కార్మిక ఉద్యమాలు వలస వ్యతిరేక పోరాటాలు సామ్యవాద సిద్ధాంతాలు ఇవన్నీ కూడా ఈ విప్లవం నుండి ప్రేరణ పొందాయని అన్నారు.అక్టోబర్ విప్లవం ఒక దేశ పాలన వ్యవస్థను మార్చడమే కాక ప్రపంచ చరిత్రను కూడా కొత్త దిశలో నడిపిన విప్లవం గా మనం అర్థం చేసుకోవాలన్నారు.

కమ్యూనిస్టు పార్టీలో అధికారంలోకి రావడం వేరు ఆ దేశంలో సోషలిజం నిర్మించడం వేరు అన్నారు. అక్టోబర్ విప్లయిన తర్వాత లెనిన్ ప్రభుత్వం తీసుకున్న మొదటి నిర్ణయాల్లో రష్యాలో ప్రజల జీవన విధానాన్ని పూర్తిగా మార్చి వేశాయని,బోల్స్ వీక్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రష్యాను మొదటి ప్రపంచ యుద్ధం నుంచి తప్పించింది అన్నారు. ప్రజలకు శాంతి కావాలని నినాదాన్ని నిజం చేస్తూ అన్ని దేశాలతో నిలిపివేయాలని ప్రకటించిందన్నారు రైతులు దీర్ఘకాలికంగా కోరుకుంటున్న భూ పంపిణీ లెనిన్ ప్రభుత్వం అమలు చేసిందని భూస్వాముల చర్చల రాజకుటుంబకుల భూములను స్వాధీనం చేసుకొని లెనిన్ నాయకత్వన రైతులకు పంచిపెట్టిందన్నారు. దున్నేవానికి భూమి అనే సూత్రాన్ని అమలుపరిచి ఫ్యాక్టరీలు గనులు రవాణా వ్యవస్థలపై కార్మికుల నియంత్రణను చట్టబద్ధం చేసిందన్నారు.కార్మికులు తమ ఉత్పత్తి వేతనాలు పని పరిస్థితులపై నిర్ణయాలు తీసుకునే హక్కు పొందినారని అన్నారు.ప్రధానంగా బ్యాంకులు రైల్వేలు పరిశ్రమలు ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకొని రాబడ్డాయని ఈ విధానం ద్వారానే దేశ ఆర్థిక వ్యవస్థపై ప్రజా నియంత్రణ ఏర్పడిందన్నారు.విద్యను ఉచితంగా సామాన్య ప్రజలకు అందుబాటులోకి తెచ్చినారని ఆరోగ్య సేవలను ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకొచ్చి ప్రజా ఆరోగ్య సేవలు వ్యవస్థను లెనిన్ ప్రభుత్వం కమ్యూనిస్టు నాయకత్వాన్ని ఏర్పాటు చేసింది అన్నారు.అక్టోబర్ విప్లవ స్ఫూర్తితో భారతదేశంలో కూడా కమ్యూనిస్టు నాయకత్వంలో సోషలిస్టు దేశాన్ని ఏర్పాటు చేయాలని ఆయన ప్రజలను కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వస్కుల సైదమ్మ, జిల్లా నాయకులు ధీరావత్ మోహన్నాయక్,వల్లమల్ల ఆశీర్వాదం,గడ్డి వీరయ్య, రామాంజి జ్యోతి,ధీరావత్ లాలునాయక్,ఉప్పలమ్మ, కలమ్మ,ఏపూరి రవి, రామాంజి,సందీప్,మంద మల్లేష్,కమలమ్మ, శారదా, యశోద, యాదమ్మ,ఎల్లమ్మ, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వందే మాతరం 150 ఏళ్ల సంబరాలు

## - జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రగతి నగర్

**మీ వార్త నవంబరు 07 కుత్బుల్లాపూర్ ప్రతినిధి**








స్వాతంత్య సంగ్రామంలో ప్రముఖమైన నినాదంగా మారి యావద్భారత ప్రజానీకాన్ని ఉద్యమంలోకి ఉరికించిన వందే మాతరం గేయం రూపొంది 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భాన్ని ఉత్సవంగా జరుపుకోవాలని కేంద్ర మంత్రివర్గ నిర్ణయం, భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు, ప్రగతి నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వందే మాతరం 150 ఏళ్ల వేడుకను ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, బంకించంద్ర ఛటర్జీ 1875 నవంబర్ 7వ తేదీన వందే మాతరం గేయాన్ని రచించారని, దానిని రవీంద్రనాథ్ టాగూర్ స్వరపరిచి 1896లో మొదటి సారిగా పాడారని, 1905 బెంగాల్ విభజన సమయానికి ఈ గేయం పరేడ్ సాంగ్ గా పేరొందిందని,1950లో జాతీయ గేయం హోదా దక్కిందని పేర్కొన్నారు. బెంగాల్ విభజనకు వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా జరిగిన రాజకీయ నిరసనల సమయంలో వందే మాతరం గేయం ఊపందుకుంది. బాల గంగాధర తిలక్, లాలా లజపతి రాయ్, భగత్ సింగ్, సుభాష్ చంద్ర బోస్ వంటి యోధులకు స్ఫూర్తిదాయకంగా నిలిచింది. ఆంధ్ర రాష్ట్రం సహా దేశమంతా ఈ గేయాన్ని బిపిన్ చంద్ర పాల్ విస్తరింపజేశారు. జాతీయవాదం, ఐక్యత, బ్రిటిష్ వ్యతిరేక పోరాటంలో ఈ గీతం ఉత్తేజపరిచే నినాదంగా మారడంతో బ్రిటిష్ ప్రభుత్వం దీనిని నిషేధించింది. ఆనంద మఠం నవలలో భాగమైన ఈ వందే మాతరం గేయం ఎన్ని నిషేధాలకు, మార్పులకు గురైనా, అవన్నీ తాత్కాలికమే. స్వాతంత్ర్యం కోసం నిరసన తెలిపే ప్రతి గొంతుకకూ ఊపిరినిచ్చింది వందేమాతరం గేయం అని వక్తలు కొనియాడారు.

ముందుగా భరతమాత, బంకించంద్ర ఛటర్జీ చిత్రపటాలకు పూలమాలలు సమర్పించి, వందేమాతరం గేయం ఫోటోను పూలతో అలంకరించి, సామూహిక వందే మాతరం గేయం ఆలపించిన అనంతరం అందరి చేత స్వదేశీ ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, పుర ప్రముఖులతో జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎమ్ఆర్ఎస్ రాజు, ఎన్ చెన్నయ్య, రచ్చ చక్రధర్, కె ప్రసన్న భారతి, నవీన్ చంద్ర, చంద్ర సేనా రెడ్డి, టి కల్పనా కుమారి, సత్యనారాయణ, జి శ్యామలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వందేమాతరం' 150 ఏళ్లు - జీడిమెట్ల పోలీస్ స్టేషన్‌లో ఘనంగా సంబరాలు.

- జాతీయ గేయానికి 150 సంవత్సరాల సంబరాలు దేశవ్యాప్తంగా.
- పోలీస్ సిబ్బంది, ఉద్యోగులు సామూహికంగా 'వందేమాతరం' ఆలపన.
- జాతీయ ఏకత, స్వాతంత్ర్య స్ఫూర్తిని మళ్లీ జ్ఞాపకం చేసిన వేడుక.

**జీడిమెట్ల, నవంబర్ 07 మీ వార్త:**




దేశభక్తి గేయం 'వందేమాతరం' రచనకు 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శుక్రవారం దేశవ్యాప్తంగా వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ నేపథ్యంలో జీడిమెట్ల పోలీస్ స్టేషన్‌లో కూడా పోలీస్ సిబ్బంది, ఇతర ప్రభుత్వ ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొని, జాతీయ గేయాన్ని సామూహికంగా ఆలపించారు.

ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ గడ్డం మల్లేష్ మాట్లాడుతూ, భారత స్వాతంత్ర్య ఉద్యమానికి 'వందేమాతరం' నినాదం ప్రేరణగా నిలిచింది. ఈ గేయం దేశమంతా ఒకే స్ఫూర్తితో ముందుకు నడిచేలా చేసింది" అని పేర్కొన్నారు. బంకిం చంద్ర చటర్జీ 1875 నవంబర్ 7న రచించిన ఆనందమఠం నవలలో వందేమాతరం గేయం చోటుచేసుకుంది. ఆ నినాదం తరువాత భారత స్వాతంత్ర్య సమరయోధులకు ప్రేరణగా మారి, స్వాతంత్ర్య పోరాటానికి నూతన ఊపునిచ్చింది.

150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా దేశవ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, పోలీస్ స్టేషన్లు వంటి ప్రదేశాల్లో ఈ రోజు వందేమాతరం గేయాన్ని సామూహికంగా పాడుతూ దేశభక్తి స్ఫూర్తిని స్మరించుకున్నారు. జీడిమెట్ల పోలీస్ స్టేషన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ గడ్డం మల్లేష్ , పోలీస్ సిబ్బంది, ఇతర శాఖల ఉద్యోగులు పాల్గొని జాతీయ గేయాన్ని గంభీరంగా ఆలపించారు.

## అదరగొట్టిన ఎల్ఐసీ




దేశంలోనే అతిపెద్ద జీవిత బీమా సంస్థ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ ఐసీ) ఆకర్షణీయ ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. ఈ ప్రభుత్వ రంగ దిగ్గజం ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26) సెప్టెంబర్‌తో ముగిసిన ద్వితీయ త్రైమాసికం (క్యూ2)లో 10 శాతం వృద్ధితో రూ.10,053 కోట్ల నికర లాభాలు సాధించింది. గతేడాది ఇదే త్రైమాసికం లోని రూ.7,620.86 కోట్ల లాభాలతో పోల్చితే ఏకంగా 32 శాతం వృద్ధి చోటు చేసుకోవడం విశేషం. గడిచిన సెప్టెంబర్ త్రైమాసికంలో ఎల్ఐసీ నికర ప్రీమియం ఆదాయం 5.5 శాతం పెరిగి రూ.1.26 లక్షల కోట్లకు చేరింది. ఎల్ఐసీ మొత్తం ఆస్తుల విలువ (ఎయుఎం) 3.31 శాతం పెరిగి రూ.57.23 లక్షల కోట్లకు చేరింది.గడిచిన సెప్టెంబర్ త్రైమాసికంలో సంస్థ తొలి ఏడాది ప్రీమియం ఏకంగా రూ.10,884 కోట్లకు పెరిగింది. ఇది గతేడాది ఇదే సమయంలో రూ.7,566 కోట్లుగా ఉంది. ఇదే సమయంలో రూ.60,179 కోట్లుగా ఉన్న రెన్యూవల్ ప్రీమియం.. గడిచిన క్యూ2లో రూ.65,320 కోట్లుగా నమోదయ్యింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి సెప్టెంబర్‌తో ముగిసిన ప్రథమార్థంలో 16 శాతం వృద్ధితో రూ.21,040 కోట్లుగా నమోదయ్యింది. మొత్తం ప్రీమియం ఆదాయం 5 శాతం పెరిగి రూ.2,45,680 కోట్లకు చేరింది.

## తెల్లాపూర్ మున్సిపాలిటీకి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు.

- ప్రజలతో ఆప్యాయంగా సమావేశమయన హరీష్ రావు..

**పటాన్ చేరు నవంబర్ 07 మీ వార్తా ప్రతినిధి:**



సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం తెల్లాపూర్ మున్సిపల్ కి విచ్చేసిన హరీష్ రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ప్రతి కుటుంబం అభివృద్ధి పథంలో అడుగులు వేయగలిగిందంటే అది బి ఆర్ ఎస్ ప్రభుత్వం వల్లే సాధ్యమైంది.కేసీఆర్ ప్రజల కలల తెలంగాణను నిజం చేశారు. మన ప్రభుత్వం ఇచ్చిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు పేదలకు గౌరవప్రదమైన జీవనానికి ప్రతీక. మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి తాగునీరు, మిషన్ కాకతీయ ద్వారా రైతు బాగ్యాన్ని కాపాడడం, రైతు బంధు, రైతు బీమా, వంటి పథకాలతో తెలంగాణ రైతు నాడు దేశంలో మోడల్ ఫార్మర్ అయ్యాడు.

బి ఆర్ ఎస్ అంటే ప్రజల అభివృద్ధి. కీసీఆర్ చూపిన దారిలో ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త ప్రజల మధ్య ఉండి సేవ చేయాలి. మనకు రాజకీయాలు అంటే అధికారం కాదు ప్రజల సేవే లక్ష్యం

కాంగ్రెస్ అంటే మాటల పార్టీ, పనుల పార్టీ కాదు. తెలంగాణ ఉద్యమానికి వ్యతిరేకంగా నిలబడ్డ కాంగ్రెస్ నేడు మళ్లీ మోసపూరిత హామీలతో ప్రజలను మోసం చేయాలని చూస్తోంది.ఆ పార్టీ పాలనలో ప్రజలు ఎలాంటి కష్టాలు పడ్డారో మనందరికీ తెలుసు. బి ఆర్ ఎస్ ప్రభుత్వం మాత్రమే తెలంగాణకు అభివృద్ధి, స్థిరత్వం, సంక్షేమం అందించింది.అని అన్నారు

ఈ కార్యక్రమంలో BRS పార్టీ నాయకులు ఆదర్శ్ రెడ్డి, సోమిరెడ్డి, బాల్ రెడ్డి, ఐలాపూర్ మాణిక్ యాదవ్, రాములు గౌడ్, దేవేందర్ యాదవ్, తొంట అంజయ్య యాదవ్, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, పెద్దలు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

# మొక చూసి కొండగట్టు అంజన్న సేవలు పిరం చేసింద్రు - నిద్ర పోతున్న భక్తులు !!

## నవంబర్ 15 నుంచి అమల్లోకి భారీగా పెరిగిన ఆర్జిత సేవా టికెట్ రేట్లు

మీ వార్త నవంబరు 07 స్టేట్ కో ఆర్డినేటర్ హైదరాబాదు

జగిత్యాల జిల్లా లో ఉన్న ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయంలో పూజల టిక్కెట్ల ధరలు పెంచనున్నట్లు ఆలయ ఈవో శ్రీకాంత్ రావు బుధవారం వెల్లడించారు. ప్రతి ఏడాది దాదాపు 25 కోట్ల రూపాయలు ఆదాయం సమకూరే ఆంజనేయ స్వామి ఆలయానికి నిత్యం 20 వేలకు పైగా భక్తులు వస్తారు. వసతులు అంతంత మాత్రంగానే ఉన్నప్పటికీ, ఆలయంలో కొత్తగా కొన్ని పూజా కార్యక్రమాలు ప్రవేశపెట్టడం తో పాటు వాటి టిక్కెట్ ధరలు గణనీయంగా పెంచడం విశేషం ఆలయంలో ఆర్జిత సేవల టిక్కెట్ల ధరలను పెంచేందుకు దేవాదాయ శాఖ కమిషనర్ ఆమోదం తెలిపినట్లు ఈవో వెల్లడించారు. ఈ నెల 15 నుంచి పెంచిన టిక్కెట్లు ధరలు అమలులోకి వస్తాయని, ఆలోగా భక్తుల స్పందనను గమనించడానికి శని, మంగళ వారాల్లో ప్రయోగాత్మకంగా అమలు చేయనున్నట్లు తెలియజేశారు

ఏ టికెట్ ధర ఎంత పెరిగింది అంటే చందన పూజ టికెట్ ధర గతంలో రూ.800 ఉండగా.. ఇప్పుడు దాన్ని ఏకంగా 1500 రూపాయలకు పెంచారు. అలానే రూ.400 ఉన్న అంతరాలయ దర్శనం టికెట్ ధరను రెట్టింపు చేశారు. అంటే 400 నుంచి రూ.800లకు పెంచారు. అలానే ప్రస్తుతం శాశ్వత అభిషేకం టికెట్ ధర రూ. 1,116 ఉండగా.. దాన్ని ఏకంగా ఒకేసారి రూ. 10 వేలకు పెంచారు.

ఇదేకాక ఆలయంలో కొత్తగా అనేక రకాల ఆర్జిత సేవలు ప్రవేశపెట్టినట్లు ఆలయ ఈవో తెలిపారు. ఇందులో భాగంగా ప్రతి రోజు ఉదయం సుప్రభాత సేవ సమయంలో.. స్వామి వారిని దర్శనం చేసుకునేందుకు ప్రత్యేక దర్శన టికెట్ 1000 రూపాయలు తీసుకొచ్చారు. శని గ్రహ పీడ నివారణ పూజ టికెట్ ధరను 1000 రూపాయలు గా నిర్ణయించారు. మన్యసూక్త హోమం కోసం 2000 రూపాయలు వడమాల టికెట్ ను 1,116 రూపాయలు గా నిర్ణయించారు. పెరిగిన వివిధ దర్శన, పూజా టికెట్ ధరలు నవంబర్ 15 నుంచి అమల్లోకి వస్తాయని ఆలయ ఈవో శ్రీకాంత్ రావు తెలిపారు. భక్తులు సహకరించి దీన్ని గమనించాల్సింది గా కోరారు.











# మాగంటి చావుకు కారణం కేటీఆర్ !!

- సంచలన వాఖ్యలు చేసిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్
- సీఎం రేవంత్ రెడ్డికి దమ్ముంటే వెంటనే విచారణ జరపాలి
- కవితక్కా.. మీ తండ్రి బాగు గోలు చూసుకో
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ మరోమారు సంచలన ఆరోపణలు చేశారు.

మీ వార్త నవంబరు 07 స్టేట్ కో ఆర్డినేటర్ హైదరాబాదు

మాగంటి గోపీనాథ్ ఆస్తుల విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ మంత్రి కేటీఆర్ కన్నేశారని చెప్పారు. ఆస్తి పంపకాల్లో ఇద్దరి మధ్య గొడవలు వచ్చాయన్నారు. గోపీనాథ్ మరణంపై తల్లే అనుమానం వ్యక్తం చేస్తోందని అయినా ముఖ్యమంత్రి సహా కాంగ్రెస్ నేతలెవరూ స్పందించడం లేదని అన్నారు. సీఎంకు నిజంగా చిత్త శుద్ధి ఉంటే గోపీనాథ్ మరణంతో పాటు ఆస్తిపాస్తులపై సమగ్ర విచారణ జరిపించి వాస్తవాలు నిగ్గు తేల్చాలని డిమాండ్ చేశారు.

హైదరాబాద్ బీజేపీ కార్యాలయంలో మీడియా ప్రతినిధులతో మాట్లాడిన బండి సంజయ్ జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో ఎన్నికల కమిషన్, పోలీసు అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించడం లేదన్నారు. "కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు ఈసీ, పోలీసులు, కొమ్ము కాస్తున్నారు. తెలంగాణలో అధికార, ప్రతిపక్షాలు కలిసి పని చేస్తున్నాయి. కూడబలుక్కునే తిట్టుకుంటున్నారు. మేం ప్రచార సభలకు అనుమతి కోసం దరఖాస్తు చేస్తే జాప్యం చేస్తూ చివరి నిమిషంలో రద్దు చేస్తున్నారు. ఈ రోజు రహమత్ నగర్‌లో సాయంత్రం సభకు అనుమతి ఇవ్వాలని ఈనెల 4న దరఖాస్తు చేసుకున్నాం. నిన్నటి దాకా దీనిపై స్పందించలేదు. కానీ పొద్దున ఫోన్ చేసి అనుమతి ఇవ్వడం లేదని, వేరేచోట పెట్టుకోవాలని చెబుతున్నారు. మేం ఎక్కడ సభ పెట్టుకోవాలో కూడా వాళ్లే మాకు చెబుతున్నారంటే ఏమనాలి?. కాంగ్రెస్, బీఆర్ఎస్ కు ఎక్కడ అడిగితే అక్కడ సభలకు సమావేశాలకు అనుమతి ఇస్తున్నారు. చివరి నిమిషంలో ఎక్కడైనా అనుమతి ఇచ్చినా కండిషన్లు పెడుతున్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు డీజేలు పెట్టుకోవడానికి, హంగామా చేయడానికి మాత్రం అనుమతి ఇస్తారు. ఇదేం ద్వంద్వ వైఖరి?. బీజేపీ సభలకు అనుమతిస్తే... ఒక వర్గం ఓట్లు రావనే భయం కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు పట్టుకుంది. ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెండు సీట్లను బీజేపీ గెలుచుకుంది.

గోపీనాథ్ మరణంపై సమగ్ర విచారణ జరపాలని సంజయ్ అన్నారు. "గోపీనాథ్ కుటుంబ సభ్యులు, ఆసుపత్రి యాజమాన్యం స్టేట్‌మెంట్లను రికార్డు చేయాలి. తన తండ్రిని చూడటానికి రావొద్దంటూ బీఆర్ఎస్ నేత మాజీ మంత్రి పువ్వాడ అజయ్ బెదిరించినట్లు గోపీనాథ్ కొడుకే ఆరోపించారు. అయినా సీఎం రేవంత్ రెడ్డి గుండె మాత్రం కరగడం లేదు. స్పందించడం లేదు. ఎందుకంటే గోపీనాథ్ ఆస్తులపై సీఎం రేవంత్ రెడ్డి, మాజీ మంత్రి ట్విట్టర్ టిల్లు మధ్య పంపకాల యవ్వారం ఉంది. అందుకే కేసీఆర్ కుటుంబంపై ఉన్న కేసులపై విచారణ జరగడం లేదు. అరెస్టు చేయడం లేదు. గోపీనాథ్ ఆస్తిపాస్తుల పంపకాల్లో కేటీఆర్, రేవంత్ మధ్య గొడవలు స్టార్ట్ అయ్యాయి. వీటి కోసమే వీరిద్దరి మధ్య పగలు, పట్టింపులు ఎక్కువయ్యాయి. గోపీనాథ్ చనిపోయాక ఆయన ఆస్తులను వీళ్లిద్దరూ పంచుకున్నారు. దమ్ముంటే గోపీనాథ్ ఆస్తులెన్ని? అవన్నీ ఎటుపోయాయో చెప్పే దమ్ముందా? గోపీనాథ్ మరణం, ఆస్తుల వ్యవహారంపై విచారణ జరిపించే దమ్ము రేవంత్ రెడ్డికి ఉందా?. గోపీనాథ్ మరణంపై స్వయానా తల్లి ఆరోపణలపై ఇంతవరకు కాంగ్రెస్ ఎందుకు స్పందించడం లేదు?." అని నిలదీశారు.



# తెలంగాణ ఎరుకల ప్రజాసమితి జిల్లా సమీకృత కార్యాలయం ఎదుట దీక్ష

- ఎరుకల కులస్తుల యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలి.
- ప్రైవేట్ పాఠశాల, కళాశాలలో ఉచిత విద్యను అందించాలి
- వివిధ శాఖలలో ఉన్న ఎస్. టీ కి సంబంధించిన బ్యాక్ లాగ్ పోస్టులను ఎరుకల కులస్తులకు వెనులుబాటు కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ ( రెవెన్యూ )కు వినతి

నస్పూర్, నవంబర్ 7 ( మీ వార్త జిల్లా ప్రతినిధి )

నస్పూర్ లో గల జిల్లా సమీకృత కార్యాలయం ఎదుట శుక్రవారం రోజున తెలంగాణ ఎరుకల ప్రజాసమితి జిల్లా అధ్యక్షులు ఉంద్రాల ఎల్లయ్య ఆధ్వర్యములో ఒక రోజు దీక్షను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ దీక్ష సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ఎరుకల ప్రజా సమితి రాష్ట్ర అధ్యక్షులు కెమసారం తిరుపతి విచ్చేసి వారు మాట్లాడుతూ....పందుల పెంపకందారులకు ప్రతి కుటుంబానికి 5 ఎకరాల భూమి ఇవ్వాలి. కార్పొరేషన్,మున్సిపల్ పరిధిలోని ఉన్న మాకు జీవన ఉపాధి అయినటువంటి పందులను చంపడం జరుగుతుంది, అలాకాకుండా పందులు పెంచడం కోసం వెసులుబాటు కల్పించాలి. పందుల యజమానులకు కార్పొరేషన్, మున్సిపాలిటీలలో బెల్ట్ సార్టింగ్ ఉపాధి అవకాశాలు కల్పించి, శాస్త్రీయ పద్ధతిలో పందుల పెంపకం కోసం ప్రభుత్వమే శిక్షణ ఇప్పించి 100% సబ్సిడీతో పందుల ఫామ్స్ ఏర్పాటు చేయాలి.ప్రత్యేక ఏకలవ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసి 500 కోట్లు బడ్జెట్ కేటాయించడమే కాకుండా తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఎరుకల మహిళకు రూ. 2500/-ల భృతితో పాటు మంచిర్యాల మున్సిపాలిటీ పరిధిలో నిర్మించియున్న షట్టర్లలో పంది మాంసం విక్రయ దుకాణం కోసం 10 షట్టర్లు కేటాయించాలి.ఇండ్లు లేని ప్రతి ఎరుకల కుటుంబానికి 100 గజాల స్థలం కేటాయించి ఇండ్లు కట్టించి, బ్యాంకులతో సంబంధం లేకుండా ప్రతి ఎరుకల కుటుంబానికి 10 లక్షల ఋణాలు ఇవ్వాలి. జిల్లా కేంద్రంలోని ఏకలవ్య కమ్యూనిటీ హాల్ 10 గుంటల స్థలం కేటాయించి,జిల్లా కేంద్రంలో ఏకలవ్య విగ్రహం ఏర్పాటు కోసం స్థలం కేటాయించాలి. ప్రతి (ప్రైవేట్ పాఠశాల, కళాశాలలో 3వ తరగతి నుండి కనీసం 12వ తరగతి వరకు ఉచిత విద్య అందించే దిశగా జీవోను తీసుకురావాలి.ప్రతి ఎరుకల మహిళా గ్రూపు సంఘానికి 10 లక్షల రూ.లు వడ్డీ లేని రుణం ఇవ్వాలి. ప్రత్యేక ఎస్.టి. కమీషన్ ను ఏర్పాటు చేసి చదువుకొని ఎరుకల కులస్తుల నిరుద్యోగ యువతకి 100% సబ్సిడీతో వాహనాలు ఇప్పించాలి. వివిధ శాఖలో వున్న ఎస్.టి. బ్యాక్ లాగ్ పోస్టులను ఎరుకల కులస్తుల ఉపయోగించుకునే విధంగా వెసులుబాటు కల్పించి, సమాజంలో సమాన గౌరవం కల్పించాలని కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు రెవెల్లి ఓదెలు, జిల్లా ప్రధాన కార్యదర్శి జగన్నాథుల మహేష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఉంద్రాల రవి, కోశాధికారి దుర్గాల సంతోష్, రవి, జిల్లా ఉపాధ్యాక్షులు ఉంద్రాల అశోక్, జిల్లా -జిల్లా సహాయ కార్యదర్శి దుర్గాల సుభాష్, జిల్లా ప్రచార కార్యదర్శి జగన్నాథుల సంతోష్, చెన్నూర్ నియోజకవర్గ అధ్యక్షులు దుర్గాల రవి కుమార్, చెన్నూర్ మండలాధ్యక్షులు జగన్నాథుల బాపు, కోటపల్లి మండలాధ్యక్షులు ఉంద్రాల సంతోష్, వేమనపల్లి మండలాధ్యక్షులు జగన్నాథుల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.





## వార్డులోని విద్యుత్ సమస్యలు పరిష్కరించాలి



వనపర్తి : వనపర్తి జిల్లా కేంద్రంలోని 33 వ వార్డులో విద్యుత్ సమస్యలపై మాజీ కౌన్సిలర్ ఉంగ్లం తిరుమల్ ఫోన్ ద్వారా అధికారులకు విన్నవించగా వార్డులో పర్యటించడం జరిగింది. వార్డులో లో వోల్టేజ్ సమస్య మురుగు కాలువలో ఇనుప స్తంభాలు తొలగించి సిమెంట్ స్తంభాలు ఏర్పాటు చేయడం నివాస గృహాలకు దగ్గరలో ఉన్న విద్యుత్ వైర్లను ప్రమాదం లేకుండా ఏర్పాటు చేయాలని శ్రీ వెంకటేశ్వర దేవాలయం ముందు రోడ్డు ఇరువైపులా విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి రోడ్డుపైన వైర్లు లేకుండా చూడాలని మరియు భూమిపైనున్న విద్యుత్ ట్రాన్సఫార్మర్ వెంటనే ప్రమాదాలకు గురి కాకుండా సేఫ్ జోన్ లో ఏర్పాటు చేయాలని విద్యుత్ అధికారులకు వార్డు మొత్తం తిరిగి సూచించడం జరిగింది వార్డులోకి వచ్చిన విద్యుత్ అధికారులు ఏఈ, ఏఇఇ అధికారులు వెంటనే వార్డులోని విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని అసిస్టెంట్ ఏఈ లైన్మెన్ లకు ఆదేశాలు జారీ చేసి వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది

## వికాసం- విధ్వంసానికి మధ్య జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక..

మీట్ ద ప్రెస్ కార్యక్రమంలో హరీశ్ రావు

హైదరాబాద్ : హైడ్రా పేరిట జరుగుతున్న అరాచకాలు ప్రజలు గమనించాలని కోరారు. ఈ సందర్భంగా సోమాజీ గూడలో ప్రెస్ క్లబ్ లో మీట్ ద ప్రెస్ కార్యక్రమంలో హరీశ్ రావు మాట్లాడుతూ..జూబ్లీహిల్స్ ఉపఎన్నిక.. వికాసం- విధ్వంసానికి మధ్య ఎన్నిక జరుగుతోందని తెలియజేశారు. వికాసం గెలవాలా? విధ్వంసం గెలవాలో? ప్రజలు నిర్ణయించుకోవాలని అన్నారు. రేవంత్ రెడ్డి పాలనకు జూబ్లీహిల్స్ ప్రజలు తీర్పు ఇవ్వబోతున్నారని, కాంగ్రెస్‌ను ఓడించకపోతే మరో మూడేళ్లు నరకయాతన అనుభవించాలని హెచ్చరించారు. మాజీ సీఎం కేసీఆర్ పాలనలో వికాసం అని.. కొనియాడారు. రేవంత్ రెడ్డి పాలనలో విధ్వంసం అని కేసీఆర్ అందించిన పథకాలు ఒక్కొక్కటీ రద్దవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి హయాంలో బ్లాక్ మెయిల్ పాలన జరుగుతోందని, పారిశ్రామికవేత్తలను రేవంత్ రెడ్డి ఎలా బ్లాక్ మెయిల్ చేశారో అందరికీ తెలుసు అని హరీశ్ రావు అన్నారు. కళాశాలలు నడవలేకపోతున్నాయని.. యాజమాన్యాలు నిరవధిక సమ్మెకు దిగాయని, బకాయిలు విడుదల చేయక.. సమ్మె చేయనీయకుండా కాంగ్రెస్ బ్లాక్ మెయిల్ చేస్తున్నారని ధ్వజమెత్తారు. నిరవధిక సమ్మెకు దిగిన కళాశాలల్లో విజిలెన్స్ సోదాలు చేస్తున్నారని, ఆరోగ్యశ్రీ బకాయిలు విడుదల చేయకపోతే సమ్మె నోటీసు ఇచ్చారని అన్నారు. సమ్మె నోటీసు ఇస్తే ఆస్పత్రులకు నోటీసులు.. మున్సిపల్, విజిలెన్స్ దాడులు చేస్తున్నారని హరీశ్ రావు మండిపడ్డారు.

## నర్సాపూర్‌లో కోతుల బెడద తగ్గించేందుకు కొత్త ప్లాన్

మెదక్ : నర్సాపూర్ లో కోతుల బెడద తగ్గించేందుకు కొత్త ప్లాన్ వేశారు. స్థానిక యువత గొరిల్లా గెటప్ తో కోతులను తరుముతున్నారు. వానర మూక కొన్నాళ్లుగా నర్సాపూర్ లో బీభత్సం సృష్టిస్తుంది. ఎంత చేసినా కోతుల బాధ తప్పకపోవడంతో యూ ట్యూబ్ లో చూసి పరిష్కార మార్గం కనుగొన్నారు. గొరిల్లా గెటప్ వేసుకున్న వ్యక్తిని చూసి కోతులు పారిపోతున్నాయి.

## బీసీ నేతల ముందస్తు అరెస్టు

కరీంనగర్ : గవర్నర్ పర్యటన సందర్భంగా బీసీ సంఘాల ప్రతినిధులను పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లుకు గవర్నర్ ఆమోదం చేయాలని బీసీ సంఘాల డిమాండ్ చేస్తున్నాయి. ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిల కోసం ప్రైవేట్ కళాశాల బంద్ కు సంఘీభావంగా విద్యార్థులు నిరసన తెలిపే అవకాశం వుందని సమాచారం.

## అక్కడ అంతిమయాత్ర అతి కష్టం వరద నీటిలో శవయాత్ర తప్పనిసరి

కరీంనగర్ : జమ్మికుంట మండలం వావిలాలలో అంత్యక్రియలు అతి కష్టంగా మారాయి. దారిలేక పట్టించుకున్న వారు కానరక నడుమంటి వరద నీటిలో శవయాత్ర నిర్వహించే దుస్థితి ఏర్పడింది. వావిలాలకు చెందిన పుల్ల సంపత్ అనారోగ్యంతో మృతి చెందగా అంత్యక్రియలు నిర్వహించడం సాహసమే అయింది. వావిలాలలోని శ్మశానవాటికకు వెళ్లేందుకు దారి లేకపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. శవయాత్ర వెళ్లే మార్గం మధ్యలో చెరువు మత్తడి పారుతుండటంతో మృతదేహాన్ని మోసేవారితో పాటు కుటుంబీకులు, బంధువులు నానాతంటాలు పడ్డారు. నీటి ఉధృతికి ఎక్కడ కొట్టుకుపోతామోనన్న భయంతో ప్రాణాలను అరచేత పెట్టుకుని మత్తడి దాటారు. ఈ దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడం కలకలం సృష్టిస్తుంది. మత్తడి వద్ద వంతెన నిర్మించాలని విన్నవిస్తున్నా పట్టించుకునే వారే లేకపోవటంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడంలేదని స్థానికుల ఆవేదనతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. శ్మశానవాటికలో అసౌకర్యాలతో పలు మృతదేహాలను చెరువు కట్ట సమీపం లోనే దహనం చేయాల్సి వస్తుందంటున్నారు. ఇప్పటికైనా స్మశాన వాటికకు సరైన దారి సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు.

## కోరుట్ల శ్రీ సరస్వతి శిశు మందిర్‌లో వందేమాతరం గీతాలాపన

కోరుట్ల : వందేమాతరం గీతం రచించి 150 సంవత్సరాలు నిండిన సందర్భంగా విద్యాశాఖ అధికారుల ఆదేశాల మేరకు శుక్రవారం పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ విద్యార్థినీ, విద్యార్థులు,ఉపాధ్యాయులు వందేమాతరం గేయాన్ని ఆలపించారు.ఈ సందర్భంగాపాఠశాల ప్రధాన ఆచార్యులు గోపు వెంకటేష్ మాట్లాడుతూఆనాడు స్వాతంత్ర పోరాటంలో బంకిం చంద్రఛటర్జీ ప్రజలలో దేశభక్తిని,స్వాతంత్ర ఉద్యమంలో ప్రజలను ఉత్తేజ పరచడానికి వందేమాతరం గేయాన్ని రచించి ప్రజల్లో స్వాతంత్య్ర స్ఫూర్తిని నింపారని తెలియజేశారు.ఈ స్ఫూర్తిని కొనసాగిస్తూ అందరూ మన భరతమాతకు మనస్ఫూర్తిగా వందనం చేయాలని, అందరూ ఐక్యంగా ఉంటూ దేశాన్ని ప్రగతి పథంలో నడపడానికి కార్యోన్ముఖులు కావాలని, నేటి విద్యార్థులే రేపటి దేశ భవిష్యత్తు అని చెప్పారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, ప్రబంధకారిని సమితి సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి కరాటే పోటీల బ్రోచర్ ఆవిష్కరించిన కరాటే లెజెండ్, ప్రముఖ సినీహీరో సుమన్ తల్వార్

జగిత్యాల : పవన్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో డిసెంబర్ 7న జగిత్యాల పట్టణంలోని పొన్నాల గార్డెన్ లో నిర్వహించనున్న 2 వ రాష్ట్ర స్థాయి ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ - 2025 పోటీల బ్రోచర్ ను కరీంనగర్ లోని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో ప్రముఖ సినీ హీరో ల కరాటే లెజెండ్ సుమన్ తల్వార్ చేతుల మీదుగా ఆవిష్కరించారని స్పోర్ట్స్ కరాటే జగిత్యాల జిల్లా అధ్యక్షులు మర్రిపెల్లి శ్రీనివాస్ తెలిపారు.ఈ కార్యక్రమం లో టోర్నమెంట్ చీఫ్ ఆర్గనైజర్ అరుముల్ల పవన్,జగిత్యాల కరాటే చైర్మన్ మర్రిపెల్లి లింగయ్య , సీనియర్ కరాటే మాస్టర్ తిరుమల నరేష్ , కో ఆర్గనైజర్ కాంబ్లె గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

# జీలకర్ర లేదా వాము.. బరువు తగ్గేందుకు ఏది పవర్‌ఫుల్..

బరువు తగ్గడం నుంచి చక్కెర నియంత్రణ వరకు వివిధ ఆరోగ్య సమస్యలకు సంబంధించిన అనేక వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. వీటిలో జీలకర్ర నీరు, వాము నీరు ఉన్నాయి. ఈ రెండు ఆయుర్వేద నివారణలలో బరువు తగ్గడానికి ఏది ఉత్తమమైనది?
ఆరోగ్య సమస్యలకు ప్రభావవంతమైన, సులభమైన నివారణల వీడియోలను ప్రజలు నిరంతరం చూస్తుంటారు. ఇంకా వాటిని ప్రయత్నిస్తారు కూడా.. అయితే.. బరువు తగ్గించే పానీయాలలో వందలాది ఎంపికలు అందుబాటులో ఉన్నాయి. వీటిలో జీలకర్ర నీరు, వాము నీరు ఉన్నాయి. రెండింటినీ భారతీయ వంటశాలలలో సుగంధ ద్రవ్యాలుగా ఉపయోగిస్తారు. కానీ ఆయుర్వేదం వాటిని శరీరానికి చాలా ప్రయోజనకరంగా వర్ణిస్తుంది. పురాతన కాలం నుండి, ప్రజలు జీలకర్ర, వామును వివిధ మార్గాల్లో తమ ఆహారంలో చేర్చుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉండటానికి ప్రయత్నించారు. రెండు సుగంధ ద్రవ్యాలు యాంటీ బాక్టీరియల్, యాంటీఆక్సిడెంట్ లక్షణాలను కలిగి ఉంటాయి. అందుకే వాటి ప్రత్యేక ప్రయోజనాలను ఆయుర్వేదంలో ప్రస్తావించారు. ఇవి రెండూ బరువు తగ్గడానికి కూడా సహాయపడతాయి.. అందుకే బరువు తగ్గడానికి కూడా ప్రజలు వీటిని ఉపయోగిస్తారు. సోషల్ మీడియా యుగంలో, ఈ పానీయాల వీడియోలు తరచుగా వైరల్ అవ్వడంతోపాటు.. ట్రెండింగ్‌లో ఉంటాయి. ఇప్పుడు ప్రశ్న ఏమిటంటే, జీలకర్ర, వాము.. ఈ రెండు నీటిలో ఏది బరువు తగ్గడానికి ఎక్కువ ప్రభావవంతంగా ఉంటుంది ఈ కథనంలో నిపుణుల సలహా ఆధారంగా, జీలకర్ర, వాము నీటిలో ఏది బరువు తగ్గడానికి ఎక్కువ ప్రభావవంతంగా ఉంటుందో తెలుసుకుందాం.

**జీలకర్ర..**
జీలకర్ర గింజలు అనేక పోషకాలతో నిండి ఉంటాయి. వాటిలో ప్రోటీన్, మంచి కొవ్వులు, కార్బోహైడ్రేట్లు, ఫైబర్, కాల్షియం, ఐరన్, పొటాషియం, విటమిన్లు ఎ, సి, ఇ ఉంటాయి. అందువల్ల, అవి కడుపుకు మాత్రమే కాకుండా రోగనిరోధక వ్యవస్థకు కూడా ఒక వరంలాగా పరిగణించబడతాయి. వాము.. కడుపు సమస్యలకు దివ్యౌషధమైన వాములో ప్రోటీన్, ఫైబర్, మంచి కొవ్వు, కార్బోహైడ్రేట్లు, కాల్షియం, ఇనుము, భాస్వరం, జింక్, పొటాషియం, విటమిన్ బి కాంప్లెక్స్ ఉంటాయి. హెూలిస్టిక్ డైటీషియన్, ఇంటిగ్రేటివ్ థెరప్యూటిక్ న్యూట్రిషనిస్ట్ డాక్టర్ గీతికా చోప్రా మాట్లాడుతూ.. జీలకర్ర, వాము రెండూ మనకు ఉత్తమమైనవని తెలిపారు.. ఎందుకంటే అవి జీవక్రియను పెంచుతాయి. బరువు తగ్గడానికి వాము ఉత్తమమైనదని నిపుణులు సిఫార్సు చేశారు. ఎందుకంటే ఇది ఆకలి, కోరికలను నియంత్రించడంలో ప్రభావవంతంగా ఉంటుంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం, వాము నీటిని శాస్త్రీయంగా బలంగా భావిస్తారు. వాములో థైమోల్ ఉంటుంది. ఇది జీర్ణక్రియను లోతుగా సక్రియం చేస్తుంది.




దీని వలన గ్లూకోజ్ పెరుగుదల అకస్మాత్తుగా ఆగిపోతుంది. ఇది సహజంగా చక్కెర కోరికలు, భావోద్వేగపరంగా తినడం, తరచుగా ఆకలి బాధలను తగ్గిస్తుంది. మరోవైపు, జీలకర్ర నీరు కడుపులోని ఆమ్లాన్ని నియంత్రిస్తుంది. కాబట్టి ఉబ్బరం, గ్యాస్, ఆమ్లత్వానికి బాగా పనిచేస్తుంది. అయితే, కోరిక నియంత్రణపై దాని ప్రభావం మధ్యస్థంగా ఉంటుంది.. పోషకాహార నియంత్రణకు, వాము ఉత్తమమైనది. మీరు మీ బరువు తగ్గించే దినచర్యలో వాము నీటిని చేర్చుకోవాలనుకుంటే, కొన్ని విషయాలను గుర్తుంచుకోండి. నిపుణులు ఒక టీస్పూన్ సెలెరీని రాత్రంతా నీటిలో నానబెట్టి, ఉదయం కొద్దిగా వేడి చేసిన తర్వాత త్రాగాలని సిఫార్సు చేస్తున్నారు. మీరు కావాలనుకుంటే దానిని వడకట్టవచ్చు. అయితే, దీనిని నేరుగా తాగడం కూడా ప్రయోజనకరంగా ఉంటుంది.. ఎందుకంటే ఇది శరీరానికి ఫైబర్‌ను అందిస్తుంది. దీన్ని ప్రతిరోజూ ఒక నెల పాటు చేయడం వల్ల మీ చర్మానికి కూడా ప్రయోజనం ఉంటుంది.. ఎందుకంటే ఇందులో విటమిన్ సి ఉంటుంది.

## బలాన్నిచ్చే ఇంటి చిట్కాలు

## మహిళలు తప్పక తినాల్సిన ఆహారాలు



ఆరోగ్యంగా ఉండాలనుకుంటే సరిపోదు. అందుకు సరైన పోషకాలు కలిగిన ఆహారం తీసుకోవాలంటారు ఆరోగ్య నిపుణులు. మనం తినే రోజువారీ ఆహారాల ద్వారా అవి లభిస్తాయి. కానీ సమయానికి తినకపోవడం, సరిగ్గా తినకపోవడమో సమస్యలకు దారితీస్తుంది. ముఖ్యంగా గృహిణులు కుటుంబం మొత్తానికి ఆహారం వండి వడ్డిస్తుంటారు. కానీ వారు మాత్రం సమయానికి తినరు. అందరి ఆరోగ్యం గురించి ఆలోచించే వీరు, చాలా వరకు తమ ఆరోగ్యం గురించి పెద్దగా ఫోకస్ చేయరు. దీంతో అలసట, అనారోగ్యాలు వచ్చే అవకాశం ఉంటుంది. అలా జరగకూడదంటే మహిళలు తప్పక తీసుకోవాల్సిన కొన్ని పోషక పదార్థాలు ఉన్నాయంటున్నారు ఆయుర్వేదిక్ నిపుణులు. మఖానాను ఆహారంగా తీసుకోవడంవల్ల కాల్షియం, మెగ్నీషియం, పొటాషియం సమృద్ధిగా లభిస్తాయి. జాయింట్లు బలపడతాయి. ఆర్థరైటిస్ నొప్పి తగ్గుతుంది. ముఖ్యంగా మహిళల్లో హార్మోనల్ బ్యాలెన్స్‌కు సహాయపడతాయి. కాబట్టి రోజూ 20-30 గ్రాములు రోస్ట్ చేసి లేదా మిల్క్‌లో వేసుకొని తినాలి. ఆవాలా గింజల్లో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్, లిగ్నాన్స్ అధికం. కాబట్టి వీటిని తింటే శరీరంలో కొలెస్ట్రాల్ లెవెల్ తగ్గుతుంది. గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. మెనోపాజ్ లక్షణాలు (హాట్ ఫ్లాషెస్, మూడ్ స్వింగ్స్) తగ్గుతాయి. ఆయుర్వేదం ప్రకారం 'వాత శమనం' చేసి జీర్ణక్రియ మెరుగుపరుస్తుంది. కాబట్టి ఒక టీ స్పూన్ లో నిండా ఆవాల పొడిని స్మూతీ, దోసె, రొట్టె వంటి వాటితో కలిపి తినాలి. మునగలో విటమిన్ సి, ఐరన్, కాల్షియం, యాంటీ ఆక్సిడెంట్స్ సమృద్ధిగా ఉంటాయి. ఇవి అనీమియా (రక్తహీనత) తగ్గించడంలో సహాయపడతాయి. రోగనిరోధక శక్తి కూడా పెరుగుతుంది. ఆయుర్వేదం ప్రకారం.. మునగ తినేవారిలో యవ్వనఛాయలు ఎక్కువకాలం ఉంటాయి. వృద్ధాప్యం త్వరగా రాదు. సూప్, కూర, లేదా పొడి (మోరింగా పౌడర్) రూపంలో మునగను ఆహారంగా తీసుకోవచ్చు. ఖర్జూరాల్లో ఐరన్, పొటాషియం, ఫైబర్ అధికంగా ఉంటుంది. తక్షణ శక్తిని ఇస్తుంది. వీటిని తింటే హిమోగ్లోబిన్ స్థాయి పెరుగుతుంది. కాబట్టి మహిళలు తప్పక తినాలంటున్నారు నిపుణులు. జీర్ణక్రియ మెరుగుపర్చడంలో, మలబద్ధకాన్ని పోగొట్టడంలో ఖర్జూరాలు అద్భుతంగా పనిచేస్తాయి. డైలీ 3 నుంచి 5 ఖర్జూరాలు తినవచ్చు.

## చలికాలంలో వాకింగ్‌కి వెళ్లేముందు ఈ విషయాలు గుర్తుంచుకోండి..



నడక, పరుగు ఆరోగ్యానికి ఉత్తమమైనవి అయినప్పటికీ.. చలికాలంలో ఇవి కొన్ని సవాళ్లను విసురుతాయి. ఉష్ణోగ్రతలు తగ్గడం వల్ల కండరాలు బిగుసుకుని గాయాలు అయ్యే ప్రమాదం ఉంది. అంతేకాక చల్లని గాలి, కాలుష్యం శ్వాసకోశ సమస్యలకు దారితీయవచ్చు. శరీరాన్ని ఫిట్‌గా ఉంచుకోవడానికి.. ఆరోగ్యంగా ఉండటానికి నడక, పరుగెత్తడం అత్యంత సరళమైన, ప్రభావవంతమైన మార్గాలు. రోజువారీ వ్యాయామం అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. వ్యాయామం చేయడం వల్ల ముఖ్యంగా రక్త ప్రవాహం మెరుగుపడుతుంది. గుండె బలోపేతం అవుతుంది. రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఇది బరువును నియంత్రించడమే కాక రక్తంలో చక్కెర, కొలెస్ట్రాల్ స్థాయిలను కూడా అదుపులో ఉంచుతుంది. ఉదయం నడక వల్ల మనస్సు రిఫ్రెష్ అయి, ఒత్తిడి తగ్గి, రోజంతా శక్తిని నిలుపుకోవచ్చు.

**చలికాలపు సవాళ్లు..**
అయితే చలికాలంలో నడక లేదా పరుగుకు వెళ్లడం కొన్ని సవాళ్లను విసురుతుంది. ఉష్ణోగ్రత తగ్గినప్పుడు, శరీర ఉష్ణోగ్రత కూడా తగ్గి.. కండరాలు దృఢంగా మారతాయి. దీనివల్ల వ్యాయామం చేసేటప్పుడు గాయాల ప్రమాదం పెరుగుతుంది. అదనంగా చల్లని గాలి, పెరిగిన కాలుష్యం కారణంగా శ్వాసకోశ సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. ముఖ్యంగా ఉబ్బసం వంటి సమస్యలు ఉన్నవారికి ఇది మరింత ప్రమాదకరం. శీతాకాలంలో కూడా సురక్షితంగా, ఆరోగ్యంగా వ్యాయామం చేయడానికి నిపుణులు ఇక్కడ కొన్ని ముఖ్యమైన సూచనలు అందిస్తున్నారు.వేడెక్కడం తప్పనిసరి: పరుగు లేదా నడకకు వెళ్లే ముందు కండరాలు సిద్ధమయ్యేలా వార్మప్ చేయాలి.సరైన దుస్తులు: బయటకు వెళ్లే ముందు తేలికైన, వెచ్చని దుస్తులు ధరించండి. మీ చెవులు, తల, చేతులను కప్పుకోవడం ముఖ్యం.సమయం మార్చండి: వాతావరణం చాలా చల్లగా లేదా మంచు కురుస్తుంటే.. ప్రమాదాలను నివారించడానికి సూర్యోదయం తర్వాత కొంచెం ఆలస్యంగా నడకకు వెళ్లండి.ఇంట్లోనే వ్యాయామం: జలుబు, దగ్గు లేదా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఉన్నవారు. ఇంటి లోపల వ్యాయామం చేయడం మంచిది. తీవ్ర సమస్యలు ఉంటే డాక్టర్ సలహా మేరకు మాత్రమే బయటకు వెళ్లండి. మాస్క్ వాడకం: కలుషిత ప్రాంతాల గుండా పరుగెత్తేటప్పుడు శ్వాసకోశ సమస్యలను నివారించడానికి మాస్క్ ధరించడం మంచిది. చల్లబరచడం: పరుగెత్తిన తర్వాత వెంటనే దుస్తులు మార్చవద్దు. మీ శరీరం 5-10 నిమిషాలు సాధారణ ఉష్ణోగ్రతకు వచ్చేలా చూసుకున్న తర్వాతే బట్టలు మార్చుకోండి.

# పచ్చికొబ్బరి తింటే ఇన్ని లాభాలా?



పండగ పూట ప్రతి ఇంట్లోనూ కొబ్బరి కాయ తప్పక కొడతారు. ఆ తరువాత పచ్చి కొబ్బరితో వివిధ రకాల వంటకాలు తయారు చేసి వినియోగిస్తుంటారు. కొందరు కొబ్బరి పచ్చడి, కొబ్బరి లడ్డూలు, కొబ్బరి పాలతో రైస్ తయారు చేస్తుంటారు. కొబ్బరి నీరు కూడా ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా పనిచేస్తుందని మనందరికీ తెలిసిందే. కొబ్బరి నీరు అనేక వ్యాధులకు దివ్యౌషధం అయినట్లే, పచ్చి కొబ్బరి కూడా ఆరోగ్యానికి అమృతం లాంటిది. కేవలం రుచిలోనే కాదు..ఇది అనేక విధాలుగా ఆరోగ్యానికి ప్రయోజనాలు అందిస్తుంది. పోషకాల గని: పచ్చి కొబ్బరిలో పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. విటమిన్ ఎ, విటమిన్ బి, విటమిన్ సి, థయామిన్, రైబో ఫ్లైవిన్, నియాసిన్, కాల్షియం, కార్బోహైడ్రేట్స్, ఐరన్ సమృద్ధిగా ఉంటాయి. పచ్చి కొబ్బరి శరీరానికి శక్తిని అందిస్తుంది. దీనిలోని పోషకాలు అవయవాలు చురగ్గా పనిచేయడానికి దోహదం చేస్తాయి. పచ్చి కొబ్బరిలో డైటరీ ఫైబర్ ఉంటుంది. ఇది మన జీర్ణక్రియకు సహాయపడుతుంది. పోషకాల గని: పచ్చి కొబ్బరి మన శరీరంలో నీటి శాతం కోల్పోకుండా చేస్తుంది. తరచుగా కొబ్బరిని ఆహారంలో తీసుకునే వారికి మలబద్ధకం, థైరాయిడ్ సమస్యలు దూరంగా ఉంటాయి. ఇందులో ఉండే కొవ్వు, కార్బోహైడ్రేట్లు, ప్రోటీన్లు శరీరానికి అనేక విధాలుగా మేలు చేస్తాయి. పచ్చి కొబ్బరిలో ఉండే ఆరోగ్యకరమైన కొవ్వులు కొలెస్ట్రాల్‌ను నియంత్రిస్తుంది. ఎముకలకు బలాన్నిస్తుంది: ఎముకల బలానికి కాల్షియం చాలా అవసరం. పచ్చి కొబ్బరిలో కాల్షియం పుష్కలంగా ఉంటుంది. ఇది ఎముకలు, కండరాలను బలపరుస్తుంది. గర్భిణీ స్త్రీలు తమ బిడ్డ ఎముకల అభివృద్ధికి తోడ్పడటానికి పచ్చి కొబ్బరి తినడం కూడా మంచిది. సహజ శక్తి వనరు: పచ్చి కొబ్బరి శరీరానికి సహజమైన శక్తిని పెంచుతుంది. మీరు నిరంతరం అలసిపోయి నట్లు లేదా బలహీనతతో ఇబ్బంది పడుతుంటే.. పచ్చి కొబ్బరి మీకు దివ్యౌ షధంగా పనిచేస్తుంది. పచ్చి కొబ్బరి శక్తిని అందించడంలో సహాయ పడుతుంది. ఇందులో ఉండే మీడియం-చైన్ ట్రైగ్లిజరైడ్‌లు శరీరం సులభంగా జీర్ణమవుతాయి. ఊబకాయం: స్థూలకాయంతో బాధపడేవారికి పచ్చి కొబ్బరి ప్రయోజనకరంగా ఉంటుంది. పచ్చి కొబ్బరి తినడం ఆకలిని నియంత్రించడంలో, బరువు తగ్గడాన్ని ప్రోత్సహించడంలో సహాయపడు తుంది. పచ్చి కొబ్బరిలో ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. ఇవి బరువు తగ్గడానికి ప్రయోజనకరంగా ఉండవచ్చు.

## ఇది ఆకు కూర కాదు.. ఔషధ నిధి!



బతువా.. ఇది ఆకు కూర కాదు..ఔషధ కర్మాగారం.. ఏడాదిలో మూడు నెలలు మాత్రమే లభిస్తుంది. ఆయుర్వేదంలో దీని అద్భుతమైన ప్రయోజనాలు వివరించారు. శీతాకాలంలో మాత్రమే లభించే ఈ బతువా పోషకాలకు నిలయం. ఈ కూరలో అనేక విటమిన్లు, ఖనిజాలు సమృద్ధిగా ఉంటాయి. ఇవి వివిధ రకాల వ్యాధుల చికిత్సకు కూడా సహాయపడతాయి. క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల కొన్ని రకాల వ్యాధులు వచ్చే ప్రమాదం కూడా తగ్గుతుందని నిపుణులు చెబుతున్నారు. శీతాకాలం ప్రారంభంతో అనేక రకాల కూరగాయలు మార్కెట్లో అందుబాటులోకి వస్తాయి. అయితే, శీతాకాలంలో లభించే బతువా అనే ఆకు కూర పోషకాల నిధి. ఇందులో వివిధ రకాల వ్యాధులను నయం చేసే పోషకాలు ఉంటాయి. ఆయుర్వేదం తెలిసిన వారి నుండి మన అమ్మమ్మల వరకు అందరూ దీనిని తినమని చెబుతుంటారు. బతువా ఆకుకూరలు పోషకాల నిధి. ఇందులో వివిధ రకాల విటమిన్, ఖనిజాలు ఉన్నాయి. ఇది వివిధ రకాల వ్యాధుల చికిత్సకు కూడా సహాయపడుతుంది. క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. బతువా ఆకుకూరల్లో తగినంత మొత్తంలో ఇనుము, కాల్షియం, మెగ్నీషియం, భాస్వరం, ఫైబర్, ప్రోటీన్, పొటాషియం, సోడియం, మాంగనీస్ ఉన్నాయి. అంతేకాకుండా, ఇందులో విటమిన్లు ఎ, సి, కె, బి2, బి3, బి5 కూడా ఉన్నాయి. బతువాను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ఆరోగ్యకరమైన జీర్ణవ్యవస్థను నిర్వహించడానికి తగినంత ఫైబర్ లభిస్తుంది. దీనిలోని కాల్షియం, మెగ్నీషియం ఎముకలు, కీళ్ల నొప్పుల నుండి ఉపశమనం పొందడంలో సహాయపడుతుంది. దీని వినియోగం బరువు తగ్గడానికి కూడా సహాయపడుతుంది. ఇందులో లభించే పోషకాలు, అమైనో ఆమ్లాలు రోగనిరోధక శక్తిని పెంచుతాయి. ఇది మధుమేహ రోగులకు కూడా ప్రయోజనకరం. బతువాను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల చర్మం ప్రకాశిస్తుంది. చర్మ ఆరోగ్యానికి మేలు చేస్తుంది.



# ప్రేమ అంటే సంకెళ్లు కావు.. గాయమైన మనసును..

ది గర్ల్‌ఫ్రెండ్ సినిమాలో నటనకు రష్మిక మందన్నాకు జాతీయ అవార్డు రావాల్సిందే! నిన్నటివరకు ఇది అల్లు అరవింద్ మాట.. కానీ, ఈ సినిమా చూశాక చాలామందిదీ ఇదే మాట! రష్మికకు అవార్డు ఇచ్చి తీరాల్సిందే.. అంత అద్భుతంగా నటించింది అని కొనియాడుతున్నారు. రష్మిక మందన్నా, దీక్షిత్ శెట్టి ప్రధాన పాత్రలో నటించిన మూవీ ది గర్ల్‌ఫ్రెండ్. రాహుల్ రవీంద్రన్ దర్శకత్వం వహించిన ఈ మూవీ నేడు (నవంబర్ 7న) ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ సందర్భంగా రష్మిక సోషల్ మీడియా వేదికగా ఓ లవ్ లెటర్ రాసింది. అమ్మాయిలందరికీ దాన్ని అంకితమిచ్చింది. అందులో ఏముందంటే.. స్త్రీగా ఎదుగుతున్న అమ్మాయిలందరికీ నా ప్రేమలేఖ.. 'నీకేం తెలుసు?' అన్న ప్రశ్న ఎదుర్కొనే ప్రతి అమ్మాయి 'తనకేం కావాలో బాగా తెలుసు' అనే స్థాయికి చేరుకుంటుంది. ఈ జర్నీ చిన్నదేమీ కాదు.

ప్రేమ అంటే బంధీ అవడం కాదు

నువ్వు ఎంతోదూరం వచ్చావ్.. ఇప్పటికైనా నిన్ను నువ్వు ప్రేమించు, నిన్ను చూసి నువ్వు గర్వపడు. ఇలాంటి అమ్మాయిలకు అండగా నిలబడిన అబ్బాయిలు.. మీ ప్రేమ వల్లే తాను ఇంత ధైర్యంగా నిలబడగలిగింది. ప్రేమలో ఎవరూ మాట్లాడని విషయాల గురించి ఈ సినిమా చర్చిస్తుంది. ప్రేమ అంటే హద్దులు గీసుకుని బంధీ అవడం కాదు, స్వేచ్ఛగా జీవించడం.. ఎన్ని గాయాలైనా సరే.. మనసును తేలిక చేసుకుని ధైర్యంగా ముందుకు సాగడం.

మిమ్మల్ని మీరు ప్రేమించండి

నా ప్రాణం పెట్టి ఈ సినిమా చేశాను. ఈ సినిమా మీ మనసును తాకుతుందని, మీ బలాన్ని మీకు గుర్తు చేస్తుందని ఆశిస్తున్నాను. మిమ్మల్ని మీరు ప్రేమిస్తారని అనుకుంటున్నాను. అదే గనక నిజమైతే నా ఆశయం నెరవేరినట్లే! నిశ్శబ్ధాన్ని చీల్చుకుని ధృడసంకల్పంతో ముందడుగు వేసేవారికి.. వారిని వెన్ను తట్టి ప్రోత్సహించే వారికోసమే నా ఈ ప్రేమలేఖ అని ట్వీట్ చేసింది. ఈ లవ్ లెటర్ ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారింది.




# మలయాళంలో ఎంట్రీ ఇస్తున్న అనుష్క

## 'కథనార్' నుంచి ఫస్ట్ లుక్ విడుదల

టాలీవుడ్ భామ అనుష్క శెట్టి మలయాళం ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇవ్వబోతున్న సంగతి తెలిసిందే. ఆమె ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం కథనార్ ఈ సినిమాకు రోజిన్ థామస్ దర్శకత్వం వహిస్తుండగా.. ప్రముఖ నిర్మాత గోకులం గోపాలన్ నిర్మిస్తున్నాడు. హారర్ బ్యాక్‌డ్రాప్‌లో ఈ చిత్రం రాబోతుండగా.. ఈ చిత్రంలో జయసూర్య, ప్రభుదేవ, ప్రేమదేశం వినీత్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ప్రస్తుతం ఈ చిత్రం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. అయితే నేడు అనుష్క శెట్టి పుట్టినరోజు సందర్భంగా ఆమెకి శుభాకాంక్షలు తెలుపుతూ చిత్రబృందం అనుష్క ఫస్ట్ లుక్‌ని విడుదల చేసింది. ఈ చిత్రంలో అనుష్కా నీలా అనే పాత్రలో కనిపించబోతున్నట్లు ప్రకటించింది.




## 'ది ఫ్యామిలీ మ్యాన్-3' యాక్షన్ ట్రైలర్ విడుదల

'ది ఫ్యామిలీ మ్యాన్' వెబ్ సిరీస్‌కు చాలామంది అభిమానులు ఉన్నారు. తొలి సిరీస్ 2019లో విడుదల కాగా.. రెండో సీజన్ 2021లో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అయితే, మూడో సీజన్ నవంబర్ 21న విడుదల కానుంది. ఈ క్రమంలో తాజాగా 'ది ఫ్యామిలీ మ్యాన్' సీజన్-3 ట్రైలర్ విడుదల చేశారు. ఈ స్పై యాక్షన్ థ్రిల్లర్ సిరీస్‌లో మనోజ్ బాజ్‌పాయ్ కీలక పాత్ర పోషించారు. ఆయనకు జోడీగా ప్రియమణి నటించారు. రాజ్ అండ్ డీకే దర్శకత్వం వహించిన ఈ వెబ్ సిరీస్ అమెజాన్ ప్రైమ్ వీడియోలో తెలుగులో కూడా విడుదల కానుంది.

## 'ఓజీ' దర్శకుడితో సచిన్ టెండూల్కర్



పవన్ కళ్యాణ్‌తో ఓజీ తెరకెక్కించి బ్లాక్ బస్టర్‌ను అందుకున్నాడు దర్శకుడు సుజీత్. ప్రస్తుతం ఈ సినిమా ఇచ్చిన సక్సెస్‌ని ఎంజాయ్ చేస్తున్నాడు. అయితే సుజీత్ మాజీ క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్‌తో కలిసి దిగిన ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. వీరిద్దరూ కలిసి ఒక యాడ్ కోసం పనిచేస్తున్నట్లు తెలుస్తుంది. ఈ యాడ్‌లో సచిన్ లీడ్ రోల్ పోషిస్తుండగా.. సుజీత్ దర్శకత్వం వహించబోతున్నట్లు సమాచారం. సినిమాల విషయానికి వస్తే.. సుజీత్ ప్రస్తుతం నానితో ఒక సినిమాను తెరకెక్కించే పనిలో ఉన్నాడు. ఈ చిత్రం బ్లడీ రోమియో అనే టైటిల్‌తో రాబోతున్నట్లు సమాచారం. నాని సరసన పూజా హెగ్డే నటించనున్నట్లు తెలుస్తోంది.



# అన్నా.. హీరోయిన్ సైజ్ తెలీదు, కానీ మాకైతే రౌడీ షర్ట్స్ రెడీగా పెట్టుకో..

చైల్డ్ ఆర్టిస్ట్‌గా ఎన్నో సినిమాలు, సీరియల్స్ చేసిన రోహన్ చ90'%ం% వెబ్ సిరీస్‌తో ఒక్కసారిగా లైమ్‌లైట్‌లోకి వచ్చాడు. తన టాలెంట్‌కు ఫిదా అయిన దర్శకనిర్మాతలు రోహన్ కోసం మంచి పాత్రలు ఆఫర్ చేస్తున్నారు. అలా వెబ్ సిరీస్‌లు, సినిమాలతో ఫుల్ బిజీ అయ్యాడు రోహన్ రాయ్. అతడు కీలక పాత్రలో నటించిన తాజా చిత్రం ద గ్రేట్ ప్రీవెడ్డింగ్ షో. తిరువీర్, టీనా శ్రావ్య జంటగా నటించిన ఈ మూవీ నవంబర్ 7న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. కథపై నమ్మకంతో ఒకరోజు ముందుగానే ప్రీమియర్స్ వేశారు. సినిమా చూసినవాళ్లంతా కూడా బాగుందని పాజిటివ్ ఫీడ్‌బ్యాక్ ఇచ్చారు. దీంతో మూవీ హిట్టు కొట్టేసినట్లేనని చిత్రయూనిట్ ఫిక్సయిపోయింది. ఈ క్రమంలో నటుడు రోహన్ కల్ట్ బొమ్మ ఇచ్చామని తొడ కొట్టి మరీ చెప్పాడు. విజయ్ దేవరకొండ అన్నా.. నా సైజ్ ఎస్.. హీరోయిన్ సైజ్ తెలీదు. మా మొత్తం టీమ్‌కు రౌడీ షర్ట్స్ రెడీగా పెట్టుకో.. మేమందరం నీ దగ్గరికి వస్తున్నాం అని స్పీచ్ ఇచ్చాడు.

నీ అభిమానిని: విజయ్ దేవరకొండ

ఇది హీరో విజయ్ దేవరకొండ కంటపడింది. రోహన్.. నీకేది కావాలంటే అది తీసుకో.. చ90'%ం%: ఎ మిడిల్ క్లాస్ బయోపిక్ సిరీస్ చూసినప్పటి నుంచి నీకు అభిమానిగా మారిపోయాను. త్వరలోనే కలుద్దాం. ప్రీవెడ్డింగ్ షో మూవీ సక్సెస్ అయినందుకు టీమ్ మొత్తాన్ని అభినందిస్తున్నా అంటూ ట్వీట్ చేశాడు. ఇటీవల తెలుగు యూట్యూబర్ మౌళి హీరోగా నటించిన లిటిల్ హార్ట్స్ కూడా ఘన విజయం సాధించింది. ఆ సమయంలో హీరో విజయ్.. వారిని అభినందిస్తూ రౌడీ షర్ట్స్ బహుమతిగా ఇచ్చాడు.

printed by SHIVA D , published by SHIVA D and owned by SHIVA PRASAD , printed at Rathna graphics offset printers, 2-3-703/7, Tirumala nagar colony ,Ambeerpet, police line hyd-500013 TS.
published at door no: 5-12, badyathand, Noothanakal mandal, thallasingaram, suryapet- 508221 TS, editor: SHIVA PRASAD. gmail : mivartanews@gmail.com, cell : 9515342857, TGBIL/25/A0512